వాకిలి
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha


PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

3-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 274, పేజీలు : 10+4 వెల : 6.50



సెమీఫైనల్‌కు భారత్ -'ఆట'లో

## చంద్రబాబుపై మరో కేసు: ఇసుక విధానంలో భారీగా అవకతవకలు!



**విజయవాడ, నవంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుపై సిఐడి కేసుల నమోదు పరంపరను కొనసాగిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇసుక పాలసీ అమలులో చంద్రబాబు, ఆయన మంత్రివర్గ సహచరుడు దేవినేని ఉమామహేశ్వరరావు(ఉమా)లపై సిఐడి కేసు నమోదు చేసింది. ఇసుక విధానంలో పైకి వెల్లడించిన నిబంధనలకు విరుద్ధంగా పలు అవకతవకలకు చంద్రబాబు పాల్పడ్డారని సిఐడికి ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదును అనుసరించి చంద్రబాబు ఇసుక పాలసీలోని లోసుగులను అడ్డంపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగేలా వ్యవహరించారంటూ ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయనకు అప్పటి మంత్రి దేవినేని ఉమా సహకరించారని పేర్కొన్నారు. ఈ కేసులో టిడిపి నేతలు పీతల సుజాత, చింతమనేని ప్రభాకర్‌లను సిఐడి ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చినట్లు సమాచారం. ఈ కేసులో సిఐడి చంద్రబాబు పకడ్బంది కేసు నమోదు చేసిందంటున్నారు. ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు అభ్యర్ధన దాఖలు చేస్తున్నట్లు సమాచారం. అయితే సీఐడీ మాత్రం ఈ కేసులో చంద్రబాబుకు 41 సిఆర్పిసి పరిధిలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

**ర్యాలీపై హైదరాబాద్‌లో కేసు**

హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడు ర్యాలీ నిర్వహించడంపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఈ కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం ≫2

# ఇక కొత్త రోడ్ల నిర్మాణం

## ● రూ. 784 కోట్లతో 202 పంచాయితీ రోడ్లు ● 26 జిల్లాల్లో 1035 కి.మీ మేర నిర్మాణం ● డిసెంబరు 1 నుంచి పనులు ఆరంభం : సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.784 కోట్లుతో 202 పంచాయతీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రోడ్ల నిర్మాణంతో పాటు, నిర్వహణ, మరమ్మత్తుల విషయంలో ఇప్పటికే నిర్దేశిత గడవులు దగ్గరపడుతున్నందున అధికారులు ఆ దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ల నిర్మాణ విషయంలో గడువులు పొడిగించుకుంటూ పోవడం సరికాదని, పుష్కలరీతిలో నిధులు కేటాయింపు జరిగినందున సంబంధిత పనుల్లో జాప్యం ఉండకూడదన్నారు. ఈ నెల 6వ తేది నుంచి పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి బిడ్లు నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబరు 1నుంచి పనులు ఆరంభించి, సాధ్యమైనంత వరకు ఆ మాసాంతానికి పూర్తి చేయాలన్నారు. 26 జిల్లాల్లో 1,035 కిలో మీటర్ల మేరకు పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. రాష్ట్రంలో 258 రోడ్లు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పరిధిలో ఉన్నాయి. వాటిలో 56 రోడ్లు మరమ్మత్తులకు గతంలో ప్రభుత్వం అనుమతినిచ్చింది. ప్రతి మండల కేంద్రం నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రాల వరకు రోడ్లను భారీగా వెడల్పు చేస్తున్నామని స్పష్టంచేసారు.

రాష్ట్రంలో వివిధ కీలకరహదారుల్లో వంతెనల నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నదశలో రవాణా వ్యవస్థ అత్యంత పటిష్టంగా, విస్తృతంగా ఉండాల్సిన అవసరం ఉందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. బెంగుళూరు, కడప, విజయవాడను కలుపుతూ కొత్తగా జాతీయ రహదారి ఏర్పాటవుతోంది. జిల్లాలో 75 కి.మీ మేర విస్తరించనున్న ఈ రహదారిపై 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు ప్రయాణించేలా నిర్మించనున్నారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా సుఖవంతంగా సాగేలా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ - 73 కి.మీ. బెంగుళూరు ఎన్-44 నుంచి కొడికొండ వరకు, గ్రీల్ విభాగం - 344 కి.మీ. కొడికొండ నుంచి ముప్పవరం వరకు, బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ 113 కి.మీ. ఎన్‌హెచ్-16 నుంచి విజయవాడ వరకు, రహదారి వరుసలు-4, రహదారి వెడల్పు 90 మీటర్లు, వేగ పరిమితి - 120కి.మీ. జిల్లాలోని ఎనిమిదిమండలాల మీదుగా 75 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించనుంది. చిలమత్తూరు మండలం కోడూరు వద్ద ఎన్‌హెచ్-44 వద్ద మొదలై చాగిలేరు, గోరంట్ల మండలంలోని బూదిలి, జక్కసముద్రం, పుట్టపర్తి మండలంలోని అమగొండపాళ్యం, సాతర్లపల్లి, ఓడిచెరువు మండలం కొండకమర్ల, నల్లమాడ మండలం వేళ్లమద్ది, కదిరి మండలంలోని పట్నం, తలుపుల మండలంలోని లక్కస ≫2

# రూ. 225 కోట్లతో దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

## ఆలయాల సిబ్బంది సమస్యలు పరిష్కారం

### టెండర్లల్లో పూర్తి పారదర్శకత: మంత్రి సత్యనారాయణ



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి (దేవాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన,ప్రాచీనమైన ఆలయాలకు పూర్వవైభవం తీసుకుని వస్తామన్నారు. దేవాలయాల అభివృద్ధితో పాటు సిబ్బంది సమస్యలపైన దృష్టి పెట్టామన్నారు. అర్చకుల ఇబ్బందులను గుర్తించి కనీస వేతన మొత్తాలను పెంచామన్నారు. ఇందుకు సంబంధించి కార్యచరణను అమలు చేస్తున్నామన్నారు. దేవాదాయ, ధర్మాదాయ పనుల టెండర్లల్లో పారదర్శకతకు పెద్దపీట వేసే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలోని పలు దేవాలయా అభివృద్ధి రూ.వందల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.225 కోట్లతో విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని, రూ.150 కోట్లు శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి వారి ఆలయం అబివృద్ధి చేస్తున్నామన్నారు, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**రాష్ట్రంలో 3వేల చిన్న దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏరోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో ≫2



## కెసిఆర్‌కు ఎపి అభివృద్ధి కనిపించడంలేదు - సజ్జల రామకృష్ణారెడ్డి

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** ఎపిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశం మొత్తం గర్విస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సభలో ఎపితో తెలంగాణ రోడ్లను, ఇతర అంశాలను పోల్చుతూ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. పక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి అక్కడ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎపి అభివృద్ధికి వ్యతిరేకంగామాట్లాడటం విచిత్రంగాఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రోడ్లు ఎలాఉన్నాయో తెలంగాణ ప్రజలకి తెలుసునని, ఎపిలో అభివృద్ధినిచూసి దేశం మొత్తం గర్వి ≫2

## గ్రూప్-1, 2 పోస్టుల భర్తీకి ఈ నెల్లోనే నోటిఫికేషన్

### ఎపిపిఎస్సీ కార్యదర్శి జె. ప్రదీప్‌కుమార్

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ ప్రభుత్వ శాఖలో గ్రూపు-1.గ్రూపు-2 పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన జారీ చేసింది. గ్రూపు-1 కింద 88,గ్రూపు-2 కింద 989 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఈ ప్రకటనలో స్పష్టీకరించింది. గ్రూపు-1 కింద అదనంగా మరికొన్ని క్యారీ ఫార్వడ్ కేటగిరి (నోటిఫికేషన్ జారీ చేసినప్పటికి భర్తీ కానివి) పోస్టులు కలుస్తాయని ఈ ప్రకటనలో పేర్కొంది, గ్రూపు-1 మూల్యాంకనానికి కొత్త విధానాన్ని రూపొందిస్తున్నామన్నారు. మూల్యాంకనానికి కొత్త విధానాన్ని రూపొంది స్తున్నామన్నారు. ఐఐటీ, హెచ్‌సీయూ, రిక్రూటింగ్, ఏజెన్సీలు, మేధావులు, రాష్ట్రంలోని ఆంధ్రా, నాగార్జున, శ్రీవెంకటేశ్వర, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాల సీనియర్ ప్రోఫెసర్లు, ఇతర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల నిపుణులు, నిరుద్యోగులతో చర్చించి, వారి సలహాలతో సిలబస్ పరీక్షల్లో సమూల మార్పులు తెస్తాం.

గ్రూపు-1, గ్రూపు-2తో పాటు డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్ల భర్తీ తదితర నోటిఫికేషన్‌ను నెలలోనే విడుదల చేస్తామన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి డిసెంబర్‌లో రాత పరీక్షలు ఉంటాయి. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల పోస్టులు -267, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు -99, టీటీడీ డీఎల్,జేఎల్ఎల-78,జూనియర్ కళాశాలల అధ్యాపకులు-47,డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్-38, ఇంగ్లీష్ రిపోర్టులు (ఏపీ లెజిస్లేచర్ సర్వీస్)-10, గ్రంథపాలకులు(కళాశాల విద్య)-23, ఏపీఆర్ఈఐ సొస్తైటీ కింద 10 జెఎల్ పోస్టులు 05 డీఎల్ పోస్టులు,మత్స్యశాఖ, నాలుగు అభివృద్ధి అధికారుల పోస్టులు వెలువడనున్నాయి.

వైద్య విద్యలో నాలుగు లైబ్రెరియన్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. భూగర్భనీటి పారుదల శాఖ,జిల్లా సైనిక్ వెల్ఫేర్ సర్వీసెస్,ఏపీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ సర్వీస్,ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసెస్,ఏపీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఎపి మున్సిపల్ ఏకౌంట్స్ సబ్ సర్వీసెస్‌లో జూనియర్ ఎకౌంట్ ఆఫీసరు కేటగిరి-2, సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరి-3. జూనియర్ ఎకౌంట్ ఆఫీసరుకేటగిర్గి-4 కింద మరికొన్ని పోస్టుల భర్తీకి నోటిఫకేషన్లు ఈ నెల్లోనే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేస్తోందని ఆ కమీషన్ కార్యదర్శి జె,ప్రదీప్‌కుమార్ తెలిపారు.

## ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ నివాసంలో ఇడి సోదాలు



**న్యూఢిల్లీ, నవంబరు 2:** ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీచేసిన నాలుగు రోజుల వ్యవధిలోనే ఆ పార్టీకే చెందిన మరో నేత నివాసంలో కూడా సోదాలు చేపట్టింది. ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ ఇంట్లో ప్రస్తుతం సోదాలు నిర్వహిస్తోంది. మనీలాండరింగ్ కేసుతో సంబంధముందన్న అనుమానంతో ఇడి ప్రస్తుతం తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతో గురువారం తెల్లవారు జామునే అధికారులు మంత్రి ఇంటికి చేరుకొని సోదాలుమొదలుపెట్టారు. రాజ్‌కుమార్ ఆనంద్ ఢిల్లీ సాంఘిక సంక్షేమశాఖా మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తమ నేతలపై ఇడి దాడులను ఆప్ తీవ్రంగా ఖండిస్తోంది. దర్యాప్తు సంస్థల ద్వారా కేంద్ర ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా ఈ దాడులు నిర్వహిస్తోందని ఆరోపించింది. ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా 2022 జులై 20న కేంద్ర హోంశాఖకు లేఖ రాయడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. దీంతో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సిబిఐ అరెస్టు చేసింది. ఇప్పటికీ ఆయనకు బెయిల్ లభించలేదు. ఇటీవల ఆప్ నేత సంజయ్ సింగ్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేసింది.

## నేను రాజీనామా చేయడమా?



### సిఎం జగన్‌తో మంత్రి బాలినేని భేటీ

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో ఇంధనశాఖ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బేటీ అయ్యారు, సుదీర్ఘసమయం పాటు బాలినేనితో సిఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు. ఒంగోలులో భూఅక్రమాల కేసులో ఈ మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. పార్టీలో కొందరు తనను లక్ష్యంగా అల్లరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాలినేని సిఎం జగన్‌తో చెప్పినట్లు సమాచారం. ఈ విషయంలో ఎవ్వరిని పట్టించుకోవద్దని సిఎం జగన్ బాలినేని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఆధారాలు లేకుండా బురద జల్లే కార్యక్రమాలు సహజంగా చేస్తుంటారని, తాను ప్రశ్నిస్తే బాధ పడాలిగాని, ఇతరు వ్యాఖ్యలపై స్పందించవద్దని బాలినేని సిఎం జగన్ చెప్పినట్లు సమాచారం. సిఎం జగన్‌తో బేటీ అనంతరం బాలినేని మీడియాతో మాట్లాడుతూ తాను సీఎం జగన్‌కు అత్యంత విధేయుడిని అన్నారు. పార్టీ దగ్గర నుంచి తాను ఆయనతోనే ఉన్నారన్నారు. తమ నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయన్నారు. వాటిని ≫2

# జగన్ రాష్ట్రానికి సిఎంగా అవసరమా?

## కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తున్నా రాష్ట్రంలో ఏదీ అభివృద్ధి?: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి





గురువారం రాజంపేటలో మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

**రాజంపేట అర్బన్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ప్రత్యేక ప్యాకేజి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి పెద్దఎత్తున మంజూరు చేస్తోంది. అయినా రాష్ట్రంలో అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. కేంద్ర నిధులు దారి మళ్లించి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలు నెత్తిన రుణభారం మోపారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి మండిపడ్డారు. గురువారం అన్నమయ్య జిల్లాలో ఆమె పర్యటించారు.

రాజంపేటలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధులు మంజూరు చేసి నిర్మించి ఇస్తామన్నా వద్దనే ఏకైక సిఎం జగన్ అని విరుచుకు పడ్డారు. 2008-09 ఆర్థికసంవత్సరంలో వైఎస్ హయాంలో 2వేల కోట్ల వ్యయంతో ప్రారంభమైన కడప - బెంగుళూరు రైలుమార్గం వద్దని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ≫2

# బడుగు వర్గాలకు కీలక పదవులు



గురువారం విశాఖజిల్లా మాడుగులలో విజయవంతంగా సాగిన బస్సు యాత్ర దృశ్యం

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి ముత్యాల నాయుడు

### ఘనంగా మాడుగులలో బస్సుయాత్ర

**విశాఖసిటీ నవంబరు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ నాయకత్వంలో వైఎస్‌కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర గురువారం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. జగన్ వెంటే తాము అంటూ నినదించి గతంలో ఎన్నడు కనివిని ఎరగని రీతిలో వైఎస్ జనగ్ తమకు మంచి చేశారని ప్రశంసించారు. మళ్లీ జగన్ రావాలి జగన్ కావాలి అంటూ నినాదాలు చేసారు. వైఎస్ జగన్ చేసిన మంచిని వివరించి పేదలందరినీ ఏకం చేయాలి అని లక్ష్యంతో వైఎస్సార్సీ చేపట్టిన యాత్ర అని నాయకులు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు సిఎం జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ≫2



గురువారం మాడుగుల బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు



గురువారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద కేజ్రీవాల్‌పట్ల నిరసనగా బిజెపి కార్యకర్తల ప్రదర్శన దృశ్యం

# ఎఐజి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చంద్రబాబు

## పరీక్షలు చేస్తున్న డాక్టర్లు, ఒక రోజు ఉండే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు2:** స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్‌పై విడుదలై హైదరాబాద్ వచ్చిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు గురువారం ఎఐజి ఆసుపత్రిలో చేరారు. కోర్టులో ఆయనకు మంగళవారం మధ్యంతర బెయిల్ పొందారు. బుధవారం గన్నవరం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న చంద్రబాబును జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలోనే ఎఐజి వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు తాజా ఆరోగ్య పరిస్థితి,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి అధ్యక్షుడు చెప్పిన వివరాలను పరిశీలించిన తర్వాత... గురువారం ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా డాక్టర్ల బృందం సలహా ఇచ్చింది. ఈ మేరకు చంద్రబాబు ఆసుపత్రికి వెళ్లారు. ఎఐజి వైద్య పరీక్షల అనంతరం వారి సూచన మేరకు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. చంద్రబాబు ఒక రోజు ఎఐజి ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉంది. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సినచికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని... ఎడమ,కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు.

అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుదని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది. అదేవిధంగా చంద్రబాబుచర్మ సంబంధ సమస్యలతో బాధపడుతున్నట్లు కూడా జైలులో ఉన్నప్పుడు ఆయనను పరిక్షించిన ప్రభుత్వ వైద్య నిపుణులు నివేదికలో పేర్కొన్నారు. బాబు వెన్ను కింద భాగంలో నొప్పి, ఒంటిపై దద్దుర్లు నడుము కింద భాగంగా వరకు విస్తరించాయని ఆ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఆయనకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు,సీరం ఎలక్ట్రోలైట్స్,కోగ్యులేషన్ ప్రొఫైల్, ఎహెబీఏ1 సీ,కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, ఈసీజీ,ఎక్స్‌రే చెస్ట్,2 డీ ఎకో వంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

# ఇక కొత్త రోడ్ల నిర్మాణం

≫ ముద్రం, ముదిగుబ్బ మండలంలోని దేవరగుడి వరకు రోడ్డు నిర్మాణం జరగనుంది.జాతీయ రహదారి నిర్మాణానికి 90 మీటర్ల వెడల్పున భూమిని సేకరించనున్నారు. వాహనాల స్పీడ్, భద్రతా ప్రమాణాల మేరకు.. మూడు జిల్లాల్లో కేవలం 13చోట్ల మాత్రమే రహదారిలోకి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు అవకాశం కల్పిస్తూ రూపకల్పన చేశారు.విజయవాడ - బెంగుళూరు జాతీయ రహదారికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) రూపకల్పనలో ఉన్నామని అధికారులు తెలిపారు. త్వరలోనే భూసేకరణ పూర్తవుతుంది.శ్రీసత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, గోరంట్ల, ఓడి చెరువు, నల్లమాడ, ముదిగుబ్బ, కదిరి మండలాల్లో సాగే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూసేకరణకు సంబంధించి అధికారులు మార్కింగ్ చేస్తున్నారు. జిల్లాలో మొత్తంగా 2 వేల ఎకరాలు సేకరించనున్నారు. కోడూరు నుంచి రహదారి ప్రారంభం. అవుతుంది.చిలమత్తూరు మండలం కోడూరు వద్ద బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి-44 నుంచి నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే మొదలవుతుంది. అక్కడి నుంచి వైఎస్సార్ జిల్లా పులివెందుల సమీపంలోని వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల, కమలాపురం, మైదుకూరు, పోరుమామిళ్ల, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం, ప్రకాశం జిల్లా సిఎస్‌పురం మీదుగా పామూరు, కనిగిరి, చీమకుర్తి, పెద్ద ఉయ్యాలవాడ, బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, కంకుపాడు, అద్దంకి, ముప్పవరం వరకు రోడ్డు నిర్మాణం సాగనుందిఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే భూసేకరణ సకాలంలో పూర్తికావాలన్నారు. వీటిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.

వీటి వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పన్నుల రూపంలో ఆదాయం వస్తోందన్నారు. భూసేకరణలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పనులు పూర్తి చేసిన రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిపి కలెక్టర్లు పరిశీలించాలన్నారు.

ఇలా చేయడం వలన నాణ్యతపై పర్యవేక్షణ ఉంటుందన్నారు.చరిత్రలో ఇంత డబ్బు ఎప్పుడు రోడ్ల కోసం ఖర్చు చేయలేదన్నారు. మరమ్మత్తులు, దారుల విస్తరణ, అనుసంధానం గురించి ప్రజలకు వివరించా లన్నారు. పంచాయతీరాజ్ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు ప్రకియమొదలైనట్లు ఆ శాఖ ఇఎస్‌సి బాలు నాయక్ ఇప్పటికే వెల్లడించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకు న్నామన్నారు.

సిఎం జగన్ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి టెండర్లు దాఖ లకు 14 రోజుల పాటు గడువు ఉంటుంది. నవంబర్ నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తారు.

డిసెంబర్ మొదటి వారంలోనే ఆయా రోడ్ల పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలో గుర్తించిన హైఇంపాక్ట్ కేటగిరి రోడ్లకు ప్రభుత్వం ఆ శాఖ ఆధ్వర్యంలో అను మతులు మంజూరు చేసింది.ఆ పనులు కుడా మొదలైనట్లు అధికారులు నివేదికలు అందించారు.వీటిపై క్రాస్ చెక్ ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు.

# నేను రాజీనామా చేయడమా?

≫ ఆయన దృష్టికి తీసుకుని వెళ్లానన్నారు. ప్రకాశం జిల్లాలో నకిలీ స్టాంపులు కుంభకోణంలో సిఐడి అవసరం లేకుండా 21మందితో టీంలు ఏర్పాటు చేసారన్నారు.

తమది సున్నిత మనసత్వమని,ఎవ్వరు ఏమన్నా సహించనన్నారు.ఆ విషయం సీఎం జగన్‌కు తెలుసునన్నారు.తాను పార్టీ ఎందుకు మారతానని? ఇదంతా మీడియాతో కలిసి కొందరు చేస్తున్న దుష్ప్రచారమన్నారు. ఈ మాటలు,రాతలను ప్రచారం చేసేవారికి బుద్ధిలేదన్నారు. తాను పార్టీ మారేవాడనైతే మా నేత దగ్గరకు ఎందుకు వస్తానన్నారు. నాలుగేళ్ల మంత్రిగా చేయడానికి అవకాశం ఉన్నా,కాంగ్రెస్‌కు రాజీనామా చేసి జగన్‌తో వచ్చానన్నారు.కొన్ని దుష్టశక్తులుంటాయన్నారు. వాటిని ఏలా అదుపులో పెట్టాలో సీఎం జగన్‌కు తెలుసునన్నారు.

కొన్ని దాడుల కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసు జాప్యం చేసింది, దాంతో గన్‌మెన్‌లను వద్దు అన్నానన్నారు.దాంతో పోలీసులు అలెర్ట్ అయ్యారని,నిందితులను అరెస్ట్ చేసారన్నారు. తాను ఎప్పటికి సిఎం జగన్‌ను వెన్నంటి ఉంటానన్నారు.అధికారంలో గతంలో కన్నా అత్యధిక సీట్లు సాధించి తిరిగి జగన్ సీఎం అవుతారన్నారు.


కాంగ్రెస్ నేత సిద్దూ గురువారం పాటియాలాలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# జగన్ రాష్ట్రానికి సిఎంగా అవసరమా?

≫ కేంద్రం నిధులు ఇచ్చి నిర్మాణం చేస్తామంటే వద్దనే సిఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. గత నాలుగన్నర సంవత్సర కాలంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వాలకు మంజూరు చేసిన వేల కోట్ల రూపాయల నిధులు దారి మళ్లించి అభివృద్ధిని అడ్డు కున్నారన్నారు. ఉపాధిహామి, రైల్వే ప్రాజెక్టులు, హౌసింగ్, 15వ ఆర్థిక సంఘం నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చారా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుపరి పాలన అందించామని చెప్పే జగన్ సుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కడప - బెంగుళూరు రైలుమార్గాన్ని సిఎం వద్దనడం సమంజమా?**

**రాజంపేట రూరల్:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా అభివృద్ధికి కేంద్రం సహకారం ఇస్తున్నా పట్టించుకోకుండా అభివృద్ధి పట్ల అంకితభావం లేకుండా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ధ్వజమెత్తారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే వద్దంటూ లేఖ రాసిన ఏకైక సిఎం జగనేనని విరుచుకుపడ్డారు. గురువారం స్థానిక తోట కళ్యాణమండపంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓట్లు దండుకోవడం తప్ప సిఎంకు అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కడప - బెంగుళూరు రైలు మార్గాన్ని 2008-09 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ హయాంలో ప్రారంభించిన పనులకు జగన్ మోకాలు ఒడ్డారని మండిపడ్డారు. 2 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ రైలుమార్గం 255 కిలోమీటర్ల దూరం కాగా అందులో రాష్ట్రంలోనే 205 కిలోమీటర్లు వెళుతుందని గుర్తు చేశారు. అయినా కడప - బెంగుళూరు రైలుమార్గం వద్దంటూ కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాయడం సమంజసమా అని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్నివిధాల సంపూర్ణ సహకారం అందిస్తున్నా జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలేదని విరుచుకుపడ్డారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే సొంత చిన్నాన్న భాస్కర్‌రెడ్డి నందలూరు మండలానికి మంజూరు చేసిన నిధులను మింగేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లు కేంద్రియ విద్యాలయానికి స్థలం మంజూరు చేసినా అడ్డుకొంటూ అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు.

రాయచోటి - మదనపల్లె ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని, గాలేరు - నగరి, అంద్రినీవా పథకాలపై జగన్ సర్కార్ శ్రద్ధ చూపలేదని ధ్వజమెత్తారు.అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమని మండిపడ్డారు. అనంతరం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 276439
2nd Prize Rs.7000/- 42485
3rd Prize Rs.3500/-
09086 31489 35133 37702 47470
69305 70062 86572 91092 99019
4th Prize Rs.200/-
0410 2627 2956 3856 3935 4242 5002
5670 6893 8200
5th Prize Rs.100/-
1529 1762 1801 3248 3520 3552 5274
7449 8695 9262
6th Prize Rs.50/-
0063 0937 2668 4772 6748 7855 9234
0072 0973 2687 4779 6792 7892 9238
0116 1066 2715 4785 6821 7937 9509
0172 1089 3047 4850 6921 8020 9607
0201 1302 3124 4905 6966 8025 9608
0210 1523 3167 5059 7030 8148 9651
0424 1569 3344 5433 7096 8528 9749
0437 1621 3472 5476 7133 8583 9779
0438 1741 3667 5643 7243 8611 9828
0439 1885 3696 5907 7366 8621 9882
0499 2000 4311 5992 7380 8624
0567 2089 4469 6259 7411 8735
0675 2112 4477 6357 7643 8755
0752 2364 4543 6484 7667 9089
0780 2542 4745 6707 7797 9091

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 984715
2nd Prize Rs.7000/- 77006
3rd Prize Rs.3500/-
00452 09560 12327 12445 49205
53162 55926 60238 87688 98346
4th Prize Rs.200/-
0246 0991 2232 2251 2661 5160 6169
7487 8076 8550
5th Prize Rs.100/-
0076 0550 1378 5949 7216 8329 8794
9688 9762 9777
6th Prize Rs.50/-
0179 1154 2532 3714 5785 7844 9696
0244 1172 2558 3773 5818 8039 9707
0344 1291 2595 3859 6084 8040 9708
0432 1539 2596 3907 6267 8139 9796
0574 1765 2716 4161 6315 8490 9875
0649 1766 2749 4426 6627 8602 9914
0688 1847 2817 4579 6641 8745 9927
0874 1863 2842 4590 6805 8975 9928
0875 1873 2906 4649 6864 9243 9966
0898 1927 3109 5045 7075 9323 9971
0939 2083 3228 5218 7320 9328
1000 2121 3264 5415 7336 9339
1006 2207 3373 5501 7628 9340
1061 2425 3431 5676 7707 9463
1078 2521 3539 5769 7751 9607

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 678203
2nd Prize Rs.7000/- 85109
3rd Prize Rs.3500/-
00150 00154 03065 05261 11555
28297 35378 46946 92795 99532
4th Prize Rs.200/-
0542 1401 1489 1862 3848 4943 5018
6125 9343 9432
5th Prize Rs.100/-
0680 0782 2342 4080 4699 6462 7031
7107 8842 9264
6th Prize Rs.50/-
0101 1682 2642 3847 5622 7417 8960
0301 1748 2688 3949 5661 7522 9105
0383 1794 2721 4185 5776 7577 9113
0401 1873 2826 4209 5846 7582 9205
0698 1929 3149 4335 5880 7892 9362
0955 1974 3218 4417 5990 8027 9401
0962 2052 3308 4630 5993 8045 9411
1106 2223 3317 4694 6273 8188 9473
1160 2238 3404 4713 6332 8195 9517
1162 2266 3526 5160 6713 8198 9665
1167 2300 3610 5271 7055 8279
1224 2409 3699 5321 7203 8546
1233 2420 3723 5384 7282 8636
1411 2484 3732 5392 7338 8816
1624 2582 3792 5596 7387 8874

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 437192
2nd Prize Rs.7000/- 70685
3rd Prize Rs.3500/-
00462 27596 30369 33678 37523
43818 45930 57782 76625 91908
4th Prize Rs.200/-
0718 1038 1945 4160 4169 4208 7403
7467 8062 9218
5th Prize Rs.100/-
0081 0200 0558 1143 1375 1531 3023
4459 4540 5435
6th Prize Rs.50/-
0007 1493 3083 4192 6272 7459 8970
0061 1515 3140 4603 6274 7463 9087
0281 1909 3219 4849 6281 7560 9120
0323 1999 3285 4854 6314 7593 9136
0708 2121 3305 5036 6387 7889 9172
0723 2163 3417 5101 6414 8167 9240
0744 2171 3487 5113 6436 8228 9334
0760 2192 3495 5127 6527 8237 9463
0761 2232 3507 5195 6885 8250 9614
0962 2370 3567 5258 6948 8292 9892
1119 2544 3616 5490 7047 8720
1315 2585 3792 5807 7126 8721
1386 2736 3853 5834 7197 8740
1422 2825 3964 6186 7251 8889
1474 2873 4062 6239 7421 8925

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 114740
2nd Prize Rs.7000/- 34949
3rd Prize Rs.3500/-
12836 15859 28177 49148 57529
60962 71278 74083 78851 87621
4th Prize Rs.200/-
0142 2496 4117 4896 4934 6361 6505
6665 7204 7566
5th Prize Rs.100/-
0768 1542 1602 2334 2756 6419 6624
6678 7429 9745
6th Prize Rs.50/-
0140 1283 2881 4261 6246 7272 8436
0397 1420 2984 4337 6269 7423 8452
0447 1501 3422 4364 6430 7573 8918
0616 1618 3540 4579 6445 7682 9015
0664 1803 3605 4585 6468 7695 9030
0750 1853 3666 4713 6595 7772 9085
0978 2196 3801 4975 6769 7790 9216
1058 2219 3832 5032 6779 7938 9324
1061 2281 3949 5309 6920 7964 9536
1153 2393 3956 5539 6965 8128 9601
1197 2406 4012 5638 6999 8170
1206 2480 4079 5987 7005 8217
1225 2594 4097 6011 7070 8251
1245 2633 4152 6199 7096 8388
1248 2855 4201 6209 7237 8406

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 583222
2nd Prize Rs.7000/- 05473
3rd Prize Rs.3500/-
00202 22739 22985 37122 60532
67473 70474 73021 82624 84898
4th Prize Rs.200/-
0049 1253 2294 2467 5086 5130 5314
8516 8568 9805
5th Prize Rs.100/-
2268 3639 5369 5817 5902 6151 6668
7172 7290 8931
6th Prize Rs.50/-
0106 1373 2519 4361 5492 7796 9309
0214 1391 2597 4538 5568 8039 9368
0379 1402 2607 4543 5799 8215 9371
0513 1448 2708 4556 5899 8290 9398
0556 1538 2753 4653 6107 8345 9399
0611 1555 2769 4725 6660 8429 9512
0695 1573 3007 4828 6746 8489 9593
0728 1767 3299 4829 6748 8614 9655
0794 1855 3305 4882 6925 8688 9707
0900 1888 3412 4915 7019 8897 9899
0903 1938 3516 4999 7152 8939
1021 1939 3729 5047 7154 9041
1045 2066 3988 5050 7161 9064
1136 2459 3996 5234 7175 9178
1185 2511 4292 5441 7726 9194

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 259811
2nd Prize Rs.7000/- 94682
3rd Prize Rs.3500/-
03744 20092 28570 45725 54172
83595 89543 90471 96640 96733
4th Prize Rs.200/-
0291 0354 0434 0877 2634 3002 3249
5419 5968 6526
5th Prize Rs.100/-
0069 0220 0739 2771 3712 4544 5132
8197 8513 9065
6th Prize Rs.50/-
0042 1625 2716 4449 6399 8357 9440
0199 1781 2987 4502 6795 8366 9458
0296 1811 3222 4759 6966 8437 9576
0421 1815 3233 4791 6986 8508 9679
0464 1829 3280 5101 7118 8527 9700
0773 1840 3316 5142 7123 8574 9787
0808 1844 3492 5391 7256 8613 9790
0848 1888 3723 5395 7300 8826 9838
0854 1995 3779 5530 7553 8962 9915
0868 2239 4132 5811 7610 8976 9970
0952 2274 4180 5818 7717 9044
1047 2330 4219 6023 7884 9142
1380 2437 4240 6056 8049 9150
1504 2564 4264 6073 8145 9153
1538 2648 4279 6144 8154 9365

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 948955
2nd Prize Rs.7000/- 21048
3rd Prize Rs.3500/-
03768 10093 18580 19613 20116
36834 40663 83608 92532 97291
4th Prize Rs.200/-
0088 1359 1392 1902 2982 6072 6077
6410 9278 9953
5th Prize Rs.100/-
0100 0160 1563 1895 2116 2341 2813
3027 4663 9166
6th Prize Rs.50/-
0134 2367 3589 4784 6191 7585 8654
0253 2631 3590 4825 6397 7597 8719
0445 2671 3681 4887 6414 7639 8872
0579 2868 3869 4984 6452 7790 8915
1339 2917 3905 5025 6542 7852 9135
1546 2978 3967 5127 6592 7856 9271
1746 3016 3978 5180 6644 7900 9323
1832 3096 4008 5224 6663 8148 9392
1845 3118 4017 5320 6782 8251 9593
1910 3156 4023 5480 7102 8386 9709
1949 3189 4507 5551 7156 8410
1969 3250 4576 5724 7216 8485
2011 3409 4578 5820 7305 8502
2021 3494 4681 5931 7454 8560
2280 3529 4713 5965 7492 8620

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 824726
2nd Prize Rs.7000/- 53298
3rd Prize Rs.3500/-
05343 20250 31542 31747 38766
44253 45294 62238 79284 97393
4th Prize Rs.200/-
0559 0866 2759 5369 6115 7598 8234
8322 9188 9296
5th Prize Rs.100/-
0932 1315 1757 6370 6541 7341 7586
9178 9531 9568
6th Prize Rs.50/-
0264 1890 3142 4560 6297 7963 9201
0333 1904 3159 4613 6453 7967 9221
0343 1981 3195 4638 6457 7973 9269
0407 2018 3480 4708 6527 8161 9498
0667 2065 3630 4800 6575 8176 9560
0868 2162 3659 4988 6840 8321 9574
0869 2168 3867 4995 6977 8385 9599
0965 2333 3923 5072 7063 8412 9825
1164 2542 4076 5357 7130 8617 9839
1357 2573 4132 5401 7451 8644 9978
1360 2632 4156 5412 7555 8689
1374 2645 4195 5425 7797 8802
1634 2697 4200 5599 7799 8812
1668 2925 4274 5723 7869 8978
1822 2952 4455 5728 7894 9037

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 743617
2nd Prize Rs.7000/- 63680
3rd Prize Rs.3500/-
07768 11721 13293 13803 27196
57152 69214 72864 77869 84744
4th Prize Rs.200/-
0021 0117 1162 1441 1609 2139 2922
3192 8260 8425
5th Prize Rs.100/-
0306 0330 0351 4344 5105 6637 7154
8382 8662 9467
6th Prize Rs.50/-
0209 1778 3065 4502 5858 7143 8883
0400 1820 3111 4585 5911 7165 8889
0562 1830 3211 4691 6180 7186 8924
0576 1857 3239 4693 6235 7226 9015
0636 2091 3320 4717 6288 7284 9038
0678 2165 3396 4774 6425 7375 9223
0832 2384 3470 4855 6469 7632 9318
0914 2398 3477 5245 6571 7654 9544
1110 2434 3494 5301 6580 7815 9581
1219 2484 3504 5336 6586 8052 9909
1282 2547 3637 5426 6609 8250
1303 2731 3639 5528 6659 8303
1328 2815 3640 5548 6860 8314
1406 2863 3982 5578 6921 8660
1722 2964 4365 5775 7099 8775

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 449834
2nd Prize Rs.7000/- 51929
3rd Prize Rs.3500/-
16131 27341 38439 49531 51607
62710 73246 73928 84817 95535
4th Prize Rs.200/-
0803 2440 2599 2893 3963 5205 5563
8316 8756 9299
5th Prize Rs.100/-
1693 2270 2654 2668 3022 6082 6839
7236 7775 9378
6th Prize Rs.50/-
0011 1300 2699 4232 5675 6841 8745
0364 1460 2734 4276 5737 7019 8887
0455 1462 3088 4453 5813 7054 9227
0569 1489 3262 4522 5823 7055 9244
0583 1560 3282 4779 5878 7145 9324
0613 2037 3293 4814 6066 7175 9467
0626 2056 3375 4938 6228 7271 9499
0627 2059 3688 5090 6233 7292 9552
0630 2143 3793 5116 6241 7607 9566
0635 2315 3850 5174 6303 7616 9928
0934 2394 3854 5378 6392 7757
1055 2413 4045 5455 6405 7917
1097 2464 4120 5464 6457 7988
1148 2475 4151 5487 6672 8163
1273 2632 4208 5644 6787 8423

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 761308
2nd Prize Rs.7000/- 37796
3rd Prize Rs.3500/-
15393 26195 37300 48280 48747
59242 61746 72413 83641 94556
4th Prize Rs.200/-
0362 0372 0789 4264 6564 7141 7629
8223 8622 9550
5th Prize Rs.100/-
0409 1052 1285 1763 2024 3822 7425
8076 9503 9896
6th Prize Rs.50/-
0015 1166 2465 3993 5251 6489 8308
0058 1232 2510 4009 5317 6547 8551
0290 1252 2572 4029 5349 7074 8664
0403 1253 3096 4054 5403 7244 8973
0428 1484 3299 4250 5529 7456 9118
0543 1628 3423 4278 5685 7638 9136
0608 1901 3426 4333 5714 7645 9230
0743 2094 3553 4581 5799 7706 9391
0806 2148 3627 4647 5889 7742 9684
0827 2187 3865 4705 5963 7958 9780
0830 2231 3890 4864 5997 7960
0909 2247 3897 4914 6008 7985
1076 2277 3913 5143 6065 8213
1112 2298 3922 5185 6377 8251
1146 2325 3988 5208 6485 8263

# ఎపి అభివృద్ధి కనిపించడంలేదు

≫ స్తుంది, ఇది కెసిఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో కలిపిన పోలవరం ముంపు గ్రామంలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు ఎపిలోకి వస్తామని అంటున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామాల్లోని ప్రజలు ఎందుకు ఎపిలో కలుస్తామని వస్తున్నారనేది కెసిఆర్ ముందుగా తెలుసుకోవాలన్నారు.

గతంలో ఎపిలో పింఛన్లు ఎలా అమలు చేస్తున్నారని తెలుసుకొని తెలంగాణలో కూడా అదే విధంగా అమలు చేయా లని కెసిఆర్ వ్యాఖ్యలు చేశారని, ఎపిలో పాఠశాలలు తెలంగాణలో పాఠశాలలను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడ జరిగిందో అనేది పూర్తిగా అర్థమవుతోందన్నారు. ఆరోగ్యం బాగాలేని చంద్రబాబుకు రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి చంద్రబాబుకు 14 గంటలు సమయం పట్టిందని, అనారోగ్యం ఉన్న వ్యక్తి ఎవరైనా 14 గంటలు కారులో కూర్చుంటారా? అని ప్రశ్నించారు.

# కీలక పదవులు

≫ అందిస్తుందని మూడు వంతుల్లో రెండు వంతులు బడుగుబలహీన వర్గాలకి స్థానం కల్పించారని చెప్పారు. మూడు వంతుల్లో రెండు వంతులు బడుగుబలహీన వర్గాలు స్థానం కల్పించారని కీలకమైన పదవులు బడుగు బలహీనవర్గాలకు కట్టబెట్టారని తెలిపారు. నాడు నేడుద్వారా విద్యావైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను మార్చారని ఆయన తెలిపారు. ఆంగ్లంలో ఆందరూ విద్యనేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియంను తీసుకొని వస్తే వాటిని ఆలీబాబా 40 దొంగలు హేళన చేస్తున్నరని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు, గంటా, అయ్యన్న, బండారు మనవాళ్లు ఇంగ్లీష్ మీడియంలో చదువుకొని ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. పేదలు పిల్లలు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదంటూ చెప్పి వారికో న్యాయం ప్రజలకోన్యాయం తీసుకొని వస్తున్నారని ఆయన చెప్పారు. దివంగత నేత ఫీజ్ రియంబర్స్‌మెంట్ వలన పేదలపిల్లలు విదేశాల్లో ఉద్యోగాలు సాధించారని బడుగు బలహీనవర్గాలకు ముఖ్యమంత్రి పాలనలో న్యాయం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, మంత్రి ధర్మాన ప్రసాదరావు, డిప్యూటీ సిఎం రాజన్నదొర , మంత్రి గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, ధర్మాన కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ కర్ణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్, ఆదీప్‌రాజ్, గొల్లబాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జెడిప్ప ఛైర్మన్ సుభద్ర, పలువురు ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

≫ నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతిపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్ధం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు. దేవస్థానాల్లో అన్న ప్రసాదం,దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. దేవాలయాల్లో టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేస్తామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు.

ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లుకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు.డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# భారీగా అవకతవకలు!

≫ మేరకు వివరాలి ఉన్నాయి.ఈ నెల ఒకటవ తేదీన సాయంత్రం గం 4.45సమయంలో బేగంపేట ఎస్సై ఆర్.జయచందర్ బేగంపేట విమానాశ్రయం సమీపంలో సిబ్బందితో కల్సి విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. బేగంపేట నుంచి చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి బయలు దేరారు.ఇదే సమయం టిడిపి హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ జివిజి నాయుడు మరికొందరు వ్యక్తులు ముందస్తు అనుమతి లేకుండా బేగంపేట విమానాశ్రయంలో గుమిగూడారు.

అనంతరం వారు 50 బైకులు,20కార్లతో పాటు 400మందితో ర్యాలీ నిర్వహించారు.దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.బేగంపేట నుంచి పంజాగుట్ట వరకు దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు.ఈసంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై గంగాధర్ తెలియజేసారు.

## వారం - వర్జ్యం

తేది : 03-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
షష్ఠి రా. 11.07, ఆరుద్ర ఉ.9.03,
వ.సా. 6.57-8.41
దు.ఉ. 8.24-9.10
2) మ. 12.13-12.59
శుభసమయం ఉ.6.15-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఉపయుక్తం లేని అంశాలతో చర్చలు సాగుతాయి. ప్రజాసంబంధాలు లాభిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది.

**మిథునం :** ఉద్యోగస్తులకు నేడు అనుకూలంగా ఉంది. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం :** స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలే మేలు చేస్తాయి.

**సింహం :** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవుతుంది.

**కన్య :** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు.

**తుల :** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. వస్త్రలాభం

**వృశ్చికం :** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. ధనలాభం పొందుతారు

**ధనుస్సు :** కఠినమైన బాధ్యతలను కూడా విజయవంతంగా నిర్వహిస్తారు. వాహనసౌఖ్యం.

**మకరం :** రాజకీయ నాయకులకు కూడా ఈ రోజు మంచి ఫలితాలను గ్రహస్థితి సూచిస్తోంది.

**కుంభం :** వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**మీనం :** వ్యాపారాలు, మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

# అదునుకోసం అన్నదాతల ఎదురుచూపు



## సాధారణంకంటే తక్కువ వర్షపాతం

## కరవు కోరల్లో నలుగుతున్న జనం

## ధరల దరువు, సామాన్యుని జీవితం బరువు

**శ్రీకాళహస్తి, నవంబరు 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా రుతుపవనాలలో వర్షం ప్రశ్నార్థకంగా మారింది. బంగాళాఖాతంలో అల్ప పీడనాలతో కూడా ఈ ప్రాంతాల్లో వర్షాలు కురవటం లేదు. కేవలం తమిళనాడులోని కడలూరు వద్ద అల్పపీడనం తీరం దాటితే తప్ప ఈ ప్రాంతాల్లో వర్షాల జాడ కానరావటం లేదు. ఇక సత్యవేడు నియోజకవర్గంలోని గ్రామాలను తెలుగుగంగ ఆదుకునేది. కానీ ఈ ఏడాది అక్కడ కూడా నీటి నిల్వ లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. స్వర్ణముఖి నదిలో ఇసుకాసురుల పుణ్యమా అని నదిమ తల్లికి గర్భ శోకం మిగిలింది. భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయి.

**వర్షాభావం: కరువు తాండవం:**
జిల్లాలోని తూర్పు మండలాల్లో అక్టోబర్‌నుంచి డిసెంబరు వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల సంవత్సరాల్లో రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి. కేవలం బంగాళాఖాతంలో అల్ప పీడనంతో వర్షాలు కురవటం చెరువులు కుంటలు నిండుతున్నాయి. దాంతో వ్యవసాయం ఎత్తు భారంగా మారుతుంది. ఈ ఏడాది కూడా అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువనే నమోదైంది. శ్రీకాళహస్తిలో అక్టోబరు సాధారణ సగటు వర్షపాతం 229.3 మీ.మిలు కాగా అక్టోబరు 31 వరకు 34.2 మి.మీలు మాత్రమే నమోదైంది. తెలుగుగంగ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న తొట్టంబేడు మండలం సత్యవేడు నియోజకవర్గంలోని మండలాల్లో సాధారణ సగటు వర్షపాతం 223 మిమీలు కాగా 24.8మిమీలు మాత్రమే వర్షం కురిసింది. దాంతో ఇక ఈ ఏడాది కరువు తప్పదనే చెప్పాలి. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒక సారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు. దాంతో అన్నదాతలు 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25 సంత్సరాలుగా రుతు పవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. దాంతో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ఒకప్పుడు స్వర్ణముఖి నదీ తీరాన ఉన్న సన్నిధివీధి, దుర్గాంబ కొండ పరిసరాల్లో కేవలం 30అడుగుల లోతులోనే నీరు వచ్చేది. కానీ నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నదీ తీరాన కూడా సుమారు 100 నుంచి 150 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. ఇప్పటి వరకు నది పారలేదు. దాంతో బావులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. బోర్లలోనీరు సన్నగా వస్తుంది.

**నార్లు పోసుకొని ఎదురుచూపులు:**
శ్రీకాళహస్తి పరిసరాల్లోని రైతులు నార్లుపోసుకొని నాట్ల కోసం వరుణ దేవుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. పలువురు రైతులు దుక్కులు దున్నుకొని నార్లు పోసుకోవటానికి మేలైన, నాణ్యమైన విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. దీపావళి తరువాత వ్యవసాయ పనులు వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటికే నాట్లు పూర్తి కావాల్సి ఉంవి. కానీ వరుణ దేవుని కరుణ లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రబీసీజన్లో ఈ ప్రాంతాల్లో సుమారు 32 వేల హెక్టార్లలో వరి సాగు జరుగుతుంది. వరుణుడు కరుణ లేకున్నా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులు తెలుగుగంగ జలాలతో నార్లు పోసుకొని నాట్లు పనులు ప్రారంభించారు. సాధారణంగా చిత్తకార్తె లో వర్షం సమృద్ధిగా కురువాలి. కానీ ఈ కార్తెలో ఈ సారి నామమాత్రంగా మాత్రమే నమోదైంది. ప్రస్తుతం స్వాతి కార్తెలో వర్షం కురుస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**ధరలు దరువు:**
ఓ వైపు వర్షాభావం మరో వైపు ధరల దరువుతో సామాన్యుడు తల్లడిల్లుతున్నాడు. ధరలు సామాన్యుని నడ్డి విరుస్తుంది. ముఖ్యంగా పప్పుల ధరలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. నిత్యం ఉపయోగించే కందిపప్పు సచిన్ బ్రాండ్ కిలో రూ.200లు కాగా ఉద్దిపప్పు కిలో రూ.140 దాటింది, బ్రాండెడ్ ఉద్దిపప్పు కిలో 180 తాకింది, ఇక పచ్చి శెనగపప్పు కిలో రూ.100లు అయ్యింది, పెసల పప్పు కిలో రూ.125 నుంచి 130 వరకు ఉంది. ఇక ఉల్లిపాయలు కిలో రూ.70 కాగా వెల్లులి కిలో రూ.250కు పెరిగింది. సామాన్యుని ఆదాయాలకు మార్కెట్లో ధరలకు పొంతన కుదరటం లేదు.

# తిరుమల సమాచారం



## సమన్వయంతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతికి సమీపంలోని తిరుచానూరులో వెలసిన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లాయంత్రాంగం సమన్వయంతో నిర్వహించుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు కూడా ఎంతో విశేషమని, ఈనెల 10వతేదీ నుండి 18వరకు జరిగే కార్తీక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో నవంబరు 14వతేదీ మంగళవారం గజవాహనం, 18వతేదీశనివారం పంచమీ తీర్థంకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బారీకేడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై గురువారం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలో తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులు బాబుస్వామి, మణికంఠస్వామి తదితరులతో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. పంచమీతీర్థం జరిగే 18వతేదీ వెంకన్న నుండి పడి ఊరేగింపు అలిపిరి పాదాలమండపం నుండి మొదలవుతుందని, కోమలమ్మసత్రం, పసుపుమండపం మీదుగా అమ్మవారి ఆలయం చేరుకుంటుందన్నారు. దారి పొడవునా గజరాజులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని, ఈ మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 18వతేదీ పుష్కరిణి స్నానంకోసంవచ్చే భక్తులు వేచివుండేందుకు తిరుచానూరు మార్గంలోని నవజీవన్ కంటి ఆస్పత్రి, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, పూడి రోడ్లులో జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. భక్తులరద్దీని దృష్టిలోఉంచుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. వాహనసేవలో భక్తులను ఆకట్టుకునేలా కళాబృందాలు ఆహ్వానించాలన్నారు. 7వతేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 9న లక్షకుంకుమార్చన, అంకురార్పణ ఉంటుందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

## పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగంకలిగించిన మంత్రి ఫొటోగ్రాఫర్

### అన్యమతగుర్తుఉన్న గొలుసుతో హల్‌చల్

### తిరుమల ఆలయానికి ఎదురుగా గొల్లమండపంపై సంచారం

**తిరుమల, నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైఎస్సార్సీ ఫైర్‌బ్రాండ్, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ అన్యమత గుర్తుఉన్న గొలుసు మెడలో ధరించి తిరుమల వెంకన్న ఆలయం ముందు హల్‌చల్ చేయడం పవిత్రతకు భంగం వాటిల్లిందని భక్తులు మండి పడుతున్నారు. ఏకంగా మంత్రి ఫోటోగ్రాఫర్ ఆలయ మహద్వారానికి ఎదురుగా ఉన్న గొల్లమండపం ఎక్కి మెడలోని అన్యమతగుర్తు గొలుసు కనిపించేలా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలియుగవైకుంఠం తిరుమల కొండ హిందూవుల పవిత్రపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. కొండపై హిందుమతానికి సంబంధించిన నినాదాలు, ప్రార్థనలు తప్ప మరే ఇతర మతాల దేవుని ప్రతిమలుగానీ, ఆచారాలుగానీ ఉండవు. అలాంటిది గురువారం ఉదయం ఏకంగా రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆమె ఆలయంలోనికి వెళ్లారు. ఆమె ఆలయం లోపల నుండి వెలుపలకు వచ్చేలోపు వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ స్టెయిన్ అన్యమత గుర్తుతో ఉన్న గొలుసు ధరించి గొల్లమండపం ఎక్కారు. ఫోటోలు చిత్రీకరిస్తున్న సమయంలో అతని మెడలోని అన్యమత గొలుసును భక్తులుగుర్తించారు.
మంత్రి హోదాలో ఆమె తిరుమలకు వచ్చిన ప్రతిసారి ఫోటోగ్రాఫర్ వెనుక వుంటాడని, హిందువుల, శ్రీవారి ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లేలా వ్యవహరిస్తుండంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగానే తిరుమలకు వచ్చే ప్రతి భక్తులను అలిపిరి తనిఖీ కేంద్రంలో క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత అనుమతినిస్తారు. అలాంటిది ఏకంగా మెడలోని అన్యమత గుర్తు ఉన్న గొలుసును గుర్తించలేకపోవడం భద్రత సిబ్బంది నిర్లక్ష్యంగా ఆరోపణలు. తరచూ అన్యమత ప్రతిమలతో, స్టిక్కర్‌లతో ఉన్న వాహనాలు తిరుమలకు చేరుతుండటం విశేషం. మరీ ప్రతిపక్షాలపై విరుచుకుపడే ఫైర్‌బ్రాండ్, మంత్రి ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారనేది భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీనివాసుడి ఆశీస్సులు ప్రజలపై కలగాలి

### రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణ



**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.
గురువారం ఉదయం తిరుమలేశుని దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కిన మంత్రి ఆనందనిలయం లోని మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మంత్రివెంట తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాల కొండయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి కృష్ణయ్య ఉన్నారు.

## పురుషోత్తపురం ఎంవిఐ చెక్‌పోస్టుపై ఎసిబి దాడులు



ఎంవిఐ చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 2 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సరిహద్దు తనిఖీ కేంద్రం పురుషోత్తపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చెక్‌పోస్టుపై అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం వేకువజామున దాడులు నిర్వహించారు. విజయనగరం ఎసిబి డిఎస్పీ బివి ఎస్‌ఎస్ రమణమూర్తి ఆధ్వర్యంలో వేకువజాము 2 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఏకధాటిగా సోదాలు నిర్వహించారు. అనధికారికంగా రూ.1.30లక్షలు నగదు గుర్తించారు. నగదు రహిత లావాదేవీలు జరుగుతున్న సమయంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడంతో ఎసిబి అధికారులు నివ్వెరపోయారు. తరచూ తమకు వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు డిఎస్పీ చెప్పారు. విధుల్లో ఉన్న ఎఎంవిఐ అనిల్ కుమార్, మరోఇద్దరు కానిస్టేబుళ్లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం నివేదిక అందజేస్తామని అన్నారు. ఈ దాడుల్లో సిఐలు రమణ, హరి, వెంకటరమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ఎస్సైలు ఇస్మాయిల్, కె.వాసునారాయణ పాల్గొన్నారు. నాలుగు నెలల క్రితం తనిఖీలు నిర్వహించగా మరోమారు దాడులపై అంతా చర్చనీయాంశమైంది.

## సీమ మీదుగా తిరిగే యశ్వంతపూర్-బీదర్ కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు తాజావేళలు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రాయలసీమజిల్లాల మీదుగా (కొత్తగా నిర్మించిన గుల్బర్గా-బీదర్ రైలు మార్గం మీదుగా) యశ్వంతపూర్-బీదర్-యశ్వతపూర్‌లమధ్య కొత్తగా రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి నిర్వహించేందుకు రైల్వేబోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16577 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రతిశనివారం రాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి యలహంక 11:33/35, గౌరిబిదనూరు 12:25/26, హిందూపురం 12:44/45, ధర్మవరం తెల్లవారుజామున 3:35/3:40, అనంతపురం 4:38/40, గుంతకల్లు ఉదయం 6:05/10, మంత్రాలయం రోడ్ 07:39/40, రాయచూరు 08:03/05, యాద్గీర్09:08/10, వాడి 10:10/15, షహాబాద్ 10:33/35, గుల్బర్గా 10:50/55, కమలాపూర్ 12:04/05, హమ్నాబాద్ 12:34/35, బీదర్‌కు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో బీదర్‌నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 16578 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, గుల్బర్గా సాయంత్రం 04:50/55, షాహాబాద్ 05:20/22, గుంతకల్లు రాత్రి 09:40/45, అనంతపురం 10:48/50, ధర్మవరం అర్ధరాత్రి 11:40/45, హిందూపురం 12:44/45, యశ్వంత పూర్‌కు సోమవారం తెల్లవారు జామున 04:00 గంటలకు చేరుకుంటుంది.

## నేటి నుంచి కొన్ని రైళ్ల రద్దు

### ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 2 ప్రభాతవార్త :** నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యంగా గుంతకల్లు-చిక్ బజార్-గుంతకల్లు మధ్య ప్రతి రోజు తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు గుంతకల్లు, బళ్లారి, రాయదుర్గం తదితర ప్రాంతాలకు తమ తమ అవసరాల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ రైలు సర్వీసులను నేటి నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ రైలు సర్వీసులను బళ్లారి-చిక్‌జాజూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేసి కనీసం గుంతకల్లు-బళ్లారి-గుంతకల్లు మధ్య నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సైతం నేటి నుంచి డిసెంబర్ 01 వరకు రద్దు చేశారు. అనంతపురం జిల్లా నుంచి తిరుపతి మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు/ యాత్రికులకు ఈ రైళ్ల ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఈ రైళ్ల రద్దుతో జిల్లాలోని గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరిలతోపాటు మదనపల్లి, పాకాల తదితర ప్రాంతాలనుంచి తిరుపతిల మధ్య నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రైళ్లను గుంతకల్లు-కదిరిదేవరపల్లిల మధ్య పాక్షికంగారద్దు చేసి, తిరుపతి-గుంతకల్లు- తిరుపతి/ తిరుపతి-గుంతకల్లు- మంత్రాలయం-గుంతకల్లు-తిరుపతిల మధ్య నడిపితే ప్రయాణికులకు/ యాత్రికులకు ఎంతో ఉపయోగకరంగాఉండటంతో పాటు రైల్వేకు రెవెన్యూ సైతం వచ్చే అవకాశం ఉంది.




## జాతీయ స్థాయి అందాల పోటీల్లో విన్నర్‌గా నిలిచిన నిహారిక

**మామిడికుదురు, నవంబరు 2, ప్రభాతవార్త:** మోంటీ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో రాయల్ ప్యాలెస్ రోటరీ క్లబ్ సహకారంతో విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి అందాల పోటీల్లో దేశ వ్యాప్తంగా అనేకమంది హాజరుకాగా గార్జియస్ ఆఫ్ మిస్టీన్ ఇండియా 2023 విన్నర్‌గా తెలగారెడ్డి నిహారిక నిలిచింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలోని పాశర్లపూడిలంక నిహారిక స్వగ్రామం. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటూ ఆకాష్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. నిహారిక కూచిపూడిలో దేశంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి మిస్ ఉత్తరాంధ్ర, బ్రైడ్స్ ఆఫ్ ఇండియా రన్నర్‌గా నిలిచింది.

## ప్రభుత్వంపై సిబిఐ విచారణ జరపాలి

### హైకోర్టులో రామకృష్ణరాజు పిఎల్‌సి

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ నాలుగున్నరేళ్లలో జరిగిన పరిపాలనా వ్యవహారాలపై సిబిఐ విచారణ కోరుతూ ఎంపి కనుమూరి రఘురామకృష్ణరాజు ఎపి హైకోర్టులో పబ్లిక్ లిటిగేషన్ పిల్ ఫైల్ చేసారు. ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమం పేరిట తీవ్ర అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆయా సంక్షేమ పథకాల అభివృద్ధి ఇతరంశాలపై ప్రచారానికి రూ.వేల కోట్లు దుర్వినియోగం చేసారని కనుమూరి తన పిల్‌లో ఆరోపించారు. సంక్షేమ పథకాలపేరిట రాష్ట్రంప్రజాధనానికి నష్టం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుందని పిటిషన్‌లో కనుమూరి తన పిటిషన్‌లో పేర్కొన్నారు కొన్ని సంక్షేమ పథకాలను రద్దు చేయాలని ఈ పిటిషన్‌లో ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం.
నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ప్రకటించిన పథకాలు లబ్దిదారులకు ఉపకరించలేదని అభియోగించారు. ఒక్కో శాఖలో జరిగిన అవినీతిపై విపులంగా పిటిషన్‌లో రఘురామ వివరించినట్లు చెబుతున్నారు. సిఎం జగన్ పాలనపై సిబిఐ విచారణ జరపాలని కనుమూరి తన పిటిషన్‌లొ కోరినట్లు సమాచారం! అధికార పార్టీకి చెందిన ఎంపి కనుమూరి రఘురామకృష్ణరాజు సొంత పార్టీ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తున్నారు. పలు కేసులు కోర్టుల్లో వేసారు. తాజా పిఎల్‌సిలో ఆయన ఏకంగా ప్రభుత్వంపై సిబిఐ విచారణను కోరారు.

## నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోలు ప్రారంభం

### ఎపి ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు

**అంబాజీపేట, నవంబరు 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొబ్బరి కొనుగోలు ప్రారంభించామని, కొంతమంది రైతులు తీసుకొచ్చిన ఎండు కొబ్బరిని కేంద్రం వద్ద బుధవారం కొనుగోలు చేశామని ఎపి ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలో కొబ్బరిని విక్రయించే రైతుల వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. తయారైన కొబ్బరి రైతుల వద్ద సిద్ధంగా ఉంటే ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రైతు పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సిఎం యాప్ ద్వారా రైతులతో కొబ్బరి వివరాలు ఆన్‌లైన్లో నమోదు అవుతాయన్నారు. వివిధ గ్రామాల్లో 25 మంది కొబ్బరి రైతులు ఆర్బీకేల్లో నమోదు చేయించుకున్నారని వారి వద్ద నుండి త్వరలో కొబ్బరిని కొనుగోలు చేయనున్నామన్నారు.
కొబ్బరిని తయారు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొబ్బరి తేమ శాతం, దుమ్ముధూళి తదితర అంశాలను రైతులు పాటించాల్సి ఉందన్నారు. మిల్లింగ్ కోప్రాకు రూ.10, 860, బాల్ కోప్రాకు రూ.11,750 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కొబ్బరిని కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో మాచవరం-3 రైతు భరోసా కేంద్రం విహెచ్ఎ గుత్తుల కుమారి, రైతులు ముత్యాల జమ్మీల్, ఉప్పుగంటి భాస్కర రావు, అరిగెల సూరిబాబు, మేడేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 12 మంది ఐఎఎస్‌లను విచారించండి

### సిఐడికి న్యాయవాది ప్రసాద్ ఫిర్యాదు

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 12 మంది ఐఎఎస్ అధికారులను విచారించాలంటూ ప్రసాద్ అనే న్యాయవాది సిఐడి అదికారులకు ఫిర్యాదు చేసారు. టిడిపి హయంలో సీమెన్స్ ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ కమిటీల్లోని అధికారులను విచారణ పరిధిలోకి తీసుకుని రావాలని ప్రసాద్ తన ఫిర్యాదులో కోరారు..అజయ్‌రెడ్డి కల్లం, అజయ్‌జైన్, రావత్, రవిచంద్ర, ఉదయలక్ష్మి. ప్రేమ్ చంద్రారెడ్డి సిసోడియా, కేవీ సత్యనారా యణ, శ్యామూల్ ఆనంద్‌కుమార్, కృతిక శుక్ల, అర్జున్ శ్రీకాంత్. జయలక్ష్మిలను విచారించాలని పేర్కొన్నారు. ప్రస్తుత స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, అప్పటి సిఎండి బంగారు రాజులను విచారించాలని కోరారు. వీరితో పాటు సీఎఫ్‌వో, సీఇవో, ఈడీని విచా రించాలని కోరారు. కాంట్రాక్ట్, చెక్‌పవర్‌తో సంబంధం ఉన్న వివిధ స్థాయిల్లోని అధికారులను కుడా విచారించాలని సిఐడికి ఫిర్యాదు చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కీలక నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. ఈ కేసులో 9మంది వరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. వీరిలో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పైన. మిగిలిన వారు సాధారణ బెయిల్‌పైన బయట వున్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఇద్దరు విదేశాల్లో ఉన్నారు. మరో 24మంది కేసు పరిధిలో ఉన్నారంటున్నారు. ఈ క్రమంలో కేసు పరిధిలో 12 మంది ఐఎఎస్ అధికారులను విచారించాలంటూ ప్రసాద్‌అనే న్యాయవాది సిఐడి అదికారులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.

## రాష్ట్రంలో సంక్షేమంతోనే ప్రజలు సంతోషం: మంత్రి రోజా

**తిరుమల, నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగేన్నరేళ్లలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతుండటంతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనిషి అని, ప్రజల కోసం మంచి చేయాలని తపన వడుతుంటారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రాద్ధాంతాలు చేసినా, ప్రజలు మళ్లీ జగన్‌ను సిఎం కావాలని కోరు కుంటున్నారని తెలిపారు.
గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి రోజా విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం.344/ఎటిఒ/2023-24, తేది: 30.10.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యు.ఎస్ & ఎస్ డివిజన్ భీమవరం పరిధిలోని 1 పని చేయుటకుగాను అంచనా విలువ: రూ.9.50 లక్షలతో టెండర్లు కోరడమైనది. టెండరు తీసుకొను ఆఖరి తేదీ: 15.11.2023, మ.3 గం.వరకు. వివరాలను www.ap.eprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 8074658111.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యు.ఎస్& ఎస్ డివిజన్, భీమవరం.
DIPR.No. 11479/CL/Advt/1/1/2022-23 తేదీ: 02.11.2023

వార్త

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.

–జాన్ కెనడీ

# ఇది మనిషి ద్రోహమే!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లాంట అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వ వ్యాప్తంగా మానవ తప్పిదాల వల్ల విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. ఈ అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి , విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడటం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుకతవ్వకాలు మొదలుపెడితే కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీసంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజూకు 330 ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకురెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి గాలి కాలుష్యాన్ని కూడా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవలకాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫానులతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలుకూడా చోటు చేసుకుంటున్నాయి. యేటా దాదాపు 380కిపైగాప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ఇటీవల కాలంలో ప్రాణ,ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఆధునికంగా ఎంతో పురోగాభివృద్ధిలో పయనించినా, మరెంతో సాంకేతిక విజ్ఞానం సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. ఆర్థికంగానో, సాంకేతిక పరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతిముందు తలవంచక తప్పదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావిన్స్‌లో ఒకేరోజు 2021 జులైలో ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగాఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫానుల బారినుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాలసీమగా మార్చేసింది. ఇప్పటికీ ఈ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాతూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు వస్తాయో, భూకంపాలు ఎప్పుడుముంచుకొస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజీ

## ప్రజావాక్కు



### ఎన్నికల కాలం

వసంతకాలం వస్తే కాకేదో, కోకిలేదో తెలుస్తుంది. అలాగే ఎన్నికలు సమీపిస్తుండగా ఎవరుఎవరో స్పష్టమవుతుంది. కొందరు ఆదర్శాలు వల్లిస్తూ ఆచరణలో మాత్రం వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మరికొందరు ఆదర్శాలు ఉన్నట్లు నటిస్తూ సమయానుకూలంగా ప్లేటు ఫిరాయిస్తున్నారు. అధికారాన్ని మించిన మత్తు లేదు. దానికి అలవాటు పడిన వారికి అవి లేకపోతే బతకలేరు. అందుకే పార్టీలు మార్చేదే తార్కాణం. ఈ అధికార వ్యామోహానికి హేమాహేమీలే పడిపోతున్నారు. అయితే కొన్నాళ్లుగా అలవాటు పడిన ప్రజలకు మాత్రం ఎవరు ఏ పార్టీలో చేరినా ఆశ్చర్యపడడం లేదు. నాయకులు పార్టీలు మారేది తమ పదవులను తమ ఆస్తులను కాపాడుకోవడానికేనని ప్రజలు ఏనాడో గ్రహించారు. పవిత్రులెవరో, అపవిత్రులెవరో తెలివైన ప్రజలకు బాగా తెలుసు.

–కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పేదలకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

–చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

– కె.భార్గవి, గుంటూరుజిల్లా

### రైలు ప్రమాదాల నివారణ

మనదేశంలో వరుసగా రైలు ప్రమాదాలు ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు, డ్రైవర్లకు సుదీర్ఘ పనిగంటలు కేటాయించడం. అలాగే డ్రైవర్ల ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇటువంటి ప్రమాదకర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం మనరైల్వేశాఖలో లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో భద్రతా విభాగానికి చెందినవే ఎక్కువగా ఉండడం గమనార్హం. రైలు ప్రమాదాల నివారణకు జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాలు ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన భారతీయ రైల్వేశాఖలో కూడా అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. నిత్యం కొన్ని వేలమందికి పైగా ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. కావునా ప్రయాణీకులందరికీ భద్రత సౌకర్యాలను కల్పించే బాధ్యతను రైల్వేశాఖ అధికారులు విస్మరించకూడదు. వీలైనంత త్వరగా రైల్వేశాఖలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి.

–కూరపాటి ఉమా, కొండాపూర్, జనగామ జిల్లా

### అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

–ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### దాడులు సరికాదు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. మెదక్ సిట్టింగ్ ఎంపి త్వరలో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి ఒక పార్టీ తరపున పోటీ చేయనున్న కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామిక వాదులు తప్పనిసరిగా ఖండించవలసిన అవసరం ఉంది. ప్రజల చేత, ప్రజల కొరకు సేవ చేయడానికి పార్లమెంటుకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిపై దాడి చేసిన దుండగులను పార్లమెంటు చట్టం ప్రకారం శిక్షించాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో దాడులు చేయడం దారుణమైన చర్య.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసి ముఖ్యమంత్రి..రాజ్యాధికార మంత్రం!

*భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బీసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి. బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.*



డాక్టర్ తిరునావరి శేషు

తెలుగు రాష్ట్రాలలో 50 శాతంపైగా జనాభా గల బలహీనవర్గాల చిరకాల వాంఛ అయిన రాజ్యాధికారం దిశగా తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికలలో బిజెపి ప్రకటించిన బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో తొలి అడుగు పడిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో బిజెపికి అవకాశం ఇస్తే బిసివర్గాల నుండి బిసిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తామని సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలోకేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామంగానే చెప్పాలి. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో తప్ప సహజంగా జాతీయ పార్టీలు ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ముందుగా ముఖ్యమంత్రిని ప్రకటించే సంప్రదాయం లేదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలలో భాగంగా తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రమైన బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే ప్రకటన చేసిందనే చెప్పాలి. ఆరు దశాబ్దాల తెలుగు రాష్ట్రాల ఎన్నికల చరిత్రలో ఇలాంటి ఒక ప్రతిపాదన ఏ పార్టీ నుండి రాకపోవడంతో బిసి ముఖ్యమంత్రి ప్రకటన బిజెపికి రాజకీయంగా ఎన్నికలలో కలిసి వస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. బిసిలు సగం, బిసిలకు సగం, అవకాశాలలో సగం, ఆర్థికంలో సగం మేమెంతో మాకు అంత వాటా రాజ్యాధికారమే బిసిల అంతిమ లక్ష్యం అని బిసిలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. 58 సంవత్సరాలు కొనసాగిన సమైక్యాంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దశాబ్దకాలంలో కానీ బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కక పోగా అధికారంలో కూడా సరైన ప్రాతినిధ్యం దక్కలేదనే అసంతృప్తి బిసి వర్గాలలో గూడుకట్టుకొని ఉంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో 1982లో కొన్ని నెలలు మాత్రమే సి జగన్నాథ రావుకి ఉప ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు. కొండా లక్ష్మన్ బాపూజీని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని ఇందిరాగాంధీ భావించినా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ రాష్ట్రంలో 50 శాతానికిపైగా బలహీనవర్గాల జనాభా ఉన్నా రాజ్యాధికారంలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం వాటా దక్కటం లేదనేది వాస్తవం.

ఈ నేపథ్యంలోనే బిజెపి బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలలో ఒక్క బిజెపికి మాత్రమే భవిష్యత్తులోనైనా బిసిని ముఖ్యమంత్రిగా చేయగల అవకాశం ఉందని బిసి సామాజిక వర్గాలు విశ్వసిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ఎస్ ఎన్నడూ బిసిని ముఖ్యమంత్రి చేయలేదు. కాంగ్రెస్ గత చరిత్రను పరిశీలిస్తే కూడా బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తుందనే నమ్మకం కుదరటం లేదు.కాబట్టి బిసిల చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం అనే



అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణ రాష్ట్రంలోనూ రెండు సామాజిక వర్గాలే రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బలహీన వర్గాలు మాత్రం పల్లకీలు మోసే బోయలుగా మాత్రమే మిగిలి పోయారనే విషయాన్ని గమనించాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజిక వర్గాలు తెలంగాణలో కొన్ని సామాజిక వర్గాలు రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే బిసిలు మాత్రం రాజ్యాధికారం కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి 16మంది ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే ఒక్క రెడ్డి సామాజిక వర్గం నుండి తొమ్మిది మంది కమ్మ సామాజిక వర్గం నుండి ముగ్గరు ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి ఇటు తెలంగాణలో రెండు పర్యాయాలు వెలమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ ఒక్కసారి కూడా బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కలేదు.

గడిచిన తెలంగాణ శాసనసభలో బిసిల ప్రాతినిధ్యం కేవలం 23 మంది శాసనసభ్యులు మాత్రమే ప్రస్తుతం తెలంగాణ శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ 22 మంది బిసి అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ కేవలం 20 మంది బిసి అభ్యర్థులకు మాత్రమే పోటీ చేయడానికి అవకాశం కల్పించాయి. ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగాను జెండాలు మోసే కూలీలుగా పార్టీలు భావించడం వలన బిసిలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టివేయబడ్డారు. ఒక పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తామనే హామీ ఇవ్వడం ఇదే మొదటిసారి. దశాబ్దాలుగా రాజ్యాధికారం కోసం ఎదురుచూస్తున్న బలహీనవర్గానికి బిసి ముఖ్యమంత్రి ఆ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందిగానే భావించాలి. బిసిముఖ్యమంత్రి హామీఇచ్చిన బిజెపి అధికారంలోకి వస్తుందా?రాదా? గెలుస్తుందా? గెలవదా? అనేది ముఖ్యం కాదు. ఒక పార్టీ ఎన్నికలలో తన వైఖరిని స్పష్టం చేసింది. మిగతా పార్టీలు కూడా తమ వైఖరి స్పష్టం చేయకుండా విమర్శలు చేయడమంటే వారి అగ్రకులాల ఆధిపత్య భావజాలం బలహీనవర్గాలకి అధికారం దక్కకూడదని భావిస్తున్నట్లుగానే కనపడుతుంది. భారతీయ జనతా పార్టీ బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే హామీ మిగతా రెండు రాజకీయ పార్టీలపైన ప్రభావం చూపెడుతుంది అనటంలో సందేహం లేదు. భారతీయ జనతా పార్టీ ప్రకటనతో ఎన్నికలలో బిసి ముఖ్యమంత్రి బిసిలకు దక్కాల్సిన వాటా బిసిల అభివృద్ధి సంక్షేమం అనేటువంటి అంశాలు తెరపైకి వస్తాయి. ఒక అజెండాగా మారుతాయి. భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి.బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.●

# మహిళలపై గృహహింస ఆగేదెన్నడో?



ఐ.ప్రసాదరావు

దేశవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన జాతీయ గృహిణిల దినోత్సవం జరుపుతూ వివిధ కార్యక్రమాలు చేపడుతూ అభినందనలు తెలుపుతూ ఉంటాం. కానీ నేటికీ దేశంలో 81.2 శాతం మహిళలు వెట్టిచాకిరి వలలో జీవితాలు గడుపుతూ ఉండుట గమనార్హం. ఇంటికి దీపం ఇల్లాలే అనే పేరుతో మన పితృస్వామిక కుటుంబ వ్యవస్థలో మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ, వంటింటికే తన జీవితం అంతా అంకితం చేసేలా మన కుటుంబ వ్యవస్థ నిర్మించుటచే, ఎన్ని సామర్థ్యాలు ఉన్నా మహిళల ఎదుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు మన దేశంలో ఉన్న పితృస్వామిక కుటుంబ వ్యవస్థ నిర్మించబడింది. అనేక సామాజిక పోరాటాల ద్వారా ముఖ్యంగా సావిత్రి బాయ్ ఫూలే, జ్యోతిరావు ఫూలే, రఘుపతి వెంకట రత్నం నాయుడు, గురజాడ, వీరేశలింగం, అంబేద్కర్ వంటి ఎందరో సంఘసంస్కర్తలు కృషి ఫలితంగా దేశంలో మహిళలకు చదువు, ఉద్యోగం, హక్కులు,చట్టాలు వచ్చాయి. అంతేకాకుండా వరకట్న నిషేధ చట్టం, నిర్భయ చట్టం, దిశాయాప్, 2005లో వచ్చిన గృహహింస నిరోధక చట్టం వచ్చినా మహిళలకు రక్షణ భద్రత లేకుండా ఎక్కడ చూసినా మహిళల పట్ల వివక్షత లైంగిక వేధింపులు, దాడులు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో చాలా కుటుంబాల్లో వెలుగుచూడని మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలు కోకొల్లలు.ముఖ్యంగా వరకట్న వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలు ఎందరో. ఆ తల్లిదండ్రుల కడుపు కోత తీరేదెన్నడు? అనాథలుగా మిగులుతున్న వారి పిల్లలకు రక్షణ ఎవరు? అనే ప్రశ్న వెంటాడుతూనే ఉంది. ఇక పిల్లలను కని, పెంచి పెద్ద చేసిన మాతృమూర్తిగా, తల్లిదండ్రులు పెద్దవారు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తాను ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకొని 24/7 ప్రతీక్షణం తన జీవితాన్నితన కుటుంబం కొరకే తాను వెలుగుతూ, కరుగుతూ తన జీవితాన్ని



అర్పించే గృహిణిల త్యాగం కొలవగలమా? వెలకట్టలేని ఆ జీవితాలను మానవతా వాదులుగా మనమే మనలో సగభాగంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలి. గృహిణిలు అంటే వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడాలి. వారి శ్రమలో భాగస్వాములు కావాలి. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండాలి. సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. మత, కుల, లింగ, ఆధారంగా అణచివేయరాదు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్ద పీట వేయాలి. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఎందుకంటే మహిళల్లో ముఖ్యంగా గృహిణిల్లో చాలా మంది పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుంది అని ఆరోగ్య సర్వే పేర్కొంటుంది. కరోనా కాలంలోఎక్కువగా వీరికే నష్టం వాటిల్లింది. ఇంటిలో తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త, పిల్లల పోషణలోనే గృహిణిల జీవితం గడిచిపోతుంది. దీంతో వీరి ఆరోగ్యం క్షీణిస్తుంది. చదువుకుని, ఉద్యోగం చేస్తున్నగృహిణిల జీవితాల్లోకూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉంది. మహిళలు గృహిణిలకు ఆర్థికస్థోమత, స్వాతంత్ర్యం కంటే సామాజిక న్యాయంచేయాలి. మగవారితో సమానంగా మహిళలకు స్థానం కల్పించాలి.ప్రస్తుతం వచ్చిన చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం తక్షణమే అమలు చేయాలి. అంతేకానీ 2029 నుంచి అమలు చేస్తాం అనే భావన వెనుక ఉన్న అణచివేసే గుణాన్ని ప్రశ్నించాలి. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే భావన మరువరాదు.ఈ రోజు అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల కాలంలో దేశభద్రతకు సంబంధించి ఆర్మీ, శాస్త్రసాంకేతిక రంగాల్లో, క్రీడల్లో మహిళలు రాణిస్తూఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ప్రతీ ఇంటిలో మహిళగా, గృహిణిగా అనేక సేవలు అందిస్తున్న మహిళల శ్రమను ఇకనైనా గుర్తించాలి. గౌరవించాలి.మహిళలు,బాలికలు, గృహిణిలపై జరుగుతున్న దాడులు, అణచివేతలు,హింసలపై మనం అందరం గళంఎత్తాలి. మహిళా సాధికారత దిశగా ప్రయాణం చేయాలి. చట్టాలు చేయడమేకాదు వాటిని సక్రమంగా అమలుచేయాలి.ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణిలకు, బాలికలకు అవగాహన కల్పించాలి. మహిళలు, బాలికలు భద్రత రక్షణ కోసం వారి అభివృద్ధి కొరకు పురుషులు ప్రభుత్వాలు,మీడియా,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించుటయే ఈ దినోత్సవ ప్రాధాన్యతను అని అందరూ గ్రహించాలి. ●

# అన్ని దేశాల లక్ష్యం ఉగ్రవాద నిర్మూలనే!

డాక్టర్ ఆసయ్య ఐఐఎస్

భారతదేశ విదేశాంగ విధానం, విధివిధానాలను ఏ దేశం ప్రశ్నించలేదు. కానీ ఇటీవల భారత్ అన్ని అంతర్జాతీయ సమావేశాలలో మన ప్రధాని నరేంద్రమోడీ మానవాళిని అంతర్జాతీయ ఉగ్రవాదం నుండి బయటపడేయాలి అని పిలుపు నీయడమే కాక ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి దేశాలన్నీ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిస్తున్నారు. కానీ ఉగ్రవాదం తొలగకపోగా పాకిస్థానీయులు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారు. కాశ్మీరులో ఉగ్రవాదుల దాడులు తగ్గాయని ప్రకటించిన ప్రభుత్వమే తరచు కాశ్మీరు సెక్టారులో ఉగ్రవాదుల దాడులకు మిలిటరీ అధికారులు, సామాన్య పౌరులు బలవుతున్నారని ప్రకటిస్తుంది. ఉగ్రవాదం భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఒకపక్క ఆజాద్ కాశ్మీర్ లేదా ఆక్రమిత కాశ్మీరులు ఉగ్రవాద గ్రూపులకు స్థావరం కల్పిస్తున్న పాకిస్థాన్, మరోపక్క అఫ్ఘానిస్థాన్‌లో ఉగ్రవాద సంస్థ అయిన తాలిబన్‌ల పరిపాలనతో భారత్‌కు నిరంతరం ముప్పు పొంచి ఉంది.అదే రీతిలో మధ్య ఆసియాలో ఉగ్రవాదులకు స్వర్గధామంగా కొన్ని గ్రూపులు ఐఎస్ఐఎస్, తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇతారిక్‌లు వారి మద్దతును పొందుతున్న ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థ 1985-90వరకు కొనసాగిన ఉగ్రవాదం అనంతరం అణిగిపోయింది. కానీ ఇటీవలే కెనడాలో నివసిస్తున్న సిక్కు మతస్థులు తిరిగి ఖలీస్థాన్ నేషన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో కెనడా దేశం భారతదేశంవైపు వేలెత్తి చూపిస్తుంది. జి20 దేశాల సమావేశానికి కెనడా ప్రధాని, ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జార్ భారతదేశ మద్దతుతో హత్యగావించబడ్డాడని ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఆ స్టేట్‌మెంట్ భారత్ అన్నివిధాలుగా ఖండించింది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదులు 1980, 1990 దశకంలో కెనడా ప్రధాని సీనియర్ ట్రూడో మద్దతు నిచ్చారు. తిరిగి 2023లో జూనియర్ ఆస్టిన్ ట్రూడో ఖలిస్థానీయుల తరపున వారికి మద్దతుగా మాట్లాడటం మానిపోయిన పుండును గాయపరిచినట్లే అవుతుంది. ఖలిస్థాన్ ఉగ్రవాది 2022లో రెడ్‌ఫోర్టు మీద వారి జెండా ఎగుర వేయడం, అనంతరం భారత్ మూడు వ్యవసాయ చట్టాల రద్దుకు జరిగిన ఉద్యమంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పరోక్షంగా మద్దతు నివ్వడం అలా చెదురు మదురు సంఘటనలకు ఖలిస్థాన్ సంస్థ మద్దతు ఉందని ఇంటెలిజెంట్ సంస్థలు ఆరోపణలు చేయడంతో ఇరుగుపొరుగు దేశాలు భారత విదేశాంగ విధానాన్ని తప్పుపడుతున్నాయా? అన్న సందేహం కలుగక మానదు. అదే విధంగా ప్రధాని మోడీ కొన్ని ఉగ్రవాద లేదా నియంతృత్వ దేశాలను సందర్శించడం కూడా భారత్‌పై ఉగ్రవాద నీలినీడలు కమ్మాయని చెప్పవచ్చును. ప్రధాని మోడీ తటస్థ విధానం పేరుతో ఇజ్రాయెల్ నియంతృత్వ ప్రధానిని మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పిలవగా హాజరుకావడంతో ఇజ్రాయెల్ దేశాన్ని ఐక్యరాజ్యసమితి 1990లో ఉగ్రవాద దేశంగా ప్రకటించిన దేశంతో స్నేహం కుదుర్చుకోవడాన్ని మధ్య ఆసియా ముస్లిం, అరబ్బు దేశాలు కూడా తప్పుపట్టాయి.అలాంటి టెర్రరిస్టు స్టేట్‌ను భారత్ గుర్తించి, సత్సంబంధాలు కొనసాగించడం ఎంత వరకు సబబు? అటు ఉగ్రవాద దేశంతో స్నేహం ఇటు దానికి వ్యతిరేకంగా పోరాడే దేశాలతో మైత్రి కొనసాగించడం వలన ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా సిరియా, ఈజిప్టు, లెబనాన్, ఇరాన్‌లు వ్యతిరేకంగా ఒకరి మీద ఒకరు కత్తికట్టి ఉన్నాయి. అది నిన్నమొన్న జరిగిన పాలస్తీనా మద్దతు ఉగ్రవాద సంస్థ 'హమాస్' ఇజ్రాయెల్‌పై దాడి చేసి 300 మందిని ఊచకోత కోయడం ప్రపంచదేశాలన్నింటిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ దాడులు సంఘర్షణలు నేటివికావు. గత నాలుగు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ వర్సెస్ అరబ్బు దేశాల మధ్య సంఘర్షణల ఫలితమే. ఇజ్రాయెల్ రెండువేలలో పాలస్తీనా అరబ్బుల దేశాన్ని ఆక్రమించుకొని కలిపేసుకుంది. ఆనాటి నుండి ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా బాహాటంగా విమర్శించడం జరుగుతుంది. మరోపక్క శ్రీలంక ఎల్.టి.టి.ఇ ఉగ్రవాదంతో పోరాటం జరపడం వలన ఆ ఎల్‌టిటిఇ భారత్‌ను వ్యతిరేకంగా చూడడం జరిగింది. భారత్,శ్రీలంకకు మద్దతు నిచ్చి ఎల్‌టిటిఇ ఉగ్రవాదులను మట్టుపెట్టించింది. అప్పటి నుండి శ్రీలంక భారత్ పట్ల వ్యతిరేకతతో చైనాతో జతకట్టింది. 2021-22లో శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం రాగా అంతకుముందు కొవిడ్-19తో ఒట్టిపోయిన దేశం శ్రీలంకకు ఆర్థికంగా భారత్ ఆదుకొంది. అయినా శ్రీలంకలో చైనాకు యుద్ధ స్థావరాలను ఏర్పర్చుకునేందుకు స్థలాన్ని కేటాయించింది. ఎందుకంటే అంతర్జాతీయంగా చైనా ఆదుకొంటున్నది. చివరకు భారత్ శ్రీలంకకు ఆహార కొనుగోలుకు ఇరవై మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందచేసింది. అదే రీతిలో మారిషస్‌ను కూడా భారత్ ఆదుకుంటున్నది. కాని 2023 జూన్‌లో జరిగిన ఎన్నికలలో చైనా మద్దతు దారుడు అధ్యక్షుడుగా గెలిచాడు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ఉగ్రవాద వ్యవస్థ ప్రభుత్వం కొనసాగుతుంది. దీనివలన భారత్ సరిహద్దు ఎన్‌డబ్ల్యుఎఫ్‌ఎ సురక్షితంగా లేదు.

మరోవైపు పాకిస్థాన్ ఇండియాపట్ల 1948 నుంచి శతృత్వం కలిగి భారత్‌ను ఒక భూతంగా చూపించి పశ్చిమ దేశాల నుండి సహాయం పొందుతుంది. అంతేకాదు హిందూముస్లిం బేధాలు సృష్టించి అన్ని విధాలుగా లబ్ధిపొందుతుంది. మరోవైపు చైనా ఇండియాకు 3,600 కి.మీ సరిహద్దు ఉంది. దాన్ని ఆక్రమించేందుకు చైనా 1962లో ఇండియాపై దండెత్తింది. శ్రీలంక, ఐక్యరాజ్యసమితిలో దౌత్యంతో ఇండో- చైనా బార్డర్‌గా మాక్‌మోహన్ లైను గీసింది. కాని రెండు దేశాలు ఆ సరిహద్దును స్థిరీకరణచేయలేకపోవడంతో తరచు ఇండియా చైనాల మధ్య 2009 తరువాత సరిహద్దు సమస్య తలెత్తింది. 2021-22లో ఘర్షణకు దారితీసి రెండు వైపుల ప్రాణనష్టం జరిగింది. చైనా అక్రమదాడులు వలన ప్రాణ, ధన నష్టం జరిగింది. ఇండియాపై పాక్ ఉగ్రవాదులు తరుచు కాశ్మీరులోని ఆక్రమిత కాశ్మీరులో చైనా, పాక్, అఫ్ఘాన్ ఉగ్రవాద దాడులకు నిలయమైంది. ఐక్యరాజ్యసమితి కూడా పాకిస్థాన్‌ను ఉగ్రవాద డెన్‌గా గుర్తించింది. పాక్‌లో అన్ని వ్యవస్థల దాడులకు మూలమైన ఉగ్రవాదులున్నారు. వారికి చైనా ఆర్థికంగా సహాయపడుతుంది.ఉగ్రవాదం నిరుద్యోగులకు ఒక వృత్తి. బతుకు తెరువు. ఉగ్రవాదం నిరుద్యోగ సమస్యకు ప్రత్యామ్నాయంగా మారింది. నిరుద్యోగులలో తెలివైన నాయకుడు ఒకర్ని ఎన్నుకొని ఆయన కింద నడుపుతుంటారు. ఉగ్రవాదులు ప్రభుత్వాలను నిలబెడతాయి, పడగొడలాయి.ఉగ్రవాదులకు ప్రభుత్వాలు ప్రాజెక్టులు కట్టబెట్టడం, నిర్మాణపు పనులు కాంట్రాక్టు ఇవ్వడం ద్వారా ఉగ్రవాదులను నిలబెట్టుకొంటాయి. ఉగ్రవాదం ప్రభుత్వనేతలను మార్చుతుంది. వారికి అంటే ఉగ్రవాదులకు అనుకూలమైన ప్రభుత్వాలను కొనసాగించడం వాటితో బేరసారాలు కుదుర్చుకొని ఉగ్రవాదులు పబ్బం గడుపుకుంటాయి. రౌడీలు మార్పు చెంది ఉగ్రవాదులుగా మారుతారు. ఆయా దేశాలపై పెత్తనం చెలాయిస్తారు. నాయకులను కిడ్నాప్ చేయడం, చంపేయడం, బాంబులు పెట్టడం వంటివి చేస్తాయి. వీరి ఉద్దేశ్యం సంపాదనే ముఖ్యం.గ్యాంగ్‌ను మెయింటేన్ చేస్తాయి.కనుక భారతదేశం వీరిని దృష్టిలో ఉంచుకొని నిరోధించుటకు ప్రత్యేక ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.వివిధ దేశాలతోను సమన్వయం చేస్తుంటారు. కనుక తృతీయ ప్రపంచ దేశాలు వీరిపట్ల జాగరుకతో వ్యవహరించి దౌత్యసంబంధాలను పటిష్టం చేసుకొని విదేశాంగ విధానం నడుపుతుంటాయి. అన్ని దేశాలు,వ్యవస్థలు, ఐక్యరాజ్యసమితి, జి-5, జి-20 లాంటి దేశాలు ఎన్నోవిధాలుగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ●

# ఇడి విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

## సమన్లు చట్టవిరుద్ధమంటూ లేఖ

## మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి పయనం




**న్యూఢిల్లీ, నవంబరు 2:** మద్యం కుంభకోణం కేసులో తనకు జారీచేసిన సమన్లు వాపస్ తీసుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇడికి లేఖ రాశారు. అవి పూర్తిగా రాజకీయ కక్షతో జారీ చేసినవని అభివర్ణించారు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం గురువారం నవంబరు 2న ఆయన ఇడి కార్యాలయంలో హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయనకు సమన్లు జారీచేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇడి కార్యాలయం సమీపంలో ఆప్ కార్యకర్తలు గుమిగూడకుండా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. తుగ్లక్ రోడ్డులోని ఇడి కార్యాలయం వద్ద పోలీసు యంత్రాంగం పలు వరుసల్లో బారికేడ్లను ఏర్పాటు చేసింది. భారీ సంఖ్యలో పోలీసులు, పారా మిలిటరీ బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. అలాగే డిడియు మార్గ్‌లోని బిజెపి కార్యాలయం వద్ద, ఐటిఒ ప్రాంతంలోని ఆప్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దాంతో ఇండియా గేట్, వికాస్ మార్గ్, ఐటిఒ ప్రాంతంలో కొద్దిమేర ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. కేజ్రీవాల్ రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించేందుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలియడంతో అక్కడ భద్రతను పెంచారు. ఇడి సమన్లపై తాజాగా కేజ్రీవాల్ స్పందిస్తూ, 'ఆ సమన్లు చట్టవిరుద్ధమైనవి. రాజకీయ ప్రేరేపితమైనవి. బిజెపి సూచన మేరకే వాటిని పంపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నన్ను దూరం చేసేందుకు వీటిని జారీచేశారు. తక్షణమే సమన్లను ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేశారు. అలాగే గురువారం ఇడి ఎదుట హాజరుకాకూడదని నిర్ణయించుకున్న ఆయన, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్‌మాన్‌తో కలిసి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అన్ని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దాంతో ఇడి ఆయనకు కొత్త తేదీతో మరోసారి సమన్లు జారీచేసే అవకాశం ఉంది. ఈ సమన్ల నేపథ్యంలో ఇదివరకు ఆప్ నేతలు కేజ్రీవాల్ అరెస్టుపై అనుమానం వ్యక్తం చేశారు. 'నవంబరు 2న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే అవకాశమున్నట్లు సమాచారం అందింది. ఒకవేళ ఆయన అరెస్టయితే అవినీతి ఆరోపణలపై మాత్రం కాదు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని! ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఆమ్ ఆద్మీ పార్టీ రెండుసార్లు ఓడించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆప్ చేతిలో ఆ పార్టీ ఓటమిపాలైంది. కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని మోదీ భయపడుతున్నారు. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను ఓడించలేమని బిజెపికి అర్థమైంది. అందుకే ఇలా తప్పుడు కేసులు పెడుతోంది' అని ఢిల్లీ మంత్రి అతిషీ విమర్శించిన విషయం విదితమే.

# వచ్చే ఫిబ్రవరి11న పాక్ సార్వత్రిక ఎన్నికలు

**ఇస్లామాబాద్,నవంబర్ 2 :** పాకిస్థాన్ అసెంబ్లీ రద్దూ నెలలు గడుస్తున్నా ఆ దేశం లో ఎన్నికలు నిర్వహించడ లేదు. పలువురు సుప్రీం కోర్టునాశ్రయించారు. సార్వత్రిక ఎన్నికల నిరవహణ తేదీని పాకిస్తాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) వెల్లడించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తామని ప్రకటన జారీ చేసింది.సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశంలోని సుప్రీం కోర్టులో పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో గురువారం ఈసీపీ తరఫు న్యాయవాది ఎన్నికల నిర్వ్వహణ తేదీనికోర్టుకు తెలిపారని జియో న్యూస్ పేర్కొంది. వచ్చే ఏడాది జనవరి29 నాటికి నియోజకవర్గాల ఏర్పాటు అంశం ఒకొలిక్కివస్తుందని,ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగం అవుతుందని ఎన్నికలు సంఘం తరఫున న్యాయవాది సజీల్ స్వాతి తెలిపారు. జాతీయ అసెంబ్లీ, ప్రావిన్షియల్ లెజిస్లేచర్‌ను రద్దే చేసిన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ న్యాయస్థానంలో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ తీరును, ఈసీ న్యాయవాది కోర్టు దృష్టికితీసుకెళ్లారు. నవంబర్30నాటికి నియోజక వర్గాల పునర్విజన పూర్తవుతుందని చెప్పారు. పాక్‌లో 2022 ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో ఇమ్రాన్ ప్రభుత్వం రద్దయినప్పటి నుంచి దేశంలో అనిశ్చిత కొనసాగుతోంది. ఆ తరువాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నవాజ్ షరీఫ్ ఈ ఏడాది ఆగస్టు 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో సింధ్, బలూచిస్తాన్ అసెంబ్లీలు కూడా ముందస్తుగానే రద్దయిపోయాయి. నిబంధన ప్రకారం 90రోజుల్లో ఎన్నికలునిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. అసెంబ్లీలను రద్దు చేయడానికి ముందే కౌన్సిల్ ఆఫ్ కామన్ ఇంట్రస్ట్ (సీసీఐ) 7వ జనాభా, గృహ గణను ఆమోదం తెలిపింది. దాంతో ఈసీపీ నిబంధన ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దాంతో జనాభా లెక్కలు,నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ఈసీపీ నిశ్చియించుకుంది.

# లంచం తీసుకున్న ఇడి అధికారులు

## అరెస్టు చేసిన ఎసిబి

**జైపూర్, నవంబర్ 2 :** లంచం తీసుకున్న ఆరోపణలపై ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ అయ్యారు. ఒక కేసు ఆపేందుకు డబ్బులు డిమాండ్ చేసిన ఈడీ అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజస్థాన్‌లో ఈ సంఘన జరిగింది.చిట్ ఫండ్ వ్యవహారంలో కేసు నమోదు చేయకఉండా ఉండేందుకు ఈడీ అధికారులైన నావల్ కిషోర్ మీనా, బాబూలాల్ మీనా రూ.15 లక్షలు అడిగారు. ఈడీ ఇన్‌స్పెక్టర్లు ఒక మధ్యవర్తి వ్యక్తిని నుంచి ఆ డబ్బు తీసుకుంటుండగా రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ట్రాప్ చేసి అరెస్ట్‌చేసింది. ఆ ఇద్దరు ఈడీ అధికారుల నివాసాల్లో సోదాలు చేస్తున్నట్లుఏసీబీ అధికారులు తెలిపారు.కాగా, కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే విదేశీ మారకద్రవ్య నిబంధనలు ఉల్లంఘించిన కేసులో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్‌ను అక్టోబర్ 30న ఈడీ తొమ్మిది గంటల పాటు ప్రశ్నించింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన కుమారుడ్ని ఈడీ ప్రశ్నించడం రాజకీయ ప్రతీకారచర్య అని అశోక్ గెహ్లాట్ విమర్శించారు.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థల దుర్వినియోగం చేస్తుందని ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్,ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) ఆరోపించాయి. కాగా, ఆప్‌నేత , ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే.

# గవర్నర్‌పై 'సుప్రీం'కు కేరళ ప్రభుత్వం

# పెండింగ్ బిల్లుల వివాదం

**తిరువనంతపురం,నవంబర్ 2 :** కేరళ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులు ఏళ్లగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



బిల్లులను సకాలంలో క్లియర్ చేసేలా గవర్నర్ ఆరిఫ్‌ను ఆదేశించాలని కోరింది. సిఎం పినరయి విజయన్ ప్రభుత్వం ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం గురువారం పిటిషన్ దాఖలు చేసింది. కాగా, అసెంబ్లీ ఆమోదించి పంపిన ఎనిమిది బిల్లుల్లో మూడు బిల్లులు రెండేళ్లకు పైగా,మరో మూడు బిల్లులు ఏడాదికి పైగా గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రజా ప్రయోజాల కోసం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా శాసనసభలో ఆమోదించి పంపిన ఈ బిల్లులను గవర్నర్ తన రాజ్యాంగ అధికారాలు, విధులను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆ పిటిషన్‌లో ఆరోపించింది. మరోవైపు బిల్లులపై గవర్నర్ నిష్క్రియాత్మక చర్యల ఏకపక్షం , చట్ట విరుద్ధం, రాజ్యాంగ బాధ్యత నుంచి తప్పుకోవంతో సమానమని కేరళ ప్రభుత్వం వాదించింది. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఎమిది బిల్లులు ఆమోదించేలా ఆఉత్తర్వులు జారీచేయాలని సుప్రీం కోర్టును అభ్యర్థించింది. గవర్నర్ ఆరిఫ్‌ను యూనివర్సిటీ ఛాన్సలర్ నుంచి ప్రభుత్వంతొలగించిన బిల్లుకూడ ఆ ఈపెండింగ్‌లో ఉంది.

# టపాకాయలు కాల్చేందుకు.. రెండుగంటలే!

**చెన్నై,నవంబర్ 2 :** దీపావళి రోజున కేవలం రెండు గంటల పాటు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్వర్వులు జారీ చేసింది. ఉత్తరాది రాష్ట్రాలలో బాణసంచాలకు నిషేధం ఉన్న నేపథనయంలో ఈ ఏడాది శివకాశిలోని పరిశ్రమలకురూ.700 కోట్ల మేరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. వెలుగులు చిమ్మే దీపావళి పండుగ అంటే అందరికీ ఇష్టం. బాణసంచా పేల్చడం అంటే, మరెంతో ఆనందం. దీపావళిని పురస్కరించుకుని రాష్ట్రంలోని విరుదునగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బాణసంచాలు మార్కెట్లో వస్తోంది. ఇక టపాకాయల తయారీకి పేరుగాంచిన విరుద్‌నగర్ జిల్లాలోని శివకాశిలో ప్రస్తుతం నిరాశజన వాతావరణం నెలకొంది. అయితే గత కొన్నేళ్లుగా ఇక్కడి ఉత్పత్తి దారులకు షాకులమీదు షాకులు తప్పడం లేదు. ఇక కోర్టులు ఇచ్చిన కొత్త నిబంధనలు, పలు రాష్ట్రాల్లో బాణసంచాలకు నిషేధం వెరసి వ్యాపారులు ఏటా నష్టాలను ఎదుర్కొంటున్నారు. గత ఏడాది వెయ్యి కోట్ల స్టాక్ శివకాశికేపరిమితమైంది. ఈ ఏడాది 50శాతం మేరకు ఉత్పత్తిని తగ్గించినా, రూ.700 కోట్ల నష్టాన్ని తాము ఎదుర్కొనక తప్పదని పరిశ్రమల యాజమన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఈ ఏడాది కూడా దీపావళి సందర్భంగా పర్యావరణానికిఆటకం కలిగించకుండా ఉండే బాణాసంచాలేపేల్చాలని ఉదయం 6 నుంచి 7వరకు, రాత్రి 7నుంచి8గంటల రకు రెండు గంటల సమయాన్ని కేటాయిసూనత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామన్న హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇక పండుగకు పది రోజుల సమయం ఉండడంతో ఆయా ప్రాంతాలో బాణా సంచాల విక్రమయాల దుకాణాల ఏర్పాట్లు వేగవంతం అయ్యాయి.

# కాంగ్రెస్ పార్టీపై నితీశ్ కుమార్ తీవ్ర విమర్శలు



**పాట్నా,నవంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తప్పుప్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపైనే కాంగ్రెస్ పార్టీ తన దృష్టిని కేంద్రీ కరించిందని, ఇండి యా కూటమి గురించి ఆ పార్టీ పట్టించు కోవడం లేదని సీఎం నితీశ్‌కుమార్ ఆరోపించారు.బీజేపీ సర్కార్‌పై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కూటమిలో జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్‌కూడా ఉన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ తన దృష్టిని కేంద్రీకరించిందని, ఇండియా కూటమి గురించి పార్టీ పట్టించుకోవడంలేదని సీంఎ నితీశ్ కుమార్ ఆరోపించారు. పాట్నాలో సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బీజేపీ హటావో, దేశ్ బజావో ర్యాలీని ఉద్దేశిస్తూ సీఎం నితీశ్ కుమార్ మాట్లాడారు. బీజేపీని ఎదుర్కొనేందుకు కూటమిని ఏర్పాటు చేసింది నిజమే కానీ, ఆ దిశగా మాత్రం కాంగ్రెస్‌పార్టీ పని చేయడం లేదన్నారు. ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపైనే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఆసక్తి చూపుతోందన్నారు.

# ప్రమాదకర స్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## 616 పాయింట్లకు చేరిన గాలి నాణ్యతా సూచి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధానిలో కాలుష్యం ఆందోళకర స్థాయికి చేరింది. ఢిల్లీలోని ముంద్కా ప్రాంతంలో గురువారం గాలినాణ్యతా ప్రమాణాలు తీవ్రస్థాయికి చేరాయి. నాణ్యతా ప్రమాణాల సూచీలో అత్యధికంగా 616 పాంయింట్లకు పడిపోయిందని అధికారులు తెలిపారు. గత ఐదు రోజులుగా ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. బుధవారం ఉష్ణోగ్రత అత్యధికంగా 32.7 డిగ్రీలుగా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఢిల్లీ మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ రాత్రి 7 గంటలకు 357 వద్ద నమోదైంది. దీంతో ఢిల్లీలో వాయు నాణ్యతను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# యుద్ధంలో వెనక్కి తగ్గం

## ఇజ్రాయెల్‌పై ఇంకా ఇంకా దాడులు :హమాస్

**జెరూసలేం, నవంబరు 2:** యుద్ధం విషయంలో తాము వెనక్కి తగ్గేదే లేదని హమాస్ తెగేసి చెప్పింది. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ దాడులు చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్‌పై గత నెల7న హమాస్ ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఇక అప్పటి నుంచి రెండు దేశాల మధ్య యుద్ధం ఉధృతంగా సాగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీగా, ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇక హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్.. గాజా స్ట్రిప్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. భూతల, వాయు, జల మార్గాల్లో హమాస్ స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేస్తోంది. ఈ క్రమంలో హమాస్‌తో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తేల్చి చెప్పారు. మరోవైపు యుద్ధం విషయంలో హమాస్ సైతం అదే పదం పాడుతోంది. ఇజ్రాయెల్‌పై తమ దాడుల్ని సమర్థించుకుంటోంది. ఈ క్రమంలోనే హమాస్ ప్రతినిధి ఘాజీ హమాద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ ఇలాంటి దాడులే చేస్తామంటూ ఆయన తేల్చి చెప్పారు. గత నెల 24న ఆయన లెబనాన్ టీవీ చానెల్‌కు ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను సదరు ఛానెల్ తాజాగా బయటపెట్టింది. ఆ ఇంటర్వ్యూలో ఘాజీ హమాద్ మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్‌పై దాడి చేసినందుకు మేం సిగ్గు పడట్లేదు. ఇజ్రాయెల్‌కు గుణపాఠం నేర్పాలనుకున్నాం కాబట్టే దాడులు చేశాం. మళ్లీ మళ్లీ చేస్తూనే ఉంటాం. ఆ దేశాన్ని సమూలంగా నాశనం చేసేవరకూ దాడులు ఆపే ప్రసక్తే లేదు. పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటాం. అప్పటివరకూ పోరాడుతూనే ఉంటాం' అని ఆయన వ్యాఖ్యానించారు. అసలు ఇజ్రాయెల్ ఉనికే అనైతికమని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ కారణంగా ఇంత హింస జరుగుతోందని.. రక్తం పారుతోందని, ఎంతో మంది కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. 'ఇజ్రాయెల్ ఆక్రమణలకు మేం బాధితులుగా మారిపోయాం. కాబట్టి, మమ్మల్ని నిందించ కూడదు. ప్రస్తుతం ఇజ్రాయెల్‌పై జరిపి దాడి (ఆల్ అక్సా ఫ్లడ్) ప్రారంభం మాత్రమే. ఇకపైనా దాడులు కొనసాగిస్తాం. రెండు, మూడు, నాలుగు.. ఇలా దాడులు కొనసాగుతూనే ఉంటాయి' అని ఆయన స్పష్టం చేశారు. అయితే, గత నెల 7న ఇజ్రాయెల్‌లోకి జొరబడి హమాస్ మిలిటెంట్లు జరిపిన దారుణ ఊచకోతపై, సామాన్యుల మరణాలపై స్పందించాలని టివి యాంకర్ పదేపదే ప్రశ్చించగా.. ఘాజీ హమాద్ ఇంటర్వ్యూ మధ్యలోనే లేచివెళ్లిపోయారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.



### 70 మంది ఐక్యరాజ్యసమితి సహాయక సిబ్బంది మృతి

ఇజ్రాయెల్ ప్రతిదాడులతో గాజా నగరంలో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులుగా శరణార్థి శిబిరాలపై కూడా దాడులు జరగడంతో గాజాలో సురక్షిత ప్రాంతమనేదే కరువైందని ఐక్యరాజ్యసమితి సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో అక్టోబరు 7 హమాస్ దాడుల అనంతరం నెలకొన్నప్పటి పరిస్థితుల నాటి నుంచి సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారిలో 70 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ) తెలిపింది. గురువారం యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారిని తొలిసారి గాజాలో సహాయక చర్యలో పాల్గొంటున్న



సిబ్బందిని పరామర్శించారు.'మానవతా చర్యల్లో ఇలాంటి కఠిన పరిస్థితులను ఇప్పటి వరకు చూడలేదు. మా సిబ్బందిలో చాలా మంది విడిపోయారు. వారిలో కొంతమంది ఆచూకీ గల్లంతైంది. కానీ మా సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించేందుకు నిరంతరం పనిచేస్తున్నారు. గాజాలోని ప్రజలకు మద్దతుగా మా సహాయక చర్యలు కొనసాగుతాయి' అని లజారిని తెలిపారు. 'మా సిబ్బందిలో కొందరు సహాయక చర్యల్లో పాల్గొంటూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం, సిబ్బందిలో ఒకరు ఇంట్లో ఉన్న సమయంలో దాడి జరగడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. తన కారుపై యూఎన్ అనే అక్షరాలు రాసి ఉన్నప్పటికీ, భార్య, ఎనిమిది మంది పిల్లలతో ఇంట్లో ఉండగా బాంబు దాడి జరిగింది. గాజాలో సురక్షిత ప్రాంతమనేది లేదనేందుకు ఇదే ఉదాహరణ' అంటూ యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమ్యూనికేషన్ డైరెక్టర్ జులియట్ తౌమా తెలిపారు. మరోవైపు హమాస్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 17 మంది సైనికులు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. గాజాపై దాడులకు ఆ దేశానికి గుణపాఠం నేర్పుతామని హమాస్ రాజకీయ అధికార ప్రతినిధి ఘాజీ హమాద్ హెచ్చరించారు.

### ఇజ్రాయెల్‌కు చమురు, ఆహార ఎగుమతుల్ని ఆపేయాలి: ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు

హమాస్‌ను సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో గాజాలో ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడుల్ని ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్ని ఆపేయాల్సిందిగా ఆ ముస్లిం దేశం ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేస్తూ వస్తోంది. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని పరోక్ష హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఇజ్రాయెల్‌కి వ్యతిరేకంగా ఇరాన్ గళమెత్తింది. పాలస్తీనియులపై అన్యాయంగా పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని, ఆ దేశానికి నిత్యావసర ఎగుమతుల్ని నిలిపివేయాలని ముస్లిం దేశాలకు (ఓఐసి – ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్) ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేని పిలుపునిచ్చారు.'గాజాలో జరుగుతున్న బాంబు దాడులు తక్షణమే ఆపేయాలి. ఇందుకోసం ఇజ్రాయెల్‌పై ఇత్తిడి తెచ్చేలా ముస్లిం దేశాలన్ని చమురు, ఆహార ఎగుమతుల్ని నిలిపివేయాలి' అని ఖమేని ఒక ప్రసంగంలో పేర్కొన్నట్లు ఓ మీడియా సంస్థ పేర్కొంది. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ అభ్యర్థనలు చాలా చేసింది. ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని, ఆ దేశంతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలని కోరుతోంది. కొన్ని దేశాలు ఇరాన్ మాటకు కట్టుబడి ఉంటే, మరికొన్ని మాత్రం ఇప్పటికీ తమ వైఖరి వెల్లడించకుండా మౌనం పాటిస్తున్నాయి. మరోవైపు.. హమాస్‌తో హిజ్బుల్లాకు ఇరాన్ రహస్యంగా నిధులతో పాటు ఆయుధాల సహకారం అందిస్తోందని ఇరాన్‌పై విమర్శలు ఉన్నాయి.

# కాంగ్రెస్, అభివృద్ధి ఒకే దగ్గర మనుగడ సాగించలేవ్

## చత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబర్ 2:** కాంగ్రెస్, అభివృద్ధి ఈ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎద్దేవా చేశారు. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంకెర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఆయన భూపేష్ బఘేల్ పాలనలో రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసిన వారిని విడిచి పెట్టేది లేదన్నారు.



కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు కష్టపడుతు న్నారన్నారు. ఓబిసి వర్గానికి చెందిన తనను 2014 ఎన్నిలకు ముందు కాంగ్రెసన దూషించే దన్నారు. కుటుంబ పాలన, బంధుప్రీతి, అవినీతి అనేవి కాంగ్రెస్ విధానాలు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చత్తీస్‌గఢ్ యువతను కాంగ్రెస్ మోసం చేసింది. అయిదేళ్ల పానలో రాష్ట్రంలో కేవలం ఆ పార్టీ నేతల పిల్లలు, బంధువులే ప్రయోజనం పొందారు. పేదలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు. కాంగ్రెస్ ఉన్నచోట అభివృద్ధి ఉం డదు. ఆ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవు. దేశాభివృద్ధికి చత్తీస్ గఢ్ వేగంగా అభివృద్ధి చెందడం ఎంతో అవసరం అని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో అవినీతిలో కాంగ్రెస్ రికార్డు సృష్టిస్తోందన్నారు. చత్తీస్ గఢ్‌ను దేశంలో అగ్రరాష్ట్రాల జాబి తాలో చేర్చడమే బిజెపి లక్ష్యమని పేదలు, గిరిజనులు, వెనుకబడిన వారి శ్రేయస్సు కోసం పనిచేస్తామని నరేంద్రమోడీ అక్కడి ఓటర్లకు హామీ ఇచ్చారు. చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దఫాల్లో జరగ నున్నాయి. తొలివిడతలో 20 అసెంబ్లీ స్థానాలకు, నవంబర్ 7న పోలింగ్ జరగనుండగా, రెండో విడతలో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది.

# ఇండోనేసియాలో భూకంపం

**జకార్తా, నవంబరు 2:** ఇండోనేషియాలోని తైమూర్‌లో భారీ భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుజామున 2.34 గంటలకు తైమూర్ దీవులకు సమీపంలోని కుపాంగ్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 6.1గా నమోదైందని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమనుసా టెంగారా ప్రావిన్స్ రాజధాని కుపాంగ్‌కు 21 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది. ఈ భూకంపం వల్ల సునామీ వచ్చే ముప్పు లేదని ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ పేర్కొంది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.

# ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణకు విరామం ఇవ్వాలి: బైడెన్


**వాషింగ్‌టన్,నవంబర్ 2 :** ఇజ్రాయెల్– హమాస్ మధ్య భీకరంగా పోరుసాగుతోంది. దాంతో గాజాలో భారీగా ప్రాణ నష్టం సంభవిస్తోంది. గాజా నగరంపై ఇజ్రాయెల్ దాడుల్ని కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఈ సమయంలో ఇజ్రాయెల్ –హమాస్ ఘర్షణకు స్వల్ప విరామం ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ సూచించారు.మిన్నియా పొలిస్‌లో నిధుల సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. అక్కడ ఓవ్యక్తి మీరు ఇప్పుడే కాల్పుల విరమణకు పిలుపునివ్వాల్లి అని అధ్యక్షుడిని ఉద్దేశించి బిగ్గరగా కేకలు వేశారు. దానిని బైడెన్ బదులిచ్చారు. విరామం అవసమని భావిస్తున్నాను. బంధీలను బయటకు తీసుకు రావడానకి సమయం ఇవ్వాలి. అని అన్నారు. ఈ క్రమంలో ఆయన బందీలు అనికాకుండా ఖైదీలు అనే పదం వాడారు. దీనిపై తర్వాత శ్వేత సౌధం స్పష్టత ఇచ్చింది. ఆయన మాట్లాడింది బందీల గురించి అని తెలిపింది. అక్టోబర్7వ తేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన ఉగ్రదాడిలో 1400 మంది మృతి చెందగా.. 200 మందికి పైగా బందీలుగా మారారు. గాజాలో ఉన్నవారిని చర్చల ద్వారా విడిపించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌ను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో భీకర వైమానిక దాడులు చేస్తోంది. కొద్ది రోజుల క్రితం భూతల దాడుల్నికూడా ప్రారంభించింది. ఈ క్రమంలో గాజా నగరంలోని జబాలియా శరణార్థి శిబిరం ఉన్న అపార్టుమెంట్‌పై బుధవారం ఇజ్రాయెల్ దాడి చేసింది. శిబిరంపై వరుస దాడులతో చాలా మంది మరణించి ఉంటారని ఆందోళన



వ్యక్తమవుతోంది. శిథిలాల కింద అనేకమంది చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. ఈ దాడిలో195 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని హమాస్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ రక్షణ (ఐడిఎఫ్) ప్రతినిధి రీర్ అడ్మిరల్ డానియల్ మాట్లాడుతూ.. ముందస్తు ప్రణాళిక, కచ్చితమైన నిఘా సమాచారం, సంయుక్తంగా జరుపుతోన్న దాడులతో మా దళాలు హమాస్ ఫ్రంట్‌లైన్‌ను ధ్వసంం చేశాయి. అని తెలిపారు. గాజా నగరంప జరుపుతోన్న దాడుల్ని బాధకమై భారీ మూల్యం అని ఐడీఫ్‌చీఫ్ ఆఫ్ స్టాఫ్ అంగీకరించారు. కానీ అది అవమసమని సమర్థించుకున్నారు. మేం యుద్ధం మధ్యలో ఉన్నాం ఇది సుదీర్ఘమైన పోరాటం. చివరివరకు ఇది కొనసాగుతోంది అని వెల్లడించారు.

# కేరళ పేలుళ్లపై వ్యాఖ్యలు.. కేంద్ర మంత్రిపై మరో కేసు నమోదు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** కేంద్ర ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై మరో కేసు నమోదైంది. కేరళలో ఇటీవల జరిగిన వరుస పేలుళ్ల ఘటనలో వివిధ మతాల మధ్య విద్వేషాన్ని పెంపొందించే విధంగా వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆయనపై కేరళ పోలీసులు రెండు రోజుల కిందట ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. అదే అంశంలో తాజాగా మరో కేసు నమోదు చేశారు. సోషల్‌మీడియా ద్వారా వివిధ వర్గాల మధ్యశత్రుత్వాన్ని పెంపొందించేలా ఆయన వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై తాజాగా రెండో కేసు నమోదైంది. కెపిసిసి డిజిటల్ మీడియా కన్వీనర్ పి సారిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకులం సెంట్రల్ పోలీసులు ఇదే ఘటనపై కేంద్ర



మంత్రిపై రెండో కేసు నమోదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లా కలమస్సేరిలోని జెహోవా విట్‌నెసెస్ అనే క్రైస్తవ మత గ్రూపు ప్రజలు సమావేశమైన జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో వరుస బాంబుపేలుళ్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. కన్వెన్షన్ హాలులో ప్రార్థనలు ప్రారంభమైన తర్వాత నిమిషాల వ్యవధిలో మూడుసార్లు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా 51 మంది గాయపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో సంఘవిద్రోహ శక్తులు రెచ్చిపోతుంటే విజయన్ సర్కార్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. మరోవైపు బాంబుపేలుళ్ల కేసులో నిందితుడు కీలక విషయాలు వెల్లడించాడు. ఇంటర్నెట్‌లో చూసి బాంబుల తయారీనేర్చుకున్నట్లు తెలిపాడు. ఈ బాంబుల తయారీకి కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే వెచ్చించానన్నాడు.

# కేరళ సిఎం విజయన్‌కు బెదరింపు ఫోన్ కాల్

**తిరువనంతపురం, నవంబరు 2:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిఎం విజయన్‌కు చంపేస్తామని బుధవారం సాయంత్రం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేశాడు. దీనిపై పోలీసపులు విచారణ చేపట్టారు. మరోవైపు ఈ ఫోన్ చేసింది మైనర్ బాలుడని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. పోలీసులు మాత్రం ఈ ఫోన్ కాల్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం కేరళలోని కలమస్సేరిలో ఓ ప్రార్థనా సమావేశంలో వరుస బాంబు పేలుళ్ల చోటు చేసుకున్న సంగతి విదితమే. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, 52 మంది గాయపడ్డారు. బాంబు పేలుళ్లకు తానే బాధ్యుడినని పేర్కొంటూ త్రిశూర్‌కు చెందిన డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

ఈ క్రమంలో సిఎంకు బెదిరింపులు రావడంతో పోలీసుశాఖ ఉలిక్కిపడింది. గతంలో కూడా పలుమార్లు విజయన్‌కు చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి.

# ఫిష్ మార్కెట్ భవంతి కళ్యాణ మండపం గా మార్చేందుకు కృషి

## ఆధునికరించేందుకు రూ 50 లక్షలు - రాజ్యసభ సభ్యులు మోపిదేవి

నరసాపురం ప్రభాతవార్త :ఫిష్ మార్కెట్ పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఫిష్ మార్కెట్ ను ఫిషర్ మెన్ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దుతాం.లిప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అధునాతన ఫిష్ మార్కెట్ ను ఫిషర్ మెన్ కళ్యాణ మండపంగా తీర్చి దిద్దుతా మని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నర్సాపురం పట్టణం 12,వ వార్డులో మత్స్యకారుల వ్యాపారాభివృద్ధికి ఉపయోగపడేలా 15ఏళ్ల క్రితం రూ 90 లక్షలతో నిర్మించిన అధునాతన ఫిష్ మార్కెట్ ను పరిశీలించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మత్స్య కార సంఘం పెద్దల తో కలసి గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరిశీలించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఫిష్ మార్కెట్ నిరూపయోగంగా ఉండటంతో ఫిషర్ మెన్ కమ్యూనిటీ కి కళ్యాణ మండపం నకు కేటాయించాలని మత్స్య కార సంఘం పెద్దలు కోరడంపై రాజ్యసభ సభ్యులు వెంకటరమణ కు ప్రసాదరాజు వివరించారు. నిరూపయోగంగా ఉన్న భవనం ను కళ్యాణ మండపం గా తీర్చి దిద్దడం అభినంద నీయం అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ కొనియాడారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వెంకటరమణ కు ఫిష్ మార్కెట్ భవనం ప్రాంతం ను ఫిషర్ మెన్ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి అయ్యే ఖర్చులో తన వొంతు గా రూ: 50 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేస్తానని ప్రసాదరాజు కు తెలిపారు. ఇది శుభ పరిణామమని, ఫిషర్ మెన్ కమ్యూనిటీ కి ప్రసాదరాజు పెద్ద పీట వేయడమే గాకుండా అన్ని విధాలుగా అండగా ఉండటం విశేషం అన్నారు. ప్రసాదరాజు కోరిక తో పాటు ఫిషర్ మెన్ సామాజిక వర్గానికి నా వంతు సహాయ సహకారం అందించాలనే లక్ష్యం తో కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి నేను భాగస్వామి కావడం ఆనందం గా ఉందన్నారు. అలాగే ఫిషర్ మెన్ పెద్దల విరాళం, మరికొన్ని నిధులు రూ: కోటి రూపాయలు తో ఫిషర్ మెన్ కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తీసుకొస్తానని ప్రసాదరాజు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో బలమైన సామాజిక వర్గం మత్స్యకారుల కళ్యాణ మండపంను అత్యాధునిక వసతులతో ఎక్కడ లేనివిధంగా నిర్మించాలన్నదే తన ధ్యేయం అని ప్రసాదరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకట్ రమణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, జడ్పిటిసి సభ్యులు తిరుమని బాబ్జి,మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బి. పూర్ణచంద్రరావు, బర్రె శంకర్, , బర్రె జయరాజు,మల్లాడి బుజ్జి,కర్రీ ఏసు బాబు,గాడి నెహ్రూ, పిన్నమరాజు పృధ్వి రాజు, పొన్నమండ నాగేశ్వరరావు, మత్స్యకార సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి : ఆళ్ల నాని

**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. 119వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం స్థానిక 11 డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అర్హత కలిగి పథకాలు అందని వారికి సదరు సమస్యలు సరిచేసి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. కార్పొరేటర్ కోయ జయగంగ సత్తిబాబు, మేయర్ షేక్ నూర్జహాన్, ఏఎంసి చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కో-ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, పలువురు కార్పొరేటర్లు, కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.



# మనబడి నాడు -నేడు పనులు పూర్తికావాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం నవంబరు 2 ప్రభాతవార్త : మనబడి నాడు - నేడు మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం భీమవరం మండలం చినఅమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు-నేడు పనులు జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో మంజూరు అయిన పనులు వివరాలను జిల్లా కలెక్టరు జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాడు నేడు పనులపై జిల్లా కలెక్టరు సంభందిత అధికారులతో సమీక్షించారు. మండలంలో మిగిలిన గ్రామాల పాఠశాలల ప్రగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేసి, విద్యా బోధనకు ఏ ఇబ్బందులు లేకుండా చెయ్యాలని ఆమె అన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లును పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, తహాశీల్దారు వై .రవికుమార్, యంపిడి వో వెంకటలక్ష్మి, నాడు నేడు పనుల ఇంజనీరింగు శాఖ డిఇ వెంకటేశ్వర్లు ఏఈ యం రమేష్, యంఈఓ వి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సాయిబాబా వారి ఆలయం లో ప్రత్యేక పూజలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ కర్త బోళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయం ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు.భక్తులు అభిషేకాల్లో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

# ఆచూకీలేని బ్యాంకు దోపిడీ దొంగ

## బ్యాంకును పరిశీలించిన ఎస్పీ రవి ప్రకాష్



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజాజ్ బ్రాంచ్ లో మంగళవారం బుధవారం మధ్యాహ్నం జరిగిన దోపిడీ తెలిసిందే. క్యాషియర్ రూమ్ లో చొరబడి దర్జాగా కూర్చుని సమయం చిక్కినప్పుడు కత్తితో బెదిరించి టేబుల్ పై ఉన్న ఏడున్నర లక్షలు కాజేసిన విషయం తెలిసిందే. అయితే బ్యాంకు లోనే రెండు చోట్ల 500 రూపాయల నోట్ల కట్టలు రెండు పడిపోవడంతో దొంగకు చిక్కింది ఆరున్నర లక్షలే. సంఘటన జరిగిన వెంటనే డిఎస్పి మనోహరాచారి సానిక పోలీస్ అధికారులు బ్యాంకుకు వెళ్లి అన్ని పరిశీలించారు. గురువారం ఎస్పీ రవి ప్రకాష్ బ్యాంకులో జరిగిన సంఘటనపై సిబ్బందిని ఆరా తీశారు. అగంతకుడు టోపీ పెట్టుకుని మాస్క్ ధరించడంతో అతని యొక్క రూపం సరిగా సి సి కెమెరాల తెలియడం లేదు. ఆ వ్యక్తి ఎవరు అతను ఒక్కడేనా వెనక ఎవరైనా ముఠా ఉందా తదితర అంశాలు పోలీసులు పరిశీలిస్తున్నారు.



# భీమవరం బాలోత్సవం వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ

భీమవరం నవంబర్ 2 ప్రభాతవార్త : బాలల్లో సృజనాత్మకత పెంపొందించాలని నైతిక విలువలు పెంపొందించాలని, పోటీతత్వం నేర్పాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తమ పిల్లల పట్ల ఈ విషయాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే భీమవరం బాలోత్సవం వేడుకల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ప్రఖ్యాత చిత్రకారుడు అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, ఇందుకూరి ప్రసాదరాజు, కంతేటి వెంకటరాజు, వెంకటపతిరాజు మాట్లాడుతూ ఈనెల 5న భీమవరం చింతలపాటి బాపిరాజు హైస్కూల్లో భీమవరం బాలోత్సవం పిల్లల సంబరాల పేరిట అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలను ఈనెల 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహిస్తున్నామని, 3 విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. సబ్ జూనియర్స్ (ప్రకృతి దృశ్యం), జూనియర్స్ ( మన పండుగలు) సినియర్స్ (పర్యావరణ పరిరక్షణకై మన బాధ్యత) విభాగాల్లో పోటీలు జరుగుతాయని, ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అందరూ పాల్గొనవచ్చునని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.



# దీపావళి మందుగుండు సామాగ్రి విక్రయంలో నిబంధనలు పాటించడం తప్పనిసరి : ఆర్డీవో



**ప్రభాతవార్త-ఏలూరు :** దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్డీఓ ఎన్ ఎస్.కె.ఖాజావలి అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఖాజావలి మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలదారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. దీపావళి మందు తయారీ కేంద్రంను నిడమర్రు నందు మాత్రమే అనుమతించడం జరిగిందన్నారు. మందు గుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాల చుట్టుప్రక్కల 9 మీటర్ల బహిరంగ ప్రదేశం ఉండాలని, నివాస ప్రాంతాలకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఉండాలన్నారు. సదరు భవనం యొక్క షెడ్ కనీసం 2 గంటలపాటు అగ్నిని తట్టుకునే విధంగా ఉండాలని, అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు, ముందస్తుగా నీరు, ఇసుక వంటివి ఆయా కేంద్రాలలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. 18 సంవత్సరాల లోపు వయస్సుకలిగిన వారిని మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలలో పని చేయించరాదన్నారు. ఆయా కేంద్రాలలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగించాలన్నారు. ఫైర్ అలారం సిస్టం ఏర్పాటుతో పాటు, అత్యవసర పరిస్థితిలో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించేలా ఆయా కేంద్రాల వారికి అవగాహన కలిగించాలన్నారు. మందు గుండు విక్రయ కేంద్రాలు అనుమతించిన ప్రదేశంలోనే ఏర్పాటుచేయాలని, నివాసాలకు దూరంగా బహిరంగ ప్రదేశాలలో మాత్రమే ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ దుకాణంనకు 3 మీటర్ల దూరం తప్పనిసరిగా ఉండాలని, ప్రతీ దుకాణం వద్ద దుకాణాదారులు రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్లతో పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకునేలా చూడాలన్నారు. ఎక్కడైనా అనధికారికంగా, నివాసిత ప్రాంతాల మధ్యలో మందుగుండు సామాగ్రి విక్రయాలు చేస్తున్నట్లైతే 08812-232044 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆర్డీఓ ఖాజావలి చెప్పారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు ఏ. శ్రీనివాసులు, ఏ. కుమార్ గౌడ్, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ వి. రామకృష్ణ, ట్రాన్స్కో డీఈ బివి.కృష్ణరాజా, ఏలూరు డివిజన్ ల్లోని తహసీల్దార్లు, పోలీసు అధికారులు, కమర్షియల్ టాక్స్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య



చాట్రాయి, నవంబర్ 2, ప్రభాతవార్త : పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం చిత్తపూరు గ్రామానికి చెందిన కొడవటి ఇశ్రాయేలు(32) అతిగా మద్యం సేవిస్తూ తిరుగుతూ ఉంటాడు. బుధవారం తోట పనులకు వెళ్లిన ఇశ్రాయేలు రాత్రికి ఇంటికి తిరిగి రాకపోవడంతో రాత్రంతా అతని కోసం వెతుకులాట చేశారు. అయితే గురువారం ఉదయం తోటలో శవమై తేలి ఉ ండటం కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై చాట్రాయి ఎస్సై స్వామి సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఇశ్రాయేలుకు భార్య చంద్రావతి, ఒక ఆడపిల్ల మగ పిల్లాడు ఉన్నారు.

# మద్ది ఆలయంలో కార్తీక మాస మహోత్సవాల ఏర్పాట్లు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 14 నుంచి డిసెంబరు 12వ తేది వరకు జరగనున్న కార్తీక మాస మహోత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల వారు సమన్వయంతో సేవలందించాలని ఆర్డీవో కె.అద్దయ్య తెలిపారు. గురువారం రాత్రి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కార్తీక మాస మహోత్సవాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులతో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్ ఆర్డీవో అధ్యక్షతన జరిగింది. మద్ది ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు కార్తీక మాస మహోత్సవాలు సందర్భంగా ఆలయంలో జరుగు వివిధ పూజా కార్యక్రమాల గురించి, భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు, ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతన మనలో సద్గుణాలను మేలుకొలుపుతుంది : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : ఆధ్యాత్మిక చింతన, భక్తి అనేది మనలోని సద్గుణాలను మేల్కొలపడంతో పాటు సేవా తత్పరణ కలుగచేస్తుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం ఏలూరు రూరల్ దొండపాడు శ్రీ బాల అయ్యప్ప క్షేత్రంలో శ్రీ అయ్యప్ప స్వామి మండల దీక్ష స్వాములకు ద్వాదశి 12వ వార్షిక దీక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. శ్రీ అయ్యప్ప స్వామి మాలా దీక్షలో ఉన్న జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కు దేవస్థానం పాలకమండలి సభ్యులు, పురోహితులు, అయ్యప్ప దీక్షా దారులు, పూర్ణకుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం పురోహితులు కలెక్టర్ కు వేద ఆశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శ్రీ అయ్యప్ప స్వామి మండల దీక్ష స్వాములకు బిక్షను వడ్డించి, స్వాములతో కలసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ భక్తి మనిషి సేవా తత్పరణాన్ని కలుగజేస్తుందని చెప్పారు. ప్రతి మనిషి వారి వారి మతాలను బట్టి తమ ఇష్ట దైవాలను ,భగవంతుని ఆరాధించడం వారికి సమాజ శ్రేయస్సుకు ఉత్తమమైన మార్గమన్నారు. మంచి సత్ప్రవర్తన ద్వారా సమాజానికి సేవ చేసే సంకల్పం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34 డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి సుమన్, ఆలయ వ్యవస్థాపకులు గుమ్మడిదల సీతారామయ్య గురు స్వామి, కార్యదర్శి బొల్లా వీర వెంకట సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గుమ్మడిదల కోటేశ్వరరావు, బిక్ష ప్రదాత పుప్పాల శ్రీనివాసు, కంది రంగబాబు, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ను సందర్శించిన విజిలెన్స్ కమిటి సభ్యుడు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జిల్లా విజిలెన్స్ కమిటి డైరెక్టర్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణగురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని తనిఖీ చేశారు. వంటవాలలోని వసతులను, వంటకాలను రుచి చూశారు. అనంతరం వినియోగదారుల క్లబ్ ఏర్పాటుపై శిక్షణ పొందిన అధ్యాపకునితో చర్చించారు. ఇప్పటి వరకు క్లబ్ ఏర్పాటు చేయకపోవడంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన విద్యార్థులతో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేసి, వినియోగదారుల చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. క్లాస్ రూమ్‌లో డిజిటల్ సేవలు పరిశీలించి, అదనపు పరిజ్ఞానాన్ని పొందేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని, ప్రతీ విద్యార్థి సక్రమంగా వినియోగించుకోవాలని విజయకృష్ణ కోరారు. తనిఖీలో పరిశీలించిన అంశాలను డీజీఆర్వోకు నివేదిక సమర్పిస్తామన్నారు.



## ఎస్ ఆర్ కే ఆర్ లో డిసెంబర్ 22 నుండి 24 వరకు అంతర్జాతీయ సదస్సు

భీమవరం నవంబర్ 2 ప్రభాతవార్త : భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22 నుండి 24 వరకు అల్గారిద్దమ్స్, ఇన్ అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్( ఐ సి ఏ ఏ ఏ ఐ) అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగపతి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ (డి ఎస్ టి) అంతర్జాతీయ సదస్సు ఏర్పాటుకు ఆర్థికంగా సహకారం అందించడం అభినందనీయం అన్నారు. తమ కళాశాలలో ఇటీవల జరిగిన జాతీయ అంతర్జాతీయ సదస్సులకు డి ఎస్ టి అందిస్తున్న ప్రోత్సాహం సాంకేతిక విద్యాప్రగతికి ఎంతగానో



దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ డిసెంబర్ 22న జరిగే ప్రారంభ కార్యక్రమానికి అంతర్జాతీయ నిపుణులు కూడా హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎస్సి డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్ ఎన్ జగన్మోహన్, వికేఆర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





పాలకొల్లు పట్టణంలో పేదలకు పట్టణ శివారులో పూర్తిగా మడుగులో ఇళ్ల స్థలాలు కేటాయించడంపై ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ నిరసన వ్యక్తం పట్టణంలో ర్యాలీ జరిపారు. ప్రభాతవార్త పాలకొల్లు

## ప్రభుత్వ భవనాలకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం

బుట్టాయగూడెం, నవంబరు 2, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం కామయ్యకుంట గ్రామంలో రూ. 42లక్షల నిర్మించిన గ్రామస చివాలయం, రూ. 21. 80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఐటీడీఏ పీవో సూర్యతేజలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతిరమణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, వైస్ ఎంపీపీలు, కుక్కల వరలక్ష్మి, గగులోతు మోహన్రావు, సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ విజయలక్ష్మి, ఎమ్పీటీసీలు, స్థానిక నాయకులు, సచివాలయ కన్వీనర్లు, అధికారులు, సచివాలయ




సిబ్బంది, వలంటీర్లు, సర్పంచ్లు, ఎమ్పీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య ఘర్షణ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ఒక ప్రైవేట్ విద్యా సంస్థలోని విద్యార్థుల మధ్య చెలరేగినస్వల్ప వివాదం ఘర్షణకు దారితీసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వీరి ఘర్షణ ఒక యూట్యూబ్ ఛానల్లో వైరల్గా మారడంతో జిల్లా అధికారుల దృష్టికి వెళ్ళింది. దీంతో ఆ అధికారులు స్థానిక పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసి, సంఘటన గురించి వివరాలు పంపాలని ఆదేశించడంతో స్థానిక పోలీసు అధికారులు ఆ విద్యాసంస్థ వద్దకు వెళ్ళి వివరాలు సేకరించారు. ఆ విద్యార్థులను స్థానిక పోలీస్స్టేషన్కు పిలిపించి, వారిని జాగ్రత్తగా చదువుకోవాలని సూచించారు. దీనిపై సమాచారం కోసం స్థానిక పోలీసు అధికారులను గాని, సిబ్బందిని గాని ప్రభాతవార్త వివరణ కోసం ప్రయత్నిస్తే ఫోన్ ఎత్తకుండా మాట్లాడలేదు.

## జంగారెడ్డిగూడెం పట్టణ ప్రముఖులకు సిరిమువ్వ అవార్డులు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ ప్రముఖులు, పలుసేవా కార్యక్రమాల ద్వారా పేరొందిన ముగ్గురిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅవతరణ దినోత్సవం, సిరిమువ్వ 26వ వార్షికోత్సవాన్ని తాడేపల్లిగూడెంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, జీవన సాఫల్య పురస్కార అవార్డులతో చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్ఆర్)ను సన్మానించారు. ఈయన ఏపీ ఆర్యవైశ్య మహాసభకు రాష్ట్రఅధ్యక్షుడిగా ఉన్నారు. లయన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు)ను ఆధ్యాత్మిక సేవా రత్న అవార్డుతో సత్కరించారు. రాజాన పండు స్థానిక నూకాలమ్మ వారి ఆలయానికి చైర్మన్గా, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగానికి ఉపాధ్యక్షుడిగా, గంగానమ్మ, అయ్యప్పస్వామి, గోకుల తిరుమల పారిజాతగిరి దేవాలయాలకు ఫౌండర్గా వ్యవహరిస్తున్నారు. స్థానిక సూర్య ఎలక్ట్రానిక్స్ అధినేతగా ఉన్నారు. జంగారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ పామర్రు నియోజకవర్గ వైసీపీ



పరిశీలకుడు మండవల్లి విజయసారథి (సోంబాబు)ను అభ్యుదయ సేవా రత్న అవార్డుతో సత్కరించారు. ఈ ముగ్గురు పట్టణ ప్రముఖులను గురువారం పలువురు అభినందించారు.

## ప్రకృతి సిద్ధమైన గుల్ల మాంసమే రొయ్యకు శ్రేష్ఠం
### ఏజె ఫిషరీస్ నిర్వాహకురాలు అనిత

భీమవరం, నవంబర్ 2 ప్రభాతవార్త :రసాయనాలు వినియోగించకుండా ప్రకృతి సిద్ధంగా తయారుచేసిన ఆహారమే రొయ్యలకు,చేపలకు వేస్తే వాటి ఎదుగుదల బావుంటుందని దిగుబడి పెరుగుతుందని ఎ జె ఎఫ్ నిర్వాహకులు వినోద్ కుమార్, అనిత అన్నారు. ఈ విధానాన్ని కేరళలో రైతులు ద్వారా స్ఫూర్తి పొంది శాస్త్రీయంగా ప్రకృతి సిద్ధమైన గుల్ల మాంస ఫీడ్లు ఉత్పత్తులకు తమ సంస్థ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ విధానం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని భావించి శాస్త్రీయ పద్ధతిలో ఫీడ్ ఉత్పత్తిని తయారు చేసి రైతులకు అందుబాటులో తెచ్చామన్నారు. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాతే ఈ ఉత్పత్తులను సిద్ధం చేసి మార్కెట్లోకి తెచ్చామనిచెప్పారు. గుల్ల నత్త మాంసం రొయ్య ఫీడ్అ ఉత్పత్తులు ప్రభుత్వ అన్ని శాఖల అనుమతులు తీసుకుని కేరళలో ఉత్పత్తి చేస్తున్నామన్నారు. రైతుల అవసరాలను బట్టి కేరళతో పాటు ఆంధ్రప్రదేశ్లో కూడా తామే స్వయంగా మార్కెట్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఒంగోలు, నెల్లూరు, భీమవరం, తదితర ప్రాంతాల్లో బ్రాంచ్లు ఏర్పాటు చేసి రొయ్యలు పండించే రైతులకు సేవ చేస్తున్నామన్నారు. కేవలం రైతుల నమ్మకం పైన ఆధారపడి ఉత్పత్తులు నాణ్యమైన ప్రమాణాలతో తయారు చేస్తున్నామన్నారు. రైతుల సూచనలతో ఫీడ్ ఉత్పత్తిలో మార్పులు చేర్పులు ఆయా వాతావరణాలకు అనుగుణంగా తయారు చేస్తున్నామన్నారు. అన్నిచోట్ల రైతుల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. గ్రామీణ స్థాయి ఇండస్ట్రీగా మొదలుపెట్టి ఆరీతిలోనే ఉత్పత్తులు సాగిస్తున్నామన్నారు. మొదట్లో తమ బ్రాంచ్ లో పనిచేసే ఉద్యోగస్తులు వల్ల ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడి రైతులకు



నాణ్యమైన ఉత్పత్తులను విక్రయిస్తున్నామన్నారు.

**గుల్ల మాంసం వాడకం వలన ఉపయోగాలు:–** లూసెషెల్ ఫీడ్ డ్రాప్ అయినప్పుడు, గ్రోత్ లేనప్పుడు ఇది వాడవలెనన్నారు. రొయ్య అరుగుదల బాగా జరిగి వైట్ కట్ ని నివారిస్తుందని, చాలా తక్కువ సమయంలో ఎక్కువ ఎదుగుదల కన్పిస్తుందన్నారు. రొయ్యరంగు సముద్రపు రొయ్య రంగులాగా వస్తుందని, గుల్లమాంసం వాడకం ద్వారా వచ్చు శక్తి వలన రొయ్యకు ఎలాంటి వ్యాధులు వచ్చినా తట్టుకోగల శక్తి ఉంటుందన్నారు. గుల్లమాంసం వాడకం ద్వారా నీళ్ళకుగాని, నీటి అడుగుభాగమున ఎలాంటి పొల్యూషన్ రాదని, గుల్లమాంసం వాడకం ద్వారా నీటిని ఎక్కువ మార్పులు చేయనవసరం లేదని నిర్వాహకురాలు అనిత అన్నారు.

## సీఎస్టీఎస్లో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ రసాయన శాస్త్రం అనే అంవంపై సర్టిఫికెట్ కోర్సును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్బాబు అధ్యక్షత వహించి పర్యావరణ కాలుష్యం వల్ల వచ్చే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి యు.వెంకటాచార్యులు, రసాయన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎం.మధు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానికి 1లక్ష విరాళం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్యన్నదానానికి నిడదవోలు గ్రామానికి చెందిన బాతులపాటి రమేష్ బాబు మనోజ్ఞ దంపతులు పేర్లున రూ 1 లక్ష 116 లు విరాళాన్ని శ్రీ ఒకడు మాత నిత్యానంద ట్రస్ట్ ఆఫీస్ వద్ద సిబ్బందికి అందజేశారు.వారికి అన్నదాన సూపర్డెంట్ డి వి ఎన్ రాజు అన్నదానబాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.



## పలువురిని పరామర్శించిన 'పత్సమట్ల'



నిడమర్రు, నవంబరు 2, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఇల్లిందల శ్రీను ప్రమాదంలో గాయాల పాలై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా ఆయనను గురువారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. అనంతరం భీమడోలు మండలం గుండుగొలను గ్రామానికి చెందిన రాళ్లపల్లి భీమేశ్వరరావు తండ్రి లక్ష్మణరావు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ధర్మరాజు పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉంగుటూరు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన పెనుమాక వీరాస్వామి ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో ఆయనను ధర్మరాజు పరామర్శించారు. ఆయన వెంట జనసేన నాయకులు వంగా రఘు, ఇల్లిందల సురేష్, కొమ్ము పెద్దిరాజు, అంజి, ఇల్లిందల గంగరాజు, సుబ్బారావు, ఇనపగుర్తి బాలు, అల్లం సూరి, బెవర నాని, దినేష్, గుండపు వంశీ, గౌతు బాలభాస్కర్, గౌతు శాంతి ప్రకాష్, వడుపు బలరాం, వడుపు కిరణ్, అచ్యుత రాజేష్, అచ్యుత రాము, గౌతు యుగంధర్, గౌతు శ్రీవెంకటశ్రీనివాస్, పెనుమాక రవికుమార్, గ్రామ జనసైనికులు తదితరులు ఉన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి విరాళం




పెనుమంట్ర, నవంబర్–02, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వాస్తవ్యులు మరియు కోడేరు రోడ్ లోని కిళ్ళీ షాపు గల సత్తి రెడ్డి కుమార్తె మరియు అల్లుడు అయిన తేతలి గోపాల్ రెడ్డి శ్రీమతి లలిత దంపతులు కోడేరు రహదారిలో గల హిందూ స్మశాన వాటికకు రూ. 25000/- విరాళంగా ఇచ్చారు. వారికి మార్టేరు గ్రామ అభివృద్ధి కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది

## ఎంపీ కోటగిరి శ్రీధర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 2....ఏలూరు జిల్లా లింగపాలెం మండలానికి చెందిన భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కి 5.50 లక్షల చెక్కును అందించారు. లింగపాలెం మండలం దువ్వచులకు రాయుడుపాలెంలో ఇటీవల వంగల శ్రీను గారి తండ్రి మృతి చెందడంతో పరామర్శించేందుకు శ్రీధర్ వచ్చారు. వీరితో పాటు ఏపీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, పార్టీ ప్రెసిడెంట్ కొఠారి మోహన్రావు చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జగ్గవరం జానకి రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

## బీజేపీ పాలనలో రాష్ట్రానికి అన్యాయం



అత్తిలి – నవంబర్ 2( ప్రభాత వార్త ):బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా బుల్డోజర్ రాజకీయాలతో అన్నదమ్ముల ఐక్యతగా ఉన్న ప్రజల మధ్య ఇద్వేషాలు రెచ్చగొడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ ప్రతాప్ అన్నారు. పార్టీ సభ్యులు సానుభూతిపరుల సమావేశం వేల్పూరు ప్రజాసంఘాల భవనంలో వాసా వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జరిగింది. ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మైనార్టీలకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్న విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలని నిలువునా మోసం చేసిన బిజెపి రాష్ట్రానికి మణిహారం లాంటి విశాఖ ఉక్కును తెగ నమ్మడానికి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి. చంద్రబాబు నాయుడు. సీఎం సీటు కోసం కొట్లాడు కుంటున్నారు తప్ప ప్రజా సంక్షేమం కోసం కాదని పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన విజయవాడలోసిపిఎం తలపెట్టిన బహిరంగ సభ విజయవంతం చేయాలని గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ బహిరంగ సభ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రచారం చేయాలని కోరారు. అనంతరం సిపిఎం ప్రజా ప్రణాళిక కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, విశ్వనాథం సుబ్బారావు,కరేళ్ల అర్జున్,వాసా పోసియ్య,కు డక వీరభద్రరావు, నక్క కరుణ కుమార్, తాడిశెట్టి అజయ్,నక్క రవితేజ, తురుగోపు వెంకటేశ్వరరావు. దున్నే రుద్ర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం ధ్యానం పై శిక్షణ

అత్తిలి – నవంబర్ 2(ప్రభాత వార్త )ఆదివారము అత్తిలి లో మెడిటేషన్ క్లాస్ బాలికోన్నత పాఠశాల ఎదురుగా గల దాసం వెంకట ప్రసాద్ ఇంటి వద్ద నిర్వహిస్తారు. పాలకొల్లు కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ పసుమర్తి కనకం ధ్యానం పై శిక్షణ ఇస్తారు. ధ్యానులు అందరూ తప్పకుండ హాజరు కావాలని కోరారు.

## ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్

నిడమర్రు, నవంబరు 2, ప్రభాతవార్త : ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓట్లు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహించనున్నట్టు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎన్ఎస్కే.కాజా వలీ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉంగుటూరులో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 4, 5, డిసెంబరు 2, 3వ తేదిల్లో ఏఈఆర్వో పర్యవేక్షణలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఉంగుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే, కొత్తగా ఓటరు నమోదుకు ఫారం.6, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపునకు ఫారం.7, ఇప్పటి వరకు ఓటరు జాబితాలో నమోదు చేసిన వివరాలు సవరణకు ఫారం.8 వినియోగించాలన్నారు.

## అన్నివర్గాలకు సామాజిక న్యాయం చేకూర్చింది సీఎం జగన్ ఒక్కరే...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అన్నివర్గాలకు సామాజిక న్యాయం కల్పించిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడలో శస్త్ర చికిత్స పొంది జంగారెడ్డిగూడెంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మను బుధవారం రాత్రి జెడ్పి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆమె స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయిబాల పద్మ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ గత నెల 30న దెందులూరు నియోజకవర్గం గోపన్నపాలెంలో నిర్వహించిన సామాజిక సాధికారిత బస్సు యాత్ర విజయవంతమైందన్నారు. గ్రామ సర్పంచ్ నుంచి డిప్యూటీ సీఎం వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అందరకి ప్రత్యేకమైన స్థానం కల్పించిన సీఎం జగన్మోహన్రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ అండగా నిలబడి విజయం చేకూర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఘంటా ప్రసాదరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మండల వైస్ ఎంపీపీ



నరెడ్ల బుజ్జిబాబు, మున్సిపల్ వైస్చైర్మన్ ముప్పిడి అంజి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు,చిప్పాడ వెంకన్న, సీతారామస్వామి, కాశి, కర్పూరం జనార్ధన్, దూబగుంట్ల బాపిరాజు, వాసవీ సాయినగేష్లతో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో బెల్ట్ షాపులు, నాటుసారా, అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం ఎక్సయిజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, బ్రువరీస్ అధికారులతో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం నియంత్రణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో బెల్ట్ షాపులు నిర్వహించే, అక్రమ మద్యం అమ్మే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ మద్యం షాపులలో అధికశాతం అమ్మకాలు తగ్గిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా ప్రదేశాలలోను బెల్ట్ షాపులలోను అక్రమ మద్యం, నాటు సారా వినియోగం పెరిగే అవకాశం ఉందని, వాటి కారణంగా ప్రజల ఆరోగ్యం దెబ్బతిని, తక్కువ వయసులోనే మరణిస్తారని, వారి కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. కావున అక్రమ మద్యం, నాటుసారా జిల్లాలో లేకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బార్లలో వినియోగించిన ఖరీదైన మద్యం సీసాలను మరల చీప్ లిక్కర్ తో నింపి ఖరీదైన మద్యం పేరుతో బెల్ట్ షాపుల వారు ప్రజలకు అమ్మే అవకాశం ఉందని, అటువంటి వాటిని కనిపెట్టి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. గుడులు, బడులు, నివాసిత ప్రాంతాలకు సమీపంలో మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలని, వీరి వల్ల మహిళలు, పిల్లలకు ఇబ్బంది, రక్షణ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అటువంటి ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులు మఫ్టీ లో సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించాలని, అనంతరం వాటిలో సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన ప్రదేశాలలో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సయిజ్ శాఖ అసిస్టెంట్ కమీషనర్ వి.చంద్రశేఖర రెడ్డి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ నక్కా సూర్యచంద్ర రావు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ అధికారి డా. ఆర్ఎస్. కుమార్ ఈశ్వరన్, రాష్ట్ర బ్రువరీస్ కార్పొరేషన్ ఏలూరు జిల్లా డిపో మేనేజర్ ఆర్.గౌరీశ్వర రావు, ఆర్ఓ జి.శ్రీనివాసరావు, ఎక్సయిజ్ ఇన్స్పెక్టర్లు పి .రాధాకృష్ణ, ఎన్.శ్రీధర్, బి.దుర్గాప్రసాద్, సెబ్ అధికారులు ఎస్.శ్రీనివాసరెడ్డి, జి.అరుణ్ బాబు, ఎస్కె.ధనరాజ్, ప్రభృతులు పాల్గొన్నారు.

## తాగునీటి సౌకర్యార్థం నూతన నిర్మాణం ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో నీటి కొరత లేకుండా అన్ని చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక 27వ వార్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ పక్కన తాగునీటి సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన పైపులను ఆమె ప్రారంభించారు. వైస్చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ ఇక్కడి నుంచి ప్రతీ రోజూ 2వేలకు పైగా వాటర్ టిన్నులతో నీరు తీసుకెళ్తారన్నారు. వార్డు కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ఇక్కడ ఉన్న దిమ్మ శిధిలమై, అసౌకర్యంగా ఉండటంతో మున్సిపల్ చైర్మన్ను, కమిషనర్ను కోరగా వారు అన్ని సౌకర్యాలతో నిర్మించారని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, పిపిఎన్.చంద్రరావు తదితరులు ప్రసంగించారు. మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి.భవానీప్రసాద్ మాట్లాడుతూ రూ.లక్షతో



నూతనంగా నిర్మించిన దారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు అయినాల రమణమూర్తి, సంకు సురేష్, నేకూరి కిషోర్, దొంతు మాధవ్, ఎల్వీఆర్, చిప్పాడ వెంకన్న, బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, ఏఈ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 27 వ వార్డ్ లో బాబు ష్యూరిటి కార్యక్రమం

అత్తిలి – నవంబర్ 2( ప్రభాత వార్తా ):తణుకు పట్టణం 27 వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ 27 వార్డులో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. 27 వార్డులో తణుకు వారి వీధిలో 70 కుటుంబాలు ఉండేటటువంటి వీధిలో పబ్లిక్ టాయిలెట్స్ ఉండేవని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ టాయిలెట్స్ అన్నిటిని పడగొట్టే వేరే చోట టాయిలెట్స్ ను నిర్మించకుండా వదిలి వేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 వార్డులో పారిశుధ్యం ఎక్కడిక్కక్కడ పడకేసిందని శుభ్రత లేదని దోమల సమస్యను ప్రజలు చెప్పడం జరిగిందని అన్నారు. డెంగ్యూ జ్వరాలు,టైఫాయిడ్ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి గమనించవచ్చని అన్నారు.ఈ వైసీపీ పరిపాలనతో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలన్నీ కూడా పూర్తిస్థాయిలో పడిపోయి వారందరూ కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని అన్నారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలతో పాటు పవన్ కళ్యాణ్ హామీలను అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్.దొమ్మేటి వెంకట సుధాకర్, నరసాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, 27వ అధ్యక్షులు కొత్తలంక సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ కొప్పాల ఇందిరాదేవి, పసుపులేటి జయబాబు, పెంటపాటి వెంకట రంగయ్య, 27వ వార్డు ఇంచార్జ్ భీమనాథున వెంకట సుబ్బారావు, వార్డ్ కార్యదర్శి బాషా, తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి తణుకు రేవతి,నియోజవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కాకిలేటిడ సత్యవాణి, 1వ వార్డు మాజీ కౌన్సిలర్ చిక్కాల అనంతలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమర్ ఆలీషా ట్రస్ట్ ద్వారా రైల్వే స్టేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమం

అత్తిలి – నవంబర్ 2( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామములో ఉమర్ ఆలీషా రురల్ డవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా సామాజిక కార్యక్రమాలలో భాగముగా పర్యావరణ పరిరక్షణ, నా మొక్క నా శ్వాస కార్యక్రమము క్రింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్తిలి రైల్వే స్టేషన్లో అత్తిలి ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో 200 మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్టేషన్ మాస్టర్ భాస్కరరావు ప్రారంబొత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఆశ్రమ కమిటీసభ్యులు, సభాసభ్యులు పాల్గొన్నారు.

## కార్గో డోర్ డెలివరీ ప్రచార ర్యాలీ

అత్తిలి – నవంబర్ 2( ప్రభాత వార్త ):ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలలో భాగంగా తణుకు డిపో గారేజ్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ప్రచార ర్యాలీ నిర్వహించారు. డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీ లో ఏలూరు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లా కార్గో మేనేజర్ సుబ్బారావు ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. డోర్ డెలివరీ బుకింగ్స్ లో రాష్ట్రం లోనే తణుకు డిపో ప్రథమ స్థానం లో ఉందని సహకరిస్తున్న తణుకు వినియోగదారులకు, కార్గో డిఎమ్ ఈ షేక్ లాల్ కు, కార్గో సిబ్బందికి అభినందనలు తెలిపారు.



## ఆర్టీసీ డిపో మేనేజర్ పై దాడి



అత్తిలి –నవంబర్ 2( ప్రభాత వార్త ):తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ పై ఆర్టీసీ డ్రైవర్ కత్తితో దాడి చేయడంతో గాయపడ్డ డిపో మేనేజర్ ను ఆసుపత్రికి తరలించారు. తణుకు బస్టాండ్ వద్ద నడిచి వస్తున్న ఆర్టీసీ డిపోమేనేజర్ గిరిధర్ కుమార్ పై ఆర్టీసీ డ్రైవర్ నాగరాజు కత్తి తో దాడి చేయడంతో మేనేజర్ గిరిధర్ కుమార్ చేతికి గాయం కావడం తో ఆర్టీసీ సిబ్బంది తణుకు ప్రేవేట్ ఆసుపత్రికి తరలించారు. టిమ్ మెషిన్(టిక్కెట్ ఇష్యూ మెషిన్) తనకు చేయడం రాదని చేయనని డ్రైవర్ నాగరాజు చెప్పటం తో టిమ్ మెషిన్ ట్రైనింగ్ కు పంపించామని మేనేజర్ తెలిపారు. అయినప్పటికీ టిమ్ మెషిన్ చేయనని చెప్పటం తో డ్రైవర్ నాగరాజుకు డ్యూటీ వేయలేదని దానితో కోపం తొ తన మీద కత్తి తో దాడి చేశాడని డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ ఆరోపించారు.

## లింగనిర్ధారణలు చేస్తే కఠినచర్యలే :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 2 ప్రభాతవార్త :లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్ లు, ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పి.సి అండ్ పి.ఎన్.డి.టి చట్టం అమలుపై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధిత చట్టం గురించి తెలుసుకుని అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి ఆడబిడ్డ జన్మించడానికి, ఎదగడానికి, చదవడానికి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఐఎంఈ, పోలీస్ టీంగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్ లను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు వారి దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 120 అల్ట్రా స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వాటిలో ప్రభుత్వం ఆస్పత్రిలో 15, ప్రైవేట్ ఆస్పత్రిలలో 105 ఉన్నాయన్నారు. కొత్తగా అల్ట్రా స్కానింగ్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ల్యాబ్లు, హాస్పటల్ ను పక్కాగా తనిఖీ చేయాలని, నిబంధనలను అతిక్రమిస్తే తీసుకునే చర్యలపై ముందుగానే తెలియ చెప్పాలన్నారు. సమాజంలో ఆడ, మగ అంతరాలు తొలిగెందుకు సంబంధిత వైద్యాధికారులు ప్రజలలో విస్తృత అవగాహన పెంచేలా నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పి ఏవి సుబ్బరాజు, డి.ఎం అండ్ ఎన్.హెచ్ ఓ డా.డి.మహేశ్వరరావు, అడిషనల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ బి.భాను నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎస్.వి.ఎస్ బద్రి రాజు, మెడికల్ ఎక్సుర్ట్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం. సుబ్బలక్ష్మి, న్యాయ సలహాదారు అడ్వకేట్ వి.సత్య రవి, ప్రీడియట్రీషియన్ డాక్టర్ కే.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు యు.వి.రమణ రాజు, ఐఎంఏ సభ్యులు డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ జి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు లేని పశువైద్యశాల

## - నాలుగేళ్లుగా డాక్టర్ లేరు -పశువైద్యం అందక అగచాట్లు



చాట్రాయి, నవంబర్ 2, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి పశు వైద్యశాలలో గత నాలుగు సంవత్సరాలుగా వైద్యాధికారి లేకపోయినప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ పశువైద్యాధికారి లేకుండా ఉండటంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం చాట్రాయి పశువైద్యశాలకు చుట్టుపక్కల గ్రామాలైన చాట్రాయితో పాటుగా గొల్లగూడెం, ఆరుగొలనుపేట, జనార్ధన వరం, జయపురం, బూరుగుగూడెం తదితర గ్రామాలనుండి పశు వైద్యం కోసం నిత్యం వస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో పాడి గేదల మీదే ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. పశువులకుఏమైనా సుస్తీ చేస్తే చాట్రాయి పశువైద్యశాలకు తీసుకొస్తూ ఉంటారు. కానీ ఇక్కడ పశు వైద్యుడు లేకపోవడం కాంపౌండర్లతోనే కాలక్షేపం జరుగుతుంది. ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామని సచివాలయాలు ఏర్పాటు చేశామని ఘనంగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్యాధికారులు లేకుండా కాలక్షేపం చేయిస్తున్నారని పశు పోషకులకు ప్రయోజనం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి వైద్యాధికారులు లేకుండా ఆసుపత్రులు నడుస్తుంటే పశువులకు వైద్యం ఏ విధంగా అందుతుందని ప్రజలు నిలదీస్తున్నారు. ఈ విషయంపై మండల పరిషత్తు సమావేశంలో కూడా సభ్యులు ప్రశ్నించినప్పటికీ ప్రభుత్వ స్పందన కరువైందని ప్రజలు వాపోతున్నారు. ఒక్కొక్క పాడి గేద ఖరీదు 50 వేల నుంచి 80000 వరకు ఉన్నాయని వాటికి ఏదైనా ఇబ్బంది వస్తే వేలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పశువైద్యాధికారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

## సంక్షేమాలు అందడంతో ప్రజల ఆనందం

### గడపగడపకు మన ప్రభుత్వంలో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు



కాళ్ల నవంబర్ 2, (ప్రబాతవార్త) :ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఉండి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ పి.వి.ఎల్. నరసింహారాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో వారికున్నసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద మధ్య తరగతి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించగలుగుతున్నారన్నారు. రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో రుద్రరాజు కృష్ణంరాజు, కటారి లక్ష్మీపతిరాజు, ముదుండి సురేష్ రాజు, గుర్రం జార్జ్ బెన్వర్, ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు, ఎంపీటీసీలు మీసాల శ్రీను, గణేష్న రాంబాబు, పి రంగరాజు, వేగేశ్న విజయరామరాజు, దంతులూరు కోటేశ్వరరాజు, బాలు బోధనపు కన్నయ్య, అంగర ఏసుబాబు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండలం సచివాలయ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులు వైయస్సార్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## లింగపాలెం మండలం పాచానగరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త నంది పాము యేసు

## రత్నం సతీమణి ను పరామర్శించిన లిడ్ క్యాప్ డైరెక్టర్



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 2: లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్ పరామర్శించిన నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి లో మోకాలి కీలు మార్పిడి శస్త్ర చికిత్స మంగళవారం విజయవంతముగా నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఏ వి ఆర్ మోహన్ ని కలిసి అభినందనలు తెలిపిన ఏపీ స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ . లింగపాలెం మండలం పాశ్చానగరానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు, సామాజిక కార్యకర్త నందిపాము ఏసురత్నం భార్య మాణిక్యం గారిని పరామర్శించారు. ఈయన తో పాటు చింతలపూడి ప్రభుత్వ హాస్పిటల్ నర్సింగ్ సూపరిండెంట్ సుజానమ్మ, లింగపాలెం మండలం ఎస్సీ సెల్ ముళ్ళపూడి సుమన్ తదితరులు ఉన్నారు. లిఏలూరు ఎంపీ శ్రీ కోటగిరి శ్రీధర్ ఆదేశాల మేరకు అయిదు లక్షలు విలువ గల ఈ ఆపరేషన్ ను ఉచితంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్స కు ఏలూరు కు చెందిన గుప్తా ఫౌండేషన్ ఈ శస్త్ర చికిత్స కు ఆర్థిక సహాయం అందజేశారని సొంగా సందీప్ తెలిపారు.

# ఘనంగా ముగిసిన ధ్యాన శిక్షణా తరగతులు



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 2: వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 41రోజుల ధ్యానయజ్ఞంలో భాగంగా తోటవీధిలో గల దగ్గు నాగేశ్వరరావు ఇంటివద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమాల ముగింపు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ అధ్యక్షులు రుద్రరాజు పెద్దివర్మ పాల్గొని జ్ఞాన బోధ చేసారు. ఈకార్యక్రమంలో పెద్దివర్మ మాట్లాడుతూ వీరవాసరం అంటే యోగుల నివాసమని ,అందుకోసం ప్రతిఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ ప్రబోధించిన ధ్యానం చేసి మొదట యోగిగా, సాధన పెంచుకుంటూ ఋషిగా, మహర్షిగా, రాజర్షిగా, బ్రహ్మర్షి గా మారాలని కోరారు. ఈనెల 19వ తేదిన వీరవాసరం పట్టణంలో నిర్వహించబోయే మహాకరుణ–శాకాహార ర్యాలీ బ్రోచర్ ను రిలీజ్ చేసి జిల్లా వ్యాప్తంగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలన్నారు. అందరితో సామూహిక ధ్యానం చేయించారు. కార్యక్రమంలో సహకారం అందించిన దొంగ నాగేశ్వరరావు– లక్ష్మీ, నక్కెళ్ళ అప్పాజీ– లక్ష్మి, వర్రి విశ్వేశ్వరరావు–కృష్ణవేణి దంపతులను పెద్దివర్మ, వీరవాసరం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా కో–ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్, ఉదయ్, వర్రి విశ్వేశ్వరరావు, కె.మోహన్ ,బి.దేవి, యర్రాయమ్మ, వర్రి కృష్ణవేణి, సావిత్రి, పైడమ్మ, భార్గవి, నక్కెళ్ళ సీతమ్మ, నక్కెళ్ళలక్ష్మి, బి.రేణుక, నాళం సత్యవతి, ఆదిరెడ్డి గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలు ఆఖరి లబ్ధిదారునికి అందే వరకు నా పోరాటం ఆగదు.

**రుణాల పేరిట జగన్ దోపిడీ - మౌలిక అవసర పనులు పూర్తి చేయాలి.**

**- జోరు వానలో టిడ్కో గృహాల సముదాయ ప్రాంతంలో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పర్యటన.**





పాలకొల్లు,నవంబర్ 2 పాలకొల్లులో టిడ్కో గృహాలు పేదలు మహిళలైన ఆఖరి లబ్ధిదారునికి అందే వరకు జగన్ ప్రభుత్వం పై నా పోరాటం ఆగదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పాలకొల్లులో టిడిపి ప్రభుత్వం లో నిర్మితమైన టిడ్కో గృహాల సముదాయ ప్రాంతంలో గురువారం ఎమ్మెల్యే రామానాయుడు పర్యటించారు. జోరు వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా అక్కడ నివాసం ఉంటున్న పేదలు,మహిళల బాధలు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. గృహ పట్టాపై ప్రభుత్వం తీసుకున్న రుణానికి వాయిదాలు చెల్లించమని బ్యాంకు నుంచి నోటీసులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక అవసరాలు లేక ఇబ్బందులు అనుభవిస్తున్నామని కన్నీటితో చెప్పుకొచ్చారు. మీకు అండగా నేనున్నానంటూ ఎమ్మెల్యే రామానాయుడు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాల పట్టాలను బ్యాంకులో తాకట్టు పెట్టి ఒక్క పాలకొల్లులోనే రూ 160 కోట్లు జగన్ ప్రభుత్వ ఖాతాలో వేసుకొని దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం టిడ్కో గృహాలను వంద శాతం పూర్తిచేసి బ్యాంకు రుణాలు లేకుండా ఉచితంగా లేనియెడల లబ్ధిదారులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వ ఖాతాలో వేసుకున్న బ్యాంకు రుణ సొమ్ముకు పేదలు, మహిళలకు రూ అరవై వేల నుంచి 90 వేల వరకు వాయిదాలు చెల్లించాలని బ్యాంకుల నుంచి నోటీసులు అందుతున్నాయన్నారు. పేదలు,మహిళలు అద్దె బాధలు, రుణ బాధలతో కష్టాలు, కన్నీళ్లుతో ఆవేదన చెందుతున్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. టిడ్కో గృహాల ప్రాంతంలో కనీస మౌలిక అవసరాలు తాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి, పాఠశాల, రైతు బజార్ వంటి పనులు పూర్తికాలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన 1800 గృహాలకే మళ్లీ రంగులు వేసి తాళాలు అప్పగించారే గాని మిగిలిన 90 శాతం పూర్తయిన గృహాలకు అరబస్తా సిమెంట్ పని, రూపాయి ఖర్చు చేయలేదని చెప్పారు. దీనివల్ల తొంబై శాతం పూర్తయిన గృహాలు చెదలు పట్టి పాడైపోతున్నాయన్నారు. టిడ్కో గృహాల లబ్ధిదారులైన పేదలు, మహిళలను జగన్ దుర్మార్గంగా, క్రిమినల్ గా దగా, మోసం చేయడమే కాదు కక్ష సాధింపుకు దిగుతున్నాడని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు.

## చింతలపూడి నియోజకవర్గ టిడిపి పార్టీ యువ నాయకులుసొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో

## 2000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ధర్మాజీ గూడెం టిడిపి నాయకులు.



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 2: ధర్మాజీగూడెం గ్రామంలో ఎస్సీ లోకాలీలో నివసిస్తున్న చందనాల జ్యోతి శకుంతల ఒంటరి మహిళ గారికి మన టిడిపి నాయకులు సొంగ రోషన్ కుమార్ గారి విజ్ఞప్తి మేరకు తెలుగుదేశం గ్రామ కమిటీ వారి చేతుల మీదుగా ఇచ్చిన మాట ప్రకారం నవంబర్ నెల ఆర్థిక సహాయం రెండు వేల రూపాయలు అందించడం జరిగింది. వారి ఈ సహాయం వల్ల తనకు మేలు జరుగుతుందని, అనునిత్యం తన ప్రజల గురించి ఆలోచించే నాయకుడే రోషన్ కుమార్ గారు అని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పాతూరు శ్రీనివాసరావు గారు,భూపతి ప్రసాద్,నాగదాసు హరీష్ ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

### హెూం శాఖ కార్యదర్శి హరీష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డిఐజి, ఎస్పి



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర హెూమ్ శాఖ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జైల్ శాఖ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్త ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతూ మార్గమధ్యలో ఏలూరులోని పోలీస్ అతిథి గృహానికి గురువారం చేరుకున్నారు. దీంతో డిజీ హరీష్ ను ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి.అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కొద్దిసేపు జిల్లాలోని శాంతిభద్రలపై చర్చించారు.

## కల్తీ సారా మద్యం వల్ల లక్షలాది మందికి రోగాలు




ప్రభాతవార్త తణుకు :పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజక వర్గంలో ఇంచార్జి అరిమిల్లి రాధా కృష్ణ సహకారంతో తెలుగు మహిళా కమిటీ తో ప్రెస్ మీట్ నిర్వహించి న డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి. ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మద్యపానాన్ని దశల వారీగా నిషేధిస్తానని వాగ్దానం చేసిన జగన్ రెడ్డి ఈ నాలుగన్నర సంవత్సరాలలో ఆ వాగ్ధానాన్ని మరచిపోయి కల్తీ సారా జెబ్రాండ్ అమ్మకాలతో లక్ష కోట్లు దోచుకుని చంద్రబాబు గారి హయాంలో మద్యం కుంభ కోణం జరిగిందంటూ చంద్రబాబు పాటు మాజీ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కల్తీ సారాని విచ్చలవిడిగా విక్రయిస్తున్నందున సుమారు 40 లక్షల మంది తీవ్రంగా అనారోగ్యం పాలయ్యారని, 30 వేల మంది అసువులు బాసారని ఎంతో మంది మహిళలుమాంగల్యాలు కోల్పోయారని దీనికి కారణం జగనరెడ్డి కాదా అని ఆమె ప్రశ్నించారు. ముందుగాదీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత జగన్ మీద ఉందని లేదంటే భవిష్యత్తు లో మహిళా శక్తి అంటే ఏమిటో తెలియ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి తణుకు రేవతి, తణుకు నియోజక మహిళా అధ్యక్షురాలు కాకి లేటి సత్యవాణి, పార్లమెంటరీ మహిళా కార్యదర్శి దూలం చిట్టిపాప, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, వేల్పూరు సర్పంచ్ కృష్ణ వేణి, శ్రీ దేవి, సావిత్రి, బోరా చిన్నా యమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# భూస్వాములపై చర్యలు తీసుకోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎర్ర కాలువ ప్రాజెక్టు భూముల్లో అక్రమంగా పంటలు వేసి సాగు చేస్తున్న భూస్వాములపై చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఏఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి ఎ.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జీవరత్నం మాట్లాడుతూ చక్రదేవరపల్లి, కొంగువారిగూడెంలో ఎర్ర కాలువ ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మించారని, రిజర్వాయర్ నిమిత్తం ఎ.పోలవరం, చిన్నవారిగూడెం, తాడువాయి, వేగవరం, చక్రదేవరపల్లి గ్రామాల్లో వందలాది ఎకరాలు రైతులు వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి, లక్షల రూపాయలు చెల్లించిందన్నారు. ఆ భూములను కొందరు భూస్వాములు ఆక్రమించి దమ్ము చేసి, వరి దుక్కులు, మొక్కజొన్న, చెరకు, అరటి, పొగాకు వంటి పంటలు వేసి ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తున్నారన్నారు. వీరితో విద్యుత్ శాఖ అధికారులు కుమ్మక్కై సాగునీటి కనెక్షన్లు ఇచ్చారని ఆరోపించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.సూర్యకిరణ్, వెంకన్న, దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎం.ఆనందరావు, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక ఐక్యతతో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### -స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలి

### -27,28 తేదీలలో విజయవాడలో మహా ధర్నా జయప్రదానికి పిలుపు

**ప్రభాతవార్త–ఏలూరు :** రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న, రైతాంగాన్ని మోసగించిన కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కార్మిక, కర్షక ఐక్యతతో గద్దె దించుతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు హెచ్చరించారు.

ఈ నెల 27, 28 తేదీల్లో రైతు సంఘాలు కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న మహా ధర్నా విజయవంతం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల కార్మిక సంఘాల జిల్లా సమన్వయ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా సన్నాహక సమావేశం గురువారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాధరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దేశ రైతాంగాన్ని మోసగించిందని విమర్శించారు. మరోవైపు దొడ్డిదారిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను అమలు చేస్తూ రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తోందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకుండా మద్దతు ధరలు గ్యారంటీ చట్టం చేయకుండా రైతును వ్యవసాయం నుండి దూరం చేసేందుకు పొమ్మనకుండా పొగ బెట్టే చర్యలకు పాల్పడుతోందన్నారు. కష్టపడి సాగు చేస్తున్న పంటలకు కనీస ధరలు రాక రైతాంగం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కరువుతో అల్లాడుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పాలిట ఉరితాడుగా ఉన్న కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపు ఆపాలన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు 25 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిందని, వ్యవసాయ నష్టాలతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రైతు రుణ విమోచన చట్టం తీసుకువచ్చి రైతులు ఆత్మహత్యలను అరికట్టాలని కోరారు. కార్పొరేట్ అనుకూల ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని రద్దుచేసి సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక హక్కులను పునరుద్ధరించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. అధిక ధరలు అరికట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలన్నారు. కేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధ చర్యలకు పాల్పడుతోందన్నారు. మోడీ ప్రభుత్వ రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరుగుతున్న మహా ధర్నా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్విడి.ప్రసాద్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఐఎఫ్ టీయూ



జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా కార్యదర్శి ఎస్కె.భాషా, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు తలారి ప్రకాష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఏఐటీయూసి జిల్లా నాయకులు పి.కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కె.అప్పారావు, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోసమ్మ, పివైఎల్ జిల్లా కార్యదర్శి సముద్రాల సుందరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.విజయలక్ష్మి మాట్లాడారు. విజయవాడ మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు కూలీ సంఘాలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని నిర్లక్ష్యం చేయొద్దు - ఎంఈఓ బ్రహ్మాచారి



చాట్రాయి, నవంబర్ 2, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి చెప్పారు. చాట్రాయి మండలం మర్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని బ్రహ్మచారి గురువారం పరిశీలన చేసారు. వండిన పదార్థాలను ఆయన రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని దీంట్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందుతుందా లేదా అని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రుచికరమైన భోజనం అందించకపోతే తన దృష్టికి తీసుకురావాలని నిత్యం తాను అందుబాటులో ఉంటానని విద్యార్థులకు తెలియచెప్పారు. అయితే విద్యార్థులు మధ్యాహ్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్లపాలెం గ్రామానికి చెందిన సురేష్ కుమార్ వాలీబాల్ మరియు బ్యాట్మెంటన్ కిట్స్ పాఠశాలకు వితరణగా ఇవ్వగా మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శలు



పెనుమంట్ర, నవంబర్–02, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో నార్కేడిమిల్లి శేషావతారం భార్య రాధిక ఇటీవల స్వర్గస్తులైనారు. అదేవిధంగా వనంపల్లి వైఎస్ఆర్ సీపీ నాయకులు కడలి ఆంజనేయులు (మోతుబరి) ఇటీవల స్వర్గస్తులైనారు. వెలగలేరు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి ఇటీవల స్వర్గస్తులైనారు. ఆలమూరు, వార్డు మెంబర్ వారి భర్త ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ నేపథ్యంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు వారి నివాస గృహాలకు విచ్చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు ఆయన ధైర్యం చెప్పారు.



# పిల్లలకు ఆధ్యాత్మికత అవసరం !

పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. కానీ, నేటి తరం పిల్లలు గ్రేడ్లు, ర్యాంకుల హడావిడిలో పడి ఎక్కువ సమయం చదువుకోవడానికే కేటాయిస్తున్నారు. ఫలితంగా వారికి ఆధ్యాత్మిక విషయాల గురించి తెలుసుకునే అవకాశం లభించడం లేదు. కానీ, పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను అలవరచాలంటున్నారు నిపుణులు. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతోపాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి. ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాలు తెలుస్తాయంటున్నారు. అయితే పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో తల్లిదండ్రులు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా..

**ముందు మీరు తెలుసుకోండి!**
కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటిఅసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది.

**కథలు చెప్పాలి.....** వివిధ మత గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలోచెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి. ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయి.

**చేసి చూపించాలి.....** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉన్నాయి. చాలామంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడుతుంటారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు. మోసం చేయకూడదు.. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సి న సమయం వచ్చినప్పుడుమాత్రం చాలామంది వెనకడుగు వేస్తుంటారు. పిల్ల విషయంలో మీరూ ఈ తప్పులు చేయవద్దంటున్నారు నిపుణులు. మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చేయాలంటున్నారు. అప్పుడే వాళ్ల ఆధ్యాత్మికతకు అసలైన అర్థమేంటో తెలుసుకోగలుగుతారు.

**ధ్యానం...** ఏ మతంలోనైనా ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ధ్యానం చేస్తుంటారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి మీ పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించండి. దీనిద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతోపాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా చదువులోనూ రాణించగలుగుతారు.

**చదువుకు ఆటంకం కలగకుండా.....**
పిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మికత చింతనను కూడా అలవరిస్తే వారు మంచి విజయాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆధ్యాత్మికతను అలవాటు చేసే క్రమంలో వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలి. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు సెలవు రోజుల్లోనే సాధన చేయడం మంచిది. తద్వారా వారి చదువుకి ఎలాంటి ఆటంకం కలగదు.

# ఐదు రూపాయల భోజనంతో..

ఈ రోజుల్లో బయట కప్పు టీ తాగాలంటే కనీసం 10 రూపాయలైనా వెచ్చించాలి. పోనీ రూ.50 ఖర్చు పెట్టి ఓ ప్లేట్ టిఫిన్ అయినా తిందామంటే దాంతో కడుపే నిండదు. అలాంటిది కేవలం రే.5లకే కడుపునిండా భోజనం పెడుతూ ఎంతోమందికి అన్నపూర్ణగా మారారు రాజస్థాన్‌లోని కోటాకు చెందిన స్వాతి శ్రింగి. పేదలు, అవసరంలో ఉన్న వారి ఆకలి తీర్చడానికి 'ముస్కాన్ కీ రసోయి' పేరుతో ప్రత్యేక క్యాంటీన్లను ప్రారంభించా రామె. శుచి, శుభ్రతతో కూడిన ఇంటి భోజనంతో రోజూ వందలాది మంది కడుపు నింపుతోన్న స్వాతి. తిన్న ప్రతి ఒక్కరూ 'అన్నదాతా సుఖీభవ' అంటూ ఆశీర్వదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. మరి, ఇంత తక్కువ ధరకే భోజనం పెట్టాలన్న ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం....

రాజస్థాన్‌లోని కోటాలో పుట్టి పెరిగిన స్వాతికి చిన్నతనం నుంచే సామాజిక స్పృహ ఎక్కువ. ఈ మక్కువతోనే పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆయా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేది పెళ్లయ్యాక గృహిణిగా ఇటు ఇంటి బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. అటు ఎన్జీవోలతోనూ కలిసి పనిచేసేదామె. అయితే అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో కొంతమంది చేసే మంచి పనులు వైరలవుతుంటాయి.

**ఆ వీడియో స్ఫూర్తితో...** పేదలు, అవసరంలో ఉన్న వారికి ఏదో విధంగా సహాయపడాలని అనుకునేదాన్ని. ఈ క్రమంలోనే కొన్ని ఎన్జీవోలతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. అయితే ఓ రోజు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిని ఓ వీడియో నా కంట పడింది. ఉత్తరప్రదేశ్ నోయిడాకు చెందిన అనూప్ ఖన్నా అనే వ్యక్తికి సంబంధించిన వీడియో అది! తను వాళ్ల బామ్మ పేరు మీద 'దాదీ కీ రసోయి' పేరుతో రూ.5కే ప్లేట్ భోజనం పెట్టడం ఆ వీడియోలో చూశాను. నాకూ తన ఆలోచన నచ్చడంతో.. నేనూ అలాగే ఓ క్యాంటీన్ తెరవాలనుకున్నా. అనుకున్నదే తడవుగా 2018లో ముస్కాన్ కీ రసోయి పేరుతో తొలి క్యాంటీన్‌ను ప్రారంభించా. అది కూడా ఇక్కడి జైన్ సర్జికల్ ఆస్పత్రి ఎదుట తెరిచాను. ఎందుకంటే ఆస్పత్రిలో పేషెంట్స్‌తో పాటు ఉండే వారి కుటుంబ సభ్యులు రోజుల తరబడి ఇంటి ఆహారానికి దూరమవుతుంటారు. అలాగని ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి హోటల్స్‌లో తినలేకపోవచ్చు ! అలాంటి వారికి తక్కువ ధరకే ఇంటి భోజనాన్ని అందించవచ్చు కదా అనిపించింది వీరితో పాటు ఇక్కడికి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు కూడా ఇది ఉపయుక్తంగా ఉంటుందనిపించ్చిది అంటూ చెప్పుకొచ్చారు స్వాతి.

**ఏమేం వడ్డిస్తారు? ...** ప్రయత్నం మంచిదైతే ప్రతి ఒక్కరూ మనకు తోడుగా నిలుస్తారు అంటుంటారు. మొదట్లో తన ఇంటి నుంచి వంట చేసుకుని తీసుకొచ్చి పెట్టాను. ఆపై కొంతమంది మహిళలు జత కలిశారు. దీంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అందులో వంటగది ఏర్పాటుచేసిన ఆమె. అక్కడి నుంచే భోజనం తయారుచేయడం ప్రారంభించారు. తాను ప్రారంభించిన క్యాంటీన్‌కు మంచి స్పందన రావడం. తన వద్ద పనిచేసే వలంటీర్లు కూడా ఎక్కువడంతో.. ఆపై మరో రెండు క్యాంటీన్లు సైతం తెరిచారు స్వాతి. మరింకొంతమంది మంది పేద ప్రజల కడుపు నింపాలన్న ఉద్దేశంతో మరోరెండు ముస్కాన్ ర్యాంటీన్లను తెరిచాను. అవి కూడా మరో రెండు ఆస్పత్రుల దరిదాపుల్లోనే ఏర్పాటుచేశా. ఉదయాన్నే నాలుగ్గంటలకు నా దినచర్య ప్రారంభమవుతుంది. ఇంటి పనులు పూర్తిచేసుకొని.. కిచెన్‌కు చేరుకున్నాక.. మూడు క్యాంటీన్లకు సరిపడా ఆహారం అక్కడే వండుతాం. ఇక మా బోజనంలో భాగంగా రోజువారీ మెనూ మారుతూనే ఉంటుంది. రోజుకుమూడు షిఫ్టుల్లో.. మొత్తంగా 114 మంది వలంటీర్లు నాతో కలిసి వంట పనిలో పాలు పంచుకుంటున్నారు. ముఖ్యంగా మేం తయారుచేసే వంటకాల్లో.. అన్నం, పప్పు, సబ్జీ, రాజ్మా రైస్, రోటీ, కాయగూరలు, సలాడ్స్.. వంటి వాటితో పాటు పండ్లు, బిస్కట్లు, స్వీట్లు, కూడా అందిస్తున్నాం. ఇవన్నీ శుచి, శుభ్రతతో కూడిన వాతావరణంలోనే తయారుచేస్తున్నాం. అంటున్నారు స్వాతి.

**వారలా ఆశీర్వదిస్తుంటే... !** మొదట్లో తాను పొదుపు చేసుకున్న డబ్బుతోనే క్యాంటీన్‌ను ప్రారంభించిన స్వాతికి ఆపై పలువురు నిధులు, నిత్యావసరాలు, వంటివి అందించడం ప్రారంభించారు.






దీంతో మరింత ఎక్కువ మందికి భోజనాన్ని అందించే వీలు కలుతుందంటున్నారామె. మొదట్లో ఉచితంగానే భోజనం అందించాలన్న ఆలోచన చేశాను. ఆహారం విలువ కూడా వారికి తెలుస్తుందనిపించింది. అందుకే అతి తక్కువగా రూ.5 తీసుకోవడం మొదలుపెట్టాను. మా మూడు క్యాంటీన్లలో కలిపి రోజూ వందలాది మంది మా వద్ద భోజనం చేస్తారు. అలా ఈ ఐదేళ్లలో మూడున్నర లక్షలకు పైగా పేదలు. ఆకలితో ఉన్న వారి కడుపు నింపగలిగాం. భోంచేసి వెళ్లేటప్పుడు చాలామంది ఈ రోజుల్లో రూ.5కు కనీసం నీళ్ల సీసా కూడా కొనలేం. అలాంటిది ఇదే ధరలో ఇన్ని వంటకాలతో రుచికరమైన భోజనం అందిస్తూ ఎంతోమంది కడుపు నింపుతున్నారు. మీరు చల్లగా ఉండాలి. అంటూ వాళ్లిచ్చే ఆశీర్వాదాలు సంతృప్తినిస్తున్నాయి. మా భోజనం రుచిని . చాలామంది క్యాటరింగ్ సేవలు కూడా మొదలు పెట్టమని కోరారు. దీంతో ఈ మధ్యే పార్టీలు, ఇతర ఫక్షన్లకు తక్కువ ధరకే క్యాటరింగ్ సేవలందించడమూ ప్రారంభించాం.. అంటోన్న స్వాతి.. తన సమాజ సేవకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు కూడా అందుకున్నారు. ఒకరిని చూసి స్ఫూర్తి పొందిన తాను.. తన స్ఫూర్తితో మరొకరు ఇలాంటి సమాజ సేవను ప్రారంభిస్తే. ఎవరూ ఆకలితో ఉండే అవసరమే రాదంటూ తన మాటలతోనూ ఎంతోమందిలో ప్రేరణ కలిగిస్తున్నారు స్వాతి. ❑

# బౌల్ మసాజ్‌తో మెరిసిపోండి!

చికిత్సలో ఉపయోగిస్తారు కూడా. దీంతో కేవలం ముఖం మాత్రమే కాకుండా పాదాలు దగ్గర నుంచి బాడీ అంతా మసాజ్ చేస్తారు. ప్రత్యేకించి ఇత్తడి వంటి బౌల్‌తో మసాజ్ చేస్తారు. ఇది అలసట, వాపును తగ్గిస్తుంది. నిద్రలేమి నుంచి ఉపశమనం పొందుతారు. అలాగే అలసటతో ఉన్న పాదాలను ఈ బౌల్‌తో మసాజ్ చేసుకుంటే రిలీఫ్‌గా ఉండటమే గాక రక్తప్రసరణ సంక్రమంగా జరిగి చాలా ఉపశమనంగా



కొబ్బరి నూనె, ఫేస్ ఆయిల్, మాయిశ్చ రైజర్.. వీటిలో ఏదైనా ఒకటి ముఖానికి రాయాలి. ఇప్పుడు చిన్న స్టీల్‌గిన్నెను తీసుకుని ముఖమంతా మర్దన చేయాలి. నుదురు, కనుబొమ్మలు, బుగ్గలు, మెడ భాగంలో గిన్నెను గుండ్రంగా తిప్పుతూ ముఖానికి రాసిన నూనె లేదా మాయిశ్చరైజర్ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేంత వరకు మర్దన చేయాలి.

**ఇలా చేస్తే...**
- ముఖం మీద ముడతలు తగ్గుతాయి.
- చర్మం మృదువుగా మారుతుంది.
- రక్తప్రసరణ మెరుగుపడి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కండరాల మీద ఒత్తిడి తగ్గి చర్మానికి విశ్రాంతి దొరుకుతుంది.

ఈ బౌల్ మసాజ్ ఆయుర్వే ఉంటుంది. కంటి పనితీరుకి ఈ మసాజ్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ బౌల్ మసాజ్ విధానం వల్ల శరీర పనితీరుని నియంత్రించే వాతపిత్త కఫా దోషాలను సమతుల్యం చేస్తుందట. కాబట్టి ఇంకెందుకు అలస్యం మీరు కూడా ఒకసారి ఈ బౌల్ మసాజ్ ట్రై చేయండి. ❑

# శ్రీలక్ష్మీదేవి కటాక్షం



లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్ఠతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు.ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్మిలు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళ కరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది. ❑



ఆధ్యాత్మికం

# సహజ సిద్ధంగా.. పట్టులా !

స్ట్రెయిట్‌నింగ్‌కోసంశిరోజాలను తీవ్రమైన వేడికి గురి చేస్తారు. దాంతో అవి పొడిబారే ప్రమాదం ఉంది. తేమ కోల్పోయి, చివర్లు చిట్లిపోయి పెరుగుదల ఆగుతుంది. ఇలాకాకుండా సహజ పదార్థాలతోనే మృదువైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. ఎలా అంటే..



రెండు చెంచాల కలబంద గుజ్జుకు చెంచా చొప్పున నిమ్మరసం, ఆముదం, రెండు చెంచాల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు లేపనంలా పట్టించి ఆరనిచ్చి గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేస్తే చాలు. కలబందలోని పోషకాలు, ఖనిజ లవణాలు జుట్టును బలంగా ఉంచుతాయి. ఇందులోని ఫ్యాటీ యాసిడ్స్, ఎ.బి 12, సి, ఈ విటమిన్లు కుదుళ్లను ఆరోగ్యవంతం చేస్తాయి. చుండ్రు, దురద వంటి సమస్యలకు దూరంగా ఉంచి రక్తప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. దీంతో రాలే సమస్య దూరమై, జుట్టు చక్కగా పెరుగుతుంది. అలాగే నిమ్మరసంలోని సి విటమిన్ మాడుపై ఇన్‌ఫెక్షన్లు రాకుండా సంరక్షిస్తుంది. జుట్టును మెరిపిస్తుంది.ఆముదం శిరోజాలను రాలకుండా నియంత్రిస్తుంది. అంతే కాదు, పొడవుగా జారుతు న్నట్లుగా అనిపించేలా మృదువైన పట్టుకుచ్చు లాంటి జుట్టును సొంతం చేస్తుంది.

**అరటిపండుతో...** ఒక అరటిపండు గుజ్జుకు చెంచా ఆర్గానిక్ తేనె, కప్పు, పెరుగు, రెండు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి రాయాలి. అరగంట ఆరనిచ్చి ఎక్కువ నీటితో జుట్టును శుభ్రం చేయాలి. ప్రొటీన్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు, బి6, సి విటమిన్లు అరటిపండులో మెండుగా ఉంటాయి. ఇవి శిరోజాలను రాలకుండా కాపాడి, ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనె జుట్టుకు మృదుత్వాన్ని, మెరుపును ఇస్తుంది. ఆలివ్‌నూనె జుట్టు చివర్లు చిట్లకుండా కాపాడుతుంది. చుండ్రు సమస్యను దరికి చేరనివ్వదు. నాలుగుచెం చాల ఆలివ్‌నూనెకు ఒక గుడ్డును కలిపి ఆ మిశ్రమాన్ని తలకు మర్దనా చేసి పావుగంట తర్వాత శుభ్రం చేయాలి. గుడ్డులోని ప్రొటీన్లు శిరోజాలకు కండిషనర్‌లా పని చేస్తాయి. ఫ్యాటీయాసిడ్స్ ఉన్న ఈ మిశ్రమం మాడును ఆరోగ్యంగా ఉంచి, జుట్టును మృదువుగా మారుస్తుంది. ❑


**చెలిచిట్కా**



చేపలని నూనెలో వేయిసు ంటే అందులో కొద్దిగా పసుపు వేయండి. నూనె చిటపటలాడుతూ చేతి మీద పడకుండా ఉంటుంది. ❑

# ఇయర్ ఫోన్ ఏది మంచిది?

ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు. ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి.



**హెచ్‌డి క్వాలిటీతో..** ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకోవచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అను సంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్ ఫోన్‌లు లోపల ఉన్నఅయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑

# అన్నం మిగిలిపోతే..

అన్నం ఆచితూచి వండటం మనలో చాలా మందికి చేతకాదు. ఒకవేళ సరిగ్గా అంచనా వేసి సరిపోయేలా వండినా ఎవరో ఒకరు అసలే తినకపోవడమో కాస్తే తినడమో జరుగుతుంటుంది. వస్తారనుకున్న అతిథులు రాకపోతే చెప్పాల్సిందే లేదు. బోల్డంత అన్నం మిగిలిపోతుంది. కురలైతే ఫ్రిజ్‌లో పెట్టి వేడి చేసుకు తినొచ్చుకానీ అన్నం అలా తినలేం. పడేయాలంటే ఉసూరుమని పిస్తుంది. అలా బాధపడే బదులు చద్దన్నంతో అనేక రకాల టిఫిన్లూ, చిరుతిళ్లూ చేసుకోవచ్చు. ఇకనుంచీ ఒక్కోసారి ఒక్కోటి చేసేయండి.



**ఫ్రిట్టాటా :....** మూకుట్లో కొద్ది నెయ్యి లేదా నూనె వేసి నాలుగు లవంగాలు, అరచెంచా మిరియాల పొడి, ఉడికించిన బంగాళాదుంప, చీజ్ ముక్కలు వేసి రెండు నిమిషాలు వేయించి చద్దన్నాన్ని చితిపి అందులోవేసి కొద్దిసేపుంచి తగినంత ఉప్పు వేసి దించితే సరిపోతుంది. రుచికరమైన ఫ్రిట్టాటా తినేయొచ్చు.

**పుడ్డింగ్ ..** చిక్కటి పాలు, అరటిపళ్లు ఉంటే చద్దన్నంతో పుడ్డింగ్ చేసేయొచ్చు. కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపితే ఒక ఆ రుచికి మరేదీసాటిరాదు, అద్భుతమైన రుచి వస్తుంది.

**ఘుమఘుమలాడే రొట్టె...** అన్నాన్ని మెత్తగా చేసి అందులో అల్లం, మిర్చి ముద్ద, వాము, ఉప్పు వేసి కలిపి రొట్టెలుగా చేస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

**చిత్రా న్నం....** చద్దన్నం లో ఉప్పు, పసుపు వేసి చితిపి ఆవాలూ పల్లీలు, పచ్చిమిర్చి ముక్కలతో తాలింపు పెట్టి నిమ్మరసం పిండితే చాలు తయారైపోతుంది.

**పునుగులు...** మిగిలిన అన్నంలో కొంత శనగపిండి, అందులో సగం బియ్యప్పిండి, కొన్ని నీళ్లు పోసి అల్లం మిర్చి పేస్టు, ఉప్పు కలిపి పునుగుల్లా వేసుకోవచ్చు.

**సాంబార్ రైస్ ....** కందిపప్పు, ఉల్లి, బెండ, క్యారెట్ తదితక కూరగాయ ముక్కలను ఉడికించుకోవాలి. అందులో ఉప్పు, కారం, పసుపు, సాంబార్ పొడి వేసి మరోసారి తెర్లనిచ్చి తాలింపు పెడితే సింబార్ తయార్! అందులో చద్దన్నం వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించి దించేసి కొద్దిగా నెయ్యి వేస్తే రుచికరమైన సాంబార్ రైస్ సిద్ధం.

**దద్దోజనం...** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, అల్లం ముక్కలు, కచాపచా నలిగిన మిరియాలతో తాలింపు వేసి, అది చల్లారాక పెరుగు వేసి అందులో చద్దన్నం వేస్తే సరి దద్దోజనం తయారైపోతుంది. శ్వాసకోశ ఇబ్బందులున్నవాళ్లకు ఇది నిషిద్ధం. ఇతర వంటకాలకు మల్లే ఇక్కడ చద్దన్నాన్ని వేడి చేయడంలేదు కనుక జలుబు చేస్తుంది.

**రైస్ ...** బీన్స్, క్యారెట్, ఆలు, పుదీనా, మసాలా పొడి వేసిఫ్రైడ్ రైస్ చేసుకోవచ్చు. ❑

## కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్ల రూపాయలుగా ఉంది. జూన్ నెలతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. మొండి బకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం గణనీయంగా పెరగటంతో జూన్ త్రైమాసికంలో నికర లాభం 75%వృద్ధి చెంది 3,535 కోట్ల రూపాయలుగా నమోదైంది. గడచిన అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం జూన్ నెలతో ముగిసిన తొలి త్రైమాసికానికి నికర లాభం 2,022 కోట్ల రూపాయలుగా ఉంది.త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం 23,352 కోట్ల రూపాయల నుండి29,828 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే కాలంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 18,177 కోట్ల రూపాయల నుండి ఏకంగా 25,004 కోట్ల రూపాయలకు పెరిగింది.

## ఎపికి తెలంగాణ కందిపప్పు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఎపికి తెలంగాణ కందిపప్పు సరఫరా కానుంది. దీనికి సంబంధించి ఎపిలోని జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులు ఉన్న వారందరికీ కందిపప్పు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా రేషన్‌దారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుంది. దీని కోసం ఆంధ్రప్రదేశ అధికారులు 10 వేల టన్నుల కందిపప్పును కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌కు (హాకా) ఆర్డర్లు ఇచ్చింది. అయితే అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ తమ వద్ద తగినంతగా కందిపప్పు నిల్వలు లేవని, ఇందువల్ల 7,200 టన్నులను సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. ఇందులో ముందుగా తొలి విడగా 3,660 టన్నులు, రెండో విడతలో 3,540 టన్నులను అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలియచేసింది.



ఆట

## ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన క్రికెటర్లను అభినందించిన హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్ :** దేశవాళీ అండర్ -19 వన్డే ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన హైదరాబాద్ యువ క్రికెటర్లను హెచ్‌సిఏ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అభినందించారు. హెచ్‌సిఏ డివిజన్ లీగ్‌లలో ప్రతిభ చాటి దేశవాళీ జాతీయ జట్లకు ఎంపికైన మన కుర్రాళ్ల ఛాలెంజర్ ట్రోఫీలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నవంబర్ 3నుంచి బిసిసిఐ అండర్ 19 ఛాలెంజ్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఇందులో భారత్ -ఎ,బి,సి,డి జట్లు పోటీపడుతున్నాయి. ఈటోర్నికి హైదరాబాద్ నుంచి ధీరజ్‌గౌడ్, మురుగన్ అభిషేక్, నిశాంత్ ఎస్, అరవెల్లి అవినాష్ ఎంపికయ్యారు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ టీ20ట్రోఫీలో 19వికెట్లు తీసి సత్తాచాటిన టి.రవితేజ, సీనియర్ ఉమెన్స్ టోర్నిలో 15 వికెట్లతో రాణించిన బి.శ్రావణి ఇదే జోరు రానున్న రోజుల్లో కొనసాగించాలని జగన్మోహన్‌రావు ఆకాంక్షించారు.

# సెమీఫైనల్‌కు భారత్



## శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం

### ప్రపంచకప్ సెమీఫైనల్‌కు భారత్

### శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం

### బ్యాటింగ్‌లో రాణించిన శుభ్‌మన్ గిల్, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్

### బౌలింగ్‌లో రెచ్చిపోయిన షమీ, మహ్మద్ సిరాజ్

### 55 పరుగులకే కుప్పకూలిన శ్రీలంక.. సెమీస్ రేస్ నుంచి నిష్క్రమణ


**ముంబయి:** వాంఖడేలో భారత ఆటగాళ్లు అదరగొట్టారు. మొదట బ్యాట్‌తో, ఆతర్వాత బంతితో శ్రీలంకను ఓఆటాడుకున్నారు. ఇంగ్లండ్‌తో ప్రదర్శను కొనసాగిస్తూ భారత బౌలర్లు బంతితో చెలరేగిన వేళ ..358 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంకేయులు ..55పరుగులకే కుప్పకూలారు. ఫలితంగా 302 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుని సెమీస్‌రేసునుంచి నిష్క్రమించారు. మరోవైపు ఈవిజయంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో తన అజేయ జైత్రయాత్రను కొనసాగించచిన టీంఇండియా సెమీఫైనల్‌లో చేరిన తొలిజట్టుగా నిలిచింది. ముంబై వాంఖడే స్టేడియంలో గురువారం శ్రీలంతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆల్‌రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. బ్యాటరున్ల సత్తాచాటడంతో శ్రీలంక ఎదుట 358 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా ..ఆతర్వాత బంతితో చెడుగుడు ఆడుకున్నారు. భారత బౌలర్ల దెబ్బకు శ్రీలంక బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌క్యూ కట్టారు. తొలుత బూమ్రా ,సిరాజ్ ..ఆతర్వాత మహ్మద్ షమీ ఇలా ప్రతిబౌలర్ శ్రీలంక బ్యాటర్‌ను వణికించాడు. దీంతో 19.4ఓవర్లలో 55పరుగులకే శ్రీలంక కుప్పకూలింది. అంతకుముందు టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. శుభ్‌మన్‌గిల్ 92, విరాట్ కోహ్లీ 88, శ్రేయేస్ అయ్యర్ 82 పరుగులతో రాణించారు. ఫలితంగా ఒక్కబ్యాటర్ కూడా సెంచరీ చేయకుండానే ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా టీమిండియా నిలిచింది. లంకబౌలర్లలో దిల్షాన్ మధుషంక ఐదువికెట్లు పడగొట్టాడు.

**55పరుగులకే శ్రీలంక ఆలౌట్ ..**

అనంతరం 358 పరుగులు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లంకజట్టును టీమిండియా బౌలర్లు ఆటాడుకున్నారు. ఇన్నింగ్స్ తొలిబంతికే నిశ్శాంకను ఎల్బీడబ్ల్యూగా బుమ్రా ఔట్‌చేసి శ్రీలంకకు తొలిషాక్ ఇచ్చాడు. ఇత ఆతర్వాత మహ్మద్ సిరాజ్ దెబ్బకు వచ్చిన బ్యాట్స్‌మెన్‌లు వచ్చినట్లే పెవిలియన్ చేరారు. సిరాజ్ వేసిన మొదటి ఏడుబంతుల్లోనే ముగ్గురు ఔటయ్యారు. దీంతో మూడు పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి శ్రీలంక పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆతర్వాత మమ్మాద్ షమీ ఎంట్రీతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది లంక పరిస్థితి. వేసిన మొదటిఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టిన షమీ..ప్రపంచకప్‌లో తన ఫామ్‌ను కొనసాగించాడు. దీంతో 14పరుగులకే 6వికెట్లు కోల్పోయిన లంక ..వన్డేల్లో అత్యల్పస్కోరుకు ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ బౌలర్లు కాస్త పోరాడటంతో చివరకు 55పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో షమీకి 5వికెట్లు ,మహ్మద్ సిరాజ్‌కు 3వికెట్లు ,బుమ్రా 1వికెట్ పడగొట్టారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లలో ఐదుగురు డకౌట్ అయ్యారు. ఈఓటమితో ప్రపంచకప్ సెమీస్ రేసునుంచి శ్రీలంక వైదొలిగింది. మరోవైపు టోర్నిలో వరుసగా ఏడో విజయం సాధించిన ఇండియా ..సెమీఫైనల్ చేసిన తొలిజట్టుగా నిలిచింది.

## హ్యాకింగ్ ఆరోపణలపై ఆపిల్‌కు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** విపక్ష ఎంపీల ఐఫోన్లకు హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడంపై కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖ ఆపిల్ సంస్థకు నోటీసులు జారీచేసింది. ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులు హ్యాకింగ్‌కు ప్రయత్నిస్తున్నారని ధ్రువీకరించేందుకు ఏమైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని ఆపిల్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. నోటీసుల విషయాన్ని ధ్రువీకరించారు. మరోవైపు హ్యాకింగ్ ఆరోపణలపై భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్సెస్ టీమ్ ఆఫ్ ఇండియా విచారణ జరుపుతోందని తెలిపారు. అంతకుముందు విపక్ష ఎంపీల ఐఫోన్‌లకు అలర్ట్ మెసేజ్‌లు రావడంపై ఆపిల్ స్పందించింది. నోటిఫికేషన్లను ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులకు ఆపాదించలేమని పేర్కొంది. ఒక్కోసారి ఆపిల్ ఫోన్లకు వచ్చే కొన్ని అలర్ట్ నోటిఫికేషన్లు నకిలీ హెచ్చరికలు కూడా అయి ఉండొచ్చని తెలిపింది. తమ ఆపిల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులద్వారా ప్రయత్నం జరిగిందని మంగళవారం పలువురు విపక్ష నేతలు ఆరోపించిన విషయం విదితమే. ఈ మేరకు తమ ఐఫోన్లకు అలర్ట్ సందేశాలు వచ్చాయని వారు వెల్లడించారు. దీంతో ఈ ఘటన తీవ్ర దుమారం రేపింది. దీనిపై స్పందించిన కేంద్ర ఐటి శాఖ హ్యాకింగ్ ప్రయత్నం జరిగినట్లు వెల్లువెత్తిన అనుమానాలపై 'సెర్ట్‌ఇన్' ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ జరుపుతామని వెల్లడించింది.



కేంద్ర ఐటి శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే బలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే విధంగా కొనసాగించాయి. అమెరికాలో కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు రేట్ల పెంపు ఇక ముగిసినట్లేనని సంకేతాలు ఫెడ్ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ర్యాలీ అయ్యాయి. మరోవైపు గత రెండు రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కీలక కంపెనీల స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు కనిష్టాల వద్ద కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఉదయం సెన్సెక్స్ 64,033.40 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమై చివరికి 489.57 పాయింట్లు పెరిగి 64,080.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.10 పాయింట్లు పెరిగి 19,133.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.26 వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దీపక్ ఫెర్టిలైజర్స్ ఏకీకృత నికర లాభం 77 శాతం క్షీణించి రూ.63.45కోట్లకు తగ్గింది. ఆదాయం 11శాతం తగ్గి రూ.2,424 కోట్లకు చేరింది. కంపెనీ షేరు గురువారం 6.64 శాతం నష్టపోయి రూ.595 వద్ద నిలిచింది. గోద్రెజ్ ప్రాపర్టీస్ జులై-సెప్టెంబరు త్రైమాసికంలో రూ.66.80 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. వార్షిక ప్రాతిపదికన ఇది 22 శాతం పెరిగింది. ఆదాయం రూ.369 కోట్ల నుంచి రూ.605 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు గురువారం 2.99శాతం పెరిగి రూ.1,715వద్ద నిలిచింది. మహారాష్ట్రలో అందుబాటులోకి రానున్న తమ ప్లాంట్‌కు అవసరమైన ఫీడ్‌స్టాక్ కోసం బిపిసిఎల్‌తో రూ.63 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు గెయిల్ వెల్లడించింది. గెయిల్ షేరు గురువారం 3.82శాతం పెరిగి రూ.122 వద్ద నిలిచింది.





## ల్యాప్‌టాప్ దిగుమతులకు ప్రభుత్వం అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి పలు కంపెనీలకు అనుమతిని ఇచ్చింది. భారత ప్రభుత్వానికి దిగుమతి చేసుకోవడానికి అనుమతి కోరుతూ 111 కంపెనీలు దరఖాస్తులనుపంపాయి. దీంతో డెల్, ఆపిల్, హెచ్‌పి, లెనోవా, ఐబిఎన్, అసూస్, శాంసంగ్, షాయోమీ, సిస్కో కమర్స్ ఇండియా, బోష్ అలాగే మరో 99 కంపెనీలకు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు మరియు ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతికి పర్మిషన్ ఇచ్చింది. లైసెన్సింగ్ ఆదేశాలను ఎంచుకునే బదులు, నవంబరు 1 నుంచి అమల్లోకి వచ్చిన 'దిగుమతి నిర్వహణ వ్యవస్థ' ద్వారా అటువంటి ఉత్పత్తుల ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లను అధికారులు నియంత్రిస్తారని కేంద్రం తెలిపింది. కొత్త దిగుమతి నిర్వహణ వ్యవస్థ పరిమాణం, విలువను వివరించడం ద్వారా కేవలం అనుమతి ద్వారా దేశంలోకి పరికరాలు తీసుకురావడానికి కంపెనీలను అనుమతిస్తుంది. కొత్త ప్లాట్‌ఫారమ్ లైసెన్సింగ్ పాలనను ఎంచుకోకుండా, మార్కెట్ సరఫరా గొలుసుకు అంతరాయం కలిగించకుండా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల షిప్‌మెంట్‌లను పర్యవేక్షించడానికి ఉద్దేశించబడింది. కాగా గతంలో భారత ప్రభుత్వం ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లతో సహా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల దిగుమతిపై లైసెన్సింగ్ విధానాన్ని విధించే ప్రణాళికలను రద్దు చేసిన విషయం విదితమే.



## త్వరలో 'హలో! యుపిఐ' ఫీచర్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** యుపిఐ చెల్లింపులను మరింత సులభతరం చేయడం కోసం ఆర్‌బిఐ అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా వాయిస్ కమాండ్ ఆధారిత చెల్లింపులను ప్రవేశపెడుతున్నట్లు సెప్టెంబర్‌లో ప్రకటించిన విషయం విదితమే. ఈ కొత్త సదుపాయం వచ్చే యేడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)' తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'హలో!యుపిఐ' ఫీచర్‌ను మార్చి 31 నాటికి యాప్‌లలో అందుబాటులోకి తేవాలని సూచించింది. చెల్లింపుల్లో డిజిటల్ పాట్‌ఫామ్‌లను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగానే 'హలో!యుపిఐ' ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు ఎన్‌పిసిఐ బ్యాంకులకు పంపిన మార్గదర్శకాల్లో పేర్కొంది. బ్యాలెన్స్ ఎంక్వైరీ, కొత్త యూజర్ల చేరిక, లావాదేవీలు, ఫిర్యాదుల పరిష్కారం ఇలా అన్నీ సంభాషణల ద్వారానే జరిగేలా యాప్‌లలో మార్పులు తీసుకురావాలని సూచించింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న యాప్‌లన్నీ ఈ మార్పులు చేయాలని చెప్పింది. 'హలో! యుపిఐ' సహా యుపిఐ, యుపిఐ లైట్ ఎక్స్, ట్యాప్ అండ్ పే, బిల్‌పే కనెక్ట్ వంటి కొత్త ఫీచర్లను తీసుకొస్తున్నట్లు సెప్టెంబర్‌లో జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో' రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. హలో! యుపిఐ ఫీచర్‌తో యూజర్లు వాయిస్ కమాండ్లతో లావాదేవీలను పూర్తి చేసే వెసులుబాటు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం, లేదా కీప్యాడ్ ద్వారా ఎంటర్‌చేసి లావాదేవీలను నిర్వహిస్తున్న విషయం విదితమే.

## అదానీ పవర్ లాభం రూ.6,594.17 కోట్లు

**ముంబై, నవంబరు 2:** అదానీ పవర్ ఫలితాలను గురువారం విడుదలచేసింది. అ క్రమంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 848శాతం పెరిగి రూ.6,594.17 కోట్లకు చేరుకున్నట్లు సంస్థ వెల్లడించింది. గతయేడాది ఇదే సమయంలో కంపెనీ లాభాలు కేవలం రూ.695.33 కోట్లుగా ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 84శాతం పెరిగి రూ.12,990 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇది రూ.7,044 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఫలితాల ద్వారా తెలుస్తోంది. సెప్టెం బర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో ఎబిటా రూ.948 కోట్ల నుంచి రూ.5,170 కోట్లకు పెరిగింది. అయితే ఎబిటా మార్జిన్ గత ఆర్థిక సంవత్సరం సంబంధిత త్రైమాసికంలో 13.5శాతం నుంచి 39.8శాతానికి మెరుగుపడింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ రూ.1,371 కోట్ల పన్ను క్రెడిట్‌ని కేంద్రం నుంచి పొందింది. మెరుగైన విద్యుత్ డిమాండ్, అధిక నిర్వహణ సామర్థ్యం కారణంగా 2023లో ఏకీకృత విద్యుత్ విక్రయాల పరిమాణం 18.1 బిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. ఎక్కువ అమ్మకాలు విలువ కారణంగా త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నిరంతర మొత్తం ఆదాయం 61శాతం పెరిగి రూ.7,534కోట్ల నుంచి రూ.12,155 కోట్లకు చేరుకుంది.

## 'రిల్' రూ.15వేల కోట్ల బాండ్ల విక్రయాలు!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దాదాపు రూ.15ఏల కోట్ల విలువైన స్థానిక కరెన్సీ బాండ్ల విక్రయాల ద్వారా తమ లక్ష్యాన్ని సాధించాలని భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, చర్చలు తుది దశల ఉన్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి వెల్లడించారు. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, స్థానిక కరెన్సీ బాండ్లలో రిలయన్స్ ఈ స్థాయిలో నిధులను సమీకరించడం ఇదే తొలిసారి. అలాగే 2020 తర్వాత దేశీయ బాండ్ల ద్వారా నిధులను సేకరించడం కూడా ఇదే మొదటిసారని కూడా పేర్కొన్నారు. పెట్రోకెమికల్స్ వ్యాపారం నుంచి రిలయన్స్ క్రమంగా ఇతర రంగాలకూ వేగంగా విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారీఎత్తున నిధులను సమీకరిస్తోంది. అందులో భాగంగా ఈ యేడాది 'ఖతర్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ'కి రిలయన్స్ రిటైల్ వాటాలు విక్రయించింది. అలాగే కెకెఆర్ అండ్ కంపెనీ నుంచి నిధులను సమీకరించింది. గత కొన్ని నెలల్లో భారత్‌లో రుణ రేట్లు పెరిగిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగానూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు క్రిసిల్ రేటింగ్స్ ఎఎఎ క్రెడిట్ స్కోర్‌ను ఇచ్చింది. మూడీస్, ఫిచ్ మాత్రం రిలయన్స్‌కు వరుసగా బిఎఎ2, బిబిబి రేటింగ్‌ను కొనసాగిస్తున్నాయి.






# వాణిజ్యం

## మెటాకు ఐరోపాలో షాక్..

**లండన్, నవంబరు 2:** టెక్ దిగ్గజం మెటా ఐరోపా దేశాల మధ్య వివాదం మరింత ముదిరింది. యూజర్ల ఆన్‌లైన్ హిస్టరీ ఆధారంగా వాణిజ్య ప్రకటనలను పంపే విధానంపై అమల్లో ఉన్న నిషేధాన్ని దాదాపు ఐరోపావ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు 'యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ బోర్డ్' ప్రకటించింది. మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ఇతర టెక్ కంపెనీలు యూజర్ల బ్రౌజింగ్, మౌస్ క్లిక్‌లు, యాప్‌ల వాడకాన్ని పరిశీలిస్తాయి. వాటి ఆధారంగా ఆయా యూజర్ల ఆసక్తులకు అనుగుణంగా వాణిజ్య ప్రకటనలను పంపుతుంటాయి. దీన్నే 'బిహేవియరల్





అడ్వర్టయిజింగ్' అంటారు. 'బిహేవియరల్ అడ్వర్టయిజింగ్'పై తొలుత నార్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సరైన అనుమతులు లేకుండా యూజర్ల వ్యక్తిగత డేటాను తీసుకున్నందుకు రోజుకు 90వేల డాలర్ల జరిమానా చెల్లించాలని ఆ దేశ ప్రైవసీ విభాగం మెటాను ఆదేశించింది. అయితే డేటా సేకరణకు యూజర్లు అనుమతించే ఆప్షన్‌ను కల్పించామని నియంత్రణా సంస్థలకు తెలిపినట్లు మెటా తాజాగా వెల్లడించింది. నెలకు 9.99 యూరోలతో ప్రకటనల రహిత సేవలను కూడా తీసుకొచ్చినట్లు తెలిపింది. అయినప్పటికీ బోర్డు తమపై చర్యలు తీసుకోవడం సమ్మతం కాదని పేర్కొంది. అయితే మెటా తీసుకున్న చర్యలు ఐరోపా ప్రమాణాల స్థాయిలో లేవని నార్వే డేటా ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ తెలిపారు. డేటా సేకరణకు యూజర్లు తమ ఇష్టపూర్వకంగా అనుమతిచ్చేలా విధానాలు ఉండాలని, బలవంతంగా సబ్‌స్క్రిప్షన్ రూపంలో దాన్ని అమలు చేయాలని చూడొద్దని వివరించారు. ప్రైవసీ విషయంలో ఐరోపాలో మెటా అనేక వివాదాలను ఎదుర్కొంటోంది. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని ఇతర ప్రదేశాలకు పంపుతున్నందుకుగానూ మే నెలలో ఐరోపా సమాఖ్య 1.3 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.